035,1x1
r6

-0. Jangamwadi Math Collection. Digitized by eGang

035,1x1,1 7844.
F6
Sheshadri Rama.
Kabi
ke rajya
hana

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

035,1xe1,1 7844
E6

HRI JAGADGURU VISHWARADHYA JNANAMANDIR
(LIBRARY)
JANGAMAWADIMATH, VARANASI

return this volume on or before the date last stamped
Overdue volume will be charged 1/- per day.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

O:

Sh

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నిజాంరాష్ట్ర ప్రశంస

(చరిత్రాత్మక ఖండకావ్యము)

श्री जगद्गुरु विश्वाराध्य सिंहासन
ज्ञानमंदिर
282
जंगमवाडी मठ काशी

శేషాద్రిరమణకవులు,

శతావధానులు

1926

కాపీరైటు రిజిష్టరు) [వెల రు 0—8—0]

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్వితీయముద్రణము ౧౦౦౦ ప్రతులు.

O55,1%1,1
F6

మొదటి ఎనిమిదిపుటలు బెజవాడ ఆంధ్రగ్రంథా
ముద్రణాలయమునను గ్రంథమంతయు (నైజాము) నల్లగొ
ఉస్మానియా ముద్రణాలయమునందును ముద్రితము.

SRI JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamawadi Math, Varanasi
Acc. No. 7844

O.
Sh

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పీఠిక

రసికులారా!

నిజాము రాష్ట్రీయుల నుద్బోధించుచు మేము నాలు
గేండ్లక్రింద నీలగిరిపత్రికకు ఐదుపద్యములను వ్రాసితిమి. ఒక
సభాసందర్భమున హైదరాబాదులోని యాంధ్రవిద్యార్థు
లాపద్దెములఁ జదివించి మమ్ముఁ బ్రోత్సహించిరి. వారిప్రో
త్సాహము నాధారపఱచికొని యింక నిరువదిపద్యములవ్రాసి
'నిజాము రాష్ట్ర ప్రశంస' యను పేరఁ జిన్ని పొత్తమును బ్రచు
రించితిమి. పత్రికాసంపాదకులాచిఱుపొత్తముపై సదభిప్రా
యములిచ్చి మాయందలి వాత్సల్యముచేఁ బరిశోధనోద్యమ
మున నిజాము రాష్ట్రమునకు మేము చేయు సేవను బ్రశంసించిరి.
ముద్రితమైన ౫౦౦ ప్రతులు రెండుమాసములలోఁ గర్చు
పడెను. మిత్రులు మఱికొందఱును నీలగిరిసంపాదకులు ఇటులె
మఱికొన్ని పద్యముల వ్రాయఁ బ్రోత్సహించిరి.

మిత్రులప్రోత్సాహమున ౧౦౦ పద్యములను వ్రాసి
తిమి. చరిత్రస్థలములను బరిశోధనమును గూర్చి పత్రికాంత
రములలోఁ బ్రచురించిన పద్యములను అనుబంధములోఁ
జేర్చి అకారాదిగఁ జరిత్రస్థలములఁదెలుపు పట్టికనొకటి జత
పఱచి చరిత్రప్రపంచమున నిజాంరాష్ట్రమున కెంతయున్నత
స్థానము గలదో తెలుపుటకు. నిజాంరాష్ట్రాంధ్రసోదరులకు
"మీరుజన్మించినది. కర్మభూమి, కార్యశూరులై యాంధ్ర
వాఙ్మయము నుద్ధరించుట మీధర్మమని తెలుపుట కీరచనము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నకుఁబూనుకొంటిమి. ఎంతవఱకుఁ గృతార్థులమైతిమో! గ్రంథ
ము ముద్రణమునకు సిద్ధపఱుపఁగానే మాబాల్యమిత్త్రులును
భాషాసేవకులు నీలగిరిసంపాదకులునగు షబ్నవీసు వేంకటరా
మనరసింహారావుగా రుచితముగ ముద్రించియిత్తుమని వాగ్దా
నముఁజేసిరి. అడిగినంతన కాగితములకు మ. రా. శ్రీ. మాడ
పాటి తిరుమలరావుపంతులువారు నలుబదిరూప్యముల నొసం
గిరి. కాగితముల కది చాలకపోవుటచేఁ గింకర్తవ్యమూఢులమై
యుంటిమని యుపన్యాసమునఁ జెప్పినంతమాత్రమున అయా
చితముగ విరాళమునొసంగి వర్తకావతంసులును ఓరుగల్లు
వాస్తవ్యులు నగు ఎడపల్లి వీరన్నగుప్తగారెంతయుఁ దోడు
పడుటచే నిప్పటి కీగ్రంథము ప్రచురింపఁగలిగితిమి.

ఇందలిచరిత్రాంశములు మేము స్వయముగఁదిరిగి పరి
శోధించి తెలిసికొన్నవిగాన ఆంధ్రజనుల యాదరణపాత్రము
లగునేని ధన్యులము. ఈపొత్తమునకుఁ బీఠిక విపులముగా
వ్రాయుటకు శ్రీ మాడపాటి హనుమంతరావుపంతులువారిని
గోరఁగా వారు రాష్ట్రసేవాధర్మమున నవిశ్రాంతులై మ. రా.
రా. శ్రీ. సిరుగూరిహనుమంతరావుపంతులువారిచే విపులాంగ్ల
పీఠికవ్రాయించి పంపిరి. ఈయుభయులయెడఁ గృతజ్ఞులము.

నందిగామ,
1—6—24.

ఇట్లు భాషాసేవకులు,
శేషాద్రిరమణకవులు,
శతావధానులు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

INTRODUCTION.

This book is a collection of patriotic peoms, composed by the two well-known Andhra poets. I do not venture to discuss their literary merit. I restrict my observations to a few points raised by the subject matter of this little booklet.

These peons are intended to kindle the patriotism of the Telugu speaking community of H.E.H. The Nizam's Dominions and to appeal to their national consciousness. From the 3rd century before the birth of Christ, the Deccan played an important part in Indian History. Like the Ganjetic plain the plains of the Godaveri and the Krishna were tke seats of flourishing Empires in Ancient and medieval India. The attention of Historians has been concentrated more on the vicissitudes of the Empires of Northern India than on those of the Deccan. For the early history of the Deccan, we are indebted to Bhandarkar and Fleet. Their researches were confined to Western Deccan. The history of the Eastern Deccan, especially a detailed history of the Kakatiyas has yet to be written. South Indian History is based largely on the study of Inscriptions. Some of them are inscribed on rocks and some are recorded on copper plates. A systematic publication of all the insriptions that are found in our Dominions is necessary, before we can arrive at an estimate for the History of Ancient and medieval Deccan. The authors of this book have travelled widely in the Telugu

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

districts of H. E. H. The Nizam's Dominions and have examined several inscriptions, which, when carefully revised and edited by experts, are sure to yield valuable results.

The poets make several references to the ancient temples in the Dominions. That the great religions of India—Hinduism, Buddhism and Jainism—flourished in this country there are abundant evidences. The revival of Hinduism in the middle ages and the transformation of Buddist and Jain places of worship into Hindu temples is an interesting subjcct for the student of religious History.

That the Telugu Literature received its impetus from the Telugu rulers of the Dominions, that some of the greatest Telugu poets were born here and patronised by its kings, there is abundant literary evidence to prove. There are numerous Palm-leaf manuscripts, scatterred all over and the poets rightly appeal for their preservation in the interests of learning.

There are other poems referring to the Telugu kings, warriors, poets and places of historic or strategic importance and an appeal is made to the inheritors of this past, not to wipe out ancient memories.

After finishing the poems, one is inclined to repeat what John Drinkwater asked to the end of his little book "Patriotism in Literature;"—"What

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

is after all the use of this patriotism in the world ?" and " what is to be gained by fostening an emotion so ideal and so incalculable ?" The time of the average individual is taken up by the satisfaction of his mere immediate wants, that he does not worry himself about patriotism just as he does not worry himself about Philosophy. But there is what Drinkwater calls the margin of social consciousness in the individual which if brought into activity by the poet, gradually spreads over the whole community and it can be said of these two poets, that they have succeeded in bringing that margin into activity.

A further question may yet be asked. How for is this "local" or "linguistic" or "communal" patriotism calculated to serve the best interests of our country or of Humanity ? This problem of the divided allegiance of an individual to the several groups to which he belongs is a problem that confronts every society, at every stage of History in some shape or other. There is always a conflict between the centripetal and the centifugal forces in society and it is the duty of the statesman and the seer to try and keep an equilibrium between these two forces. The local consciousness of a Canadain or a South African may be worked up to such a pitch as to weaken the group unity of the British Empire. The national consciousness of a Brazilian or an Italian may shatter the visions of a League of Mankind. An over-emphasis of our linguistic or territorial or communal loyalties may weaken our sense of supreme loyalty to the higher groups

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

of which we are only parts. It is, therefore, absolutely necessary that from time to time, adjustments take place in the relations between the individual and the entity or entities to which his allegiance is due, in such a way as to enable the individual to divide his loyalty among the various interests to which he owes allegiance. That is possible only if harmony and goodwill take the place of competition and jealousy in the affairs of nations. If these poems succeed in awakening the right spirit of nationalism—a respectful love of the past that leads to a greater effort for future improvement and not an aggressive spirit of nationalism which contents itself in vain self-glory and abuse of your neighbour their purpose would be fulfilled.

—S. HANUMANTHA RAO, M.A.L.T.,
Professor of History, Nizam's College,
HYDERABAD.
23—3—1926

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

C. M. V. Sharma
Nalgonda

శ్రీ

నిజాము రాష్ట్ర ప్రశంస

(కర్తవ్యము)

—:o:—

సీ. ఉద్యమించినపని • నొగమొగి నెఱవేర్చ
భాషాభిమానులు • ప్రబలవలయు
యువనసోదరులెల్ల • రాంధ్రసారస్వత
సంప్రదాయంబులఁ • జదువవలయు
మాతృసేవకుఁ బ్రతి • మండలంబుననుండి
విద్యార్థికులుబయల్ • వెడలవలయు
సాధ్యమైనంతలో • సాహిత్యధనమును
స్త్రీజనంబునకు న • ర్పింపవలయు

తే. గీ. మాతృభాషాభిమానంబు • మాతృభక్తి
మాతృశుశ్రూషఁ జేయ నే • మఱనియట్లు
బాలకులదిద్ద వలయునట్టి • భావగీతి
జనుల దఱిబాడు మమ్మ! ని • జాముభూమి! 1

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. ముసలివారలకెల్ల ♦ ననదృశంబుగ నాంధ్ర
భాషాభిమానమే ♦ ర్పడెడిదనుక
ఇంటింటనున్న సా ♦ హిత్య కావ్యంబులు
ప్రకటించుటకు భద్ర ♦ పఱచుదనుక
పత్రిపాఠశాలలోఁ ♦ బండితులనునిల్పి
దేశచరిత్రముల్ ♦ తెలుపుదనుక
భాషకై యుపవసి ♦ పడినచోఁ బ్రాణముల్
విడుచుసోదరులుల ♦ భించుదనుక
తే. గీ. ఆంధ్రయువజనసంఘులా ♦ ఖాదికమ్మ
లెల్లెడల స్వేచ్ఛగానుల్ల ♦ సిల్లుదనుక
త్యాగు నిల్వకున్నచోఁ ♦ దల్లిబాన
వరలనేర్చునె! నైజాము ♦ వాసులార. 2

సీ. చర్చింపవలయును ♦ సర్వధర్మంబులు
బత్రికాముఖమునఁ ♦ బ్రతిదినంబు
శోధింపవలయు వి ♦ శుద్ధకావ్యంబులు
శాసనంబులు నాంధ్ర ♦ జనపదముల
స్థాపింపవలయు భా ♦ షామందిరంబులు
తెలుఁగువారలజన్మ ♦ దేశములను
ప్రకటింపవలయును ♦ బత్రికారత్నముల్
దేశీయులకునీతిఁ ♦ దెల్పుకొఱకు
తే. గీ. ప్రోత్సహింపంగ వలయును ♦ బూర్వకీర్తి
నుద్ధరింపఁగ యత్నించు ♦ యువకవరుల
నంతదనుకను మీకెట్లు ♦ శాంతికలుగు
నరసులార! నిజాము వా ♦ స్తవ్యులార! 3

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. కే. వి. లక్ష్మణరావు • కైవడిచారిత్ర
కారుండు విఖ్యాతిఁ • గాంచువఱకు
వీరేశలింగము • విబుధేశ్వరునివంటి
విజ్ఞానశాలిగా • వ్యాపించువఱకు
శ్రీపీఠికాపుర • క్షితినాయకునిపోల్కి
నాంధ్రభాషాత్యాగి • యలరువఱకు
తిరుపతి వేంకటే • శ్వరులకైవడికైత
నల్లు పండితులెల్ల • సిల్లువఱకు
తే. గీ. శాంతికళ్యాణ భారత • స్వామిమాడ్కి
పరమహంసాగ్రగణ్యుని • బడయువఱకు
శాంతముగ మీరు నిదురింపఁ • జనదు లెండు
సరసులార! విజ్ఞానవా • స్తుత్యులార! 4

సీ. చాళుక్యరాజుల • శాసనాంశమ్ములు
భూగర్భమున నిండి • పోవుచుండ
జీర్ణావశిష్టముల్ • జినదేవళంబులు
పూర్వచిహ్నములఁగో • ల్పోవుచుండ
ప్రాచీనసత్కావ్య • పేటలంబులు ఘుణ
గృహములలో నంత • రించుచుండ
పూర్వచరిత్రాంశ • ములనుద్ధరింపఁగా
దేశీయులెవరుయ • త్నింపరైరి
తే. గీ. మాతృభాషాభిమానసం • పన్నులైన
నాయకులుమార్గదర్శులై • నడువరైరి
యువకమణులార! మీరైన • నూరకున్న
రాదు సత్కీర్తి నైజాము • రాష్ట్రమునకు. 5

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. జేతఁ బుస్తకిద ◆ గ్రించిదూకినచేతి
రెడ్డిచరిత్రమా ◆ ర్జింపలేదు
కాంచీపురంపుదు ◆ గ్గములవచ్చినదాచ
ధీరుచరిత్రసా ◆ ధింపలేదు.
తండ్రికి రాజర ◆ క్తంపుఁదర్పణమిడ్డ
అనపోతవిభుకీర్తి ◆ నరయలేదు
సర్వజ్ఞ బిరుదరా ◆ జన్యుండైనసిం
గమనేనిచరితంపు ◆ గడనలేదు
తే. గీ. ఖేచరలగోత్రరాజన్య ◆ రీతులెల్ల
వాఙ్మయచరిత్రములను గ ◆ న్పడుటలేదు
కాలగర్భంబునందివి ◆ గలిసిపోయె
వలదె ప్రచురింప నైజాము ◆ వాసులార!

సీ. ప్రాచీనకావ్యసం ◆ పాదనార్థము కార్య
కుశలులెల్లరుఁ బాలు ◆ గొనుటలేదు
పూర్వరాజన్యుల ◆ ముఖ్యపట్టణములు
యాత్రాస్థలంబులై ◆ యలరలేదు
పరిశోధనమునకుఁ ◆ బ్రిన్స్యాంధ్రుఁడుత్సాహ
శాలియైయుండుటఁ ◆ జనుటలేదు
చేరొక్కయెల్లదే ◆ శీయవృద్ధికొసంగి
విఖ్యాతిగనిన వి ◆ వేకిలేఁడు
తే. గీ. కలవుదేశాభివృద్ధికై ◆ నలువఁదగిన
కార్యములుపెక్కులన్నిటి ◆ గ్రాలఁజేయ
నాంధ్రయువజనసంఘము ◆ నందుజేరఁ
బ్రమదమున రండు నైజాము ◆ వాసులార!

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. ప్రాచీనకావ్యముల్ ప్రతిగృహాంతరమున
నిలువఁ జీకిఁ జీర్ణించుచుండ
పూర్వశిల్పాలయంబులు నేలమట్టమై
పాంశుమంటపయుఁగోళ్లు పోవుచుండ
దేశీయ రాజన్య దివ్యచరిత్రముల్
తెలుఁగు కావ్యములు గతించుచుండ
పారతంత్ర్యంబునఁ బరిశాలుఁడనదమై
మాతృసేవావృత్తి మఱచుచుండ
తే. గీ. నాయకుండెవ్వఁడాత్మార్పణంబొనర్చి
తల్లి బానిసఁ జేల్గూర్పఁ దలఁపడయ్యె
ఆంధ్రవాఙ్మయమునకు నన్యాయమైన
పలుపగా రాదె తల్లి నిజాముభూమి! ౮

సీ. కాకతీయుల పరాక్రమ చరిత్రమ్ములు
దేశీయులింకసాధింపలేదు
సత్కవివర్యుల జన్మప్రదేశముల్
విజ్ఞానధనులింక వెదకలేదు
వృద్ధులు దెలిపెడు వివిధచరిత్రముల్
గ్రంథస్థమును జేయఁ గడఁగలేదు
ఆంధ్రరాజన్యుల యవ్యాహత యశంబు
వాఙ్మయంబునభద్రపఱుపలేదు
తే. గీ. పారతంత్ర్యంబు కొఱకయి ప్రాణమొసఁగి
కీర్తిఁ గాంచిన యాంధ్రుల వర్తనములు
భాషలో శాశ్వతత్వంబుఁ బడయలేదు
శాంతినీకెందుకమ్మ నిజాముభూమి! ౯

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. శ్రీరామచంద్రుండు జీడిగంటిపురాన
వేడిగమ్మన్నఁ దును మాడెనంచు
భక్తులకై మట్టపల్లిలో నారసిం
హుండు శిలారూప మొందెనంచు
భద్రాద్రిచెంతనే ప్రఖ్యాత చరితమై
పర్ణశాల ప్రశస్తిఁ బడసెనంచు
తానిషాద్రవ్యమం తయునీయగోలకొం
డకు రాఘవుఁడు వచ్చి నాడటంచు

తే. గీ. స్థానిక చరిత్రములలోనఁ జదివి చదివి
మురియుచుంటిమి; తత్పురీ పరిసరములఁ
జిత్రములు తృప్తిదీర దర్శించుకొనుటకు
రమ్మనుచునున్న నైజాము రాష్ట్రమాత! 10

సీ. ఆంధ్రసామ్రాజ్యముఖ్యస్థానమును మాతృ
సేవాగృహంబుగాఁ జేయుటకును
పోతనాఖ్యునివాస భూమియౌ బొమ్మెరన్
స్మరణచిహ్నంబులు సల్పుటకును
జీర్ణాతిజీర్ణంబు లెందుపూర్వగ్రంథ
సంచయంబును నుద్ధరించుటకును
సౌఖ్యంబులన్నియు జన్మభూమికినయి
వెచ్చించుయువకులు వెలయుటకును

తే. గీ. ఆంధ్రవాఙ్మయసేవకై యైహికంబు
త్యాగ మొనరింప నందఱుఁ దరలవలయు
మాతృసేవార్థ మెవ్వరే మఱఁగరాదు
నరసులార! నిజామువాస్తవ్యులార! 11

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. అవకాశమెల్ల నాం ధ్రాభివృద్ధికిఁగయి
నీయఁగా హనుమంత రాయఁడుండ
ఆంధ్రజనాభ్యుద యార్థమై ప్రతివాగ
మగుపడు పత్రికా యుగళముండ
తెలుఁగు భాషకుఁగూడ స్థలమిచ్చి విశ్వవి
ద్యాలయంబు సహాయ మగుచునుండ
యువజన సంఘము లూర్జితంబుగ మాతృ
సేవకై యత్నంబు సేయుచుండ
తే. గీ. జనులమనములలోన నుత్సా
ప్రబలుచున్నది యీశుభా వసర మెఱిగి
వాఙ్మయరథంబు లాఁగఁగా వలయుకండు
వలవదిఁక శంక నైజాము వాసులార! 12

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీ

నిజామురాష్ట్రప్రశంస

—(పరిశీలనావశ్యకము)—

సీ. కళ్యాణపురచళుక్యక్షోణినాథుల
శాసనరాజముల్ సంగ్రహించి
వర్ధమానపురాధి వర్ధనులా చోడ
జనపాలుర చరిత్ర సంతరించి
పాకుగంటను గాచ పనులదీర్చినయాద
వుల పూర్వజీవితంబులను గూర్చి
తెలుఁగుదేశమ్మును వెలయ జేసిన రాచ
వెలమ వంశపరంపరలను జూచి
తే. గీ. రాష్ట్రచారిత్రము నుగ్రమ క్రమముగాఁగ
మాతృభాషను లిఖియించి మాతృదేశ
గౌరవంబులఁ గాపాడఁ గలము ముట్టి
ప్రతిన జేయుఁడి నైజాము వాసులార!

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. ద్రవ్యమా! యెందటి దరినిమూల్గుచునుండె
భాషకై వినియోగ పడుటలేదు
గ్రంథంబులా! గృహకోణములలోనుండె
ముద్రణాదృష్టంబు మొదలలేదు
చరిత్రంబులా! వ్రాత శాసనంబుననుండెఁ
బ్రకటనభాగ్యంబు బడయలేదు
శిల్పమా! యాలయ సీమలలోనుండె
ప్రతిబింబసంపద బడయలేదు

తే. గీ. సాధనములుండెనన్నింటి సంగ్రహించి
కావ్యముఖమునఁ జిత్రించు ఘనులు లేరు
శక్తిసామర్థ్యములుగల జనులఁ బిలువ
రాదె యుందురు నైజాము రాష్ట్రమాత! 2

సీ. ప్రాతిదుర్గరూపంబు పటమందుఁజిత్రించి
పరిశోధకులకెల్లఁ బంపవలయు
చిక్కనకావ్యంబు చేజారనీయక
ప్రత్యంతరంబు లేర్పరుపవలయు
శాసనసిలలెల్ల చదనమై పోకుండ
వలయుప్రయత్నముల్ సలుపవలయు
పరిశీలనాగ్రహమై పరకించుయువకుల
మెడల నన్నింటను దోడ్పడగవలయు

తే. గీ. శక్తికొలఁదిగ మాతృభాషాసపర్య
తెనుఁగు మానిసిచేసియే తీరవలయుఁ
జన్మనుతులార! యంచునా శీర్వదింప
రాదెయమ్మల నైజాము రాష్ట్రమాత! 3

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. సిద్ధేశ్వరుఁడు మున్ను జినదైవమనుటకు
దృష్టాంతములను నా ర్జింపవలయు
పద్మాక్షి జైనదై వతమని సాధించు
శాసనాదికములు చదువవలయు
హనుమకొండను దొల్లి యాంధ్రరాజ్యంబుగా
నెవరు జేసిరొ గ్రహి యింపవలయు
మును ముందు నోరుగం టిని రాజధానిగా
నెవరొనర్చిరొ యది యెఱుగవలయు
తే. గీ. అంతటోఁ దృప్తినొందక యాంధ్రనగర
పూర్ణచరితంబు వార్జింపఁ బూనవలయుఁ
దానమనజన్మములు కృతా ర్థత్వ మొంద
వచ్చునే తెంపు నైజాము వాసులార! 4

సీ. ఏకవీరాదేవి యేల్బడిలోనున్న
మొగిలిచర్లచరిత్ర మునను లేదు
మైలారుదేవుని మందిరంబగు నైన
వోలును పొగడుఁగం ధాలు లేవు
భువనగిరీదుర్గ పూర్వతరఖ్యాతి
నలవోక తెలుపు కా వ్యములు లేవు
రామప్పగుడుల ని ర్మాణక్రమంబును
ప్రకటింపఁదగినవా డుకలు లేవు
తే. గీ. జీవరహితంబులై యున్న శిల్పములను
భావవీధిని జిత్రించు ప్రభులు లేరు
మనకు నేటికి భరమని మారుమనల
వచ్చునే మీకు! నైజాము వాసులార! 5

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. భానుసముద్ర మె ౹ వ్వనిపాలనంబునఁ
దీర్పఁగాఁబడిమెనో ౹ తెలియరాదు
జినమతంబుఁదొలంగి ౹ సిద్ధేశ్వరుండెప్డు
పరశివుండయ్యెనో ౹ యెఱుకపడదు
హనుమకొండనుఁబ్రోల ౹ జననాయకునకు ము
న్నెవ్వారలేలిరో ౹ యెఱుఁగరాదు
శ్రీస్వయంభూ దేవు ౹ చిత్రాలయంబెప్డు
భగ్నంబునొందెనో ౹ బోధపడదు

తే. గీ. అనుపదంబుననున్న దే ౹ వాలయముల
ప్రతిభయించుకయే నవ ౹ గతముగాదు
శాశతీయాంధ్ర విఖ్యాతి ౹ కావ్యవీథి
ప్రచురపఱుపరె నైజాము ౹ వాసులార! 6

సీ. ప్రతిదుర్గమునమాత్ర ౹ భాషాగవాక్యంబుఁ
గలవుశాసనములు ౹ గానవచ్చు
ప్రతిగృహాంతరమునఁ ౹ బ్రాచీనసత్కవి
కల్పితగ్రంథముల్ ౹ గానవచ్చు
ప్రతిశైలమందుస్వా ౹ భావికశిల్పసం
కలితాలయంబులుఁ ౹ గానవచ్చు
ప్రతికాననంబునఁ ౹ బట్టణచిహ్నముల్
కనువిందుగూర్చుచుఁ ౹ గానవచ్చు

తే. గీ. జీవితంబన్నిఁటినిబరి ౹ శీలనంబు
సలుపుకొఱకయి వెచ్చింప ౹ వలయునంచు
యువకులాశనూర్ణులైన మం ౹ దుఱుకకున్న
భాష వెలయునె? నైజాము ౹ వాసులార! 7

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. పరశురామ కులుండు ~ గురుమూర్తి పాదుకల్
ప్రాజ్ఞులింకను భద్ర ~ పఱుపలేదు
కాకతీయులనాఁటి ~ కత్తులు బల్లెముల్
ప్రేమమీఱఁగనేక ~ రింపలేదు
రెడ్డిరాజులగండ్ర ~ గొడ్డండ్లనీవెలు
చేఁగత్తులింక నా ~ ర్జింప లేదు
వీరశైవాచార ~ విధులదీర్చినగండ
కత్తెరల్ నమకూర్పఁ ~ గడగలేదు
తే. గీ. జీవితము భాషకొఱకు వె ~ చ్చించినట్టి
కీర్తికాయుల నైన ~ లెక్కింప లేదు
నాగరకయుగమెల్ల ని ~ ట్లేగుచుండ
వలదుసంతృప్తి నైజాము ~ వాసులార! 8

సీ. దేవగిరీంద్రులఁ ~ దెల్లించిరుద్రమ
దేవి జయంబుసా ~ ధించెనిచట
శ్రీమత్ప్రతాపరుద్రీయ కావ్యమ్మువి
ద్యానాధుఁ డిటనంకి ~ తంబొనర్చె
జైనులు రాజదౌ ~ ర్జన్యంబు చేనిట
బోరిప్రాణములఁ గో ~ ల్పోయినారు
యవనబలంబుల ~ నాంధ్రసైనికులిట
నెదిరిస్వర్గంబున ~ కేగినారు
తే. గీ. తనప్రజలకయి శ్రీమత్ప్ర ~ తాపరుద్ర
ప్రతిభతురుష్కులచేఁ బట్టు ~ వడియెనిచట
ననుచుస్మరియించి బాష్పంబు ~ లైనవిడువ
రమ్మనుమి! మమ్ము నైజాము ~ రాష్ట్రమాత! 9

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. పూర్వశోభలు కోలుఁ • బోవుచున్నదినాఁటి
శిల్పాలయాంతర • చిత్రవాటి
జన్మంబులింతతోఁ • జాలింపనున్నది
ప్రాచీనసత్కావ్య • రత్నరాజి
కాలగర్భంబునఁ • గలసిపోనున్నది
పూర్వరాజన్యుల • పుణ్యరేఖ
భూగర్భమున నిద్ర • బోవుచున్నవిరాజ
కంఠీరవులకాత • ఖడ్గలతలు
తే. గీ. దేశమునువృద్ధిలోనికిఁ • దెచ్చుకొఱకు
కంకణము కేలహత్తించి • కార్యరంగ
మందుయువకులు నిల్వరే! • ఆంధ్రకీర్తి
ప్రబలు బెట్టింక నైజాము • రాష్ట్రమాత! 10
సీ. భోగినీదండకం • బునుబోతరాజుక
చింపలేఁడనుచు వ • చించువారు
సర్వజ్ఞసింగమ • క్ష్మాపతిపోతన
పరిచితుల్ కారని • పలుకువారు
సహజపాండిత్యుఁడు • సార్వభౌముండు బాం
ధవ్యదూరుఁడటంచుఁ • దలఁచువారు
గంగగోదావరి • కాదు భాగీరథి
యంచుసారెకు వివ • రించువారు
తే. గీ. క్షణక్షణాత్తో నొక్క పర్యాయ • మరుగుదెంచి
బమ్మెరవితంబు నోర్గల్లు • పరిశిథగాంచి
పొందనుచుఁ బిల్చువారలు • పూర్వమతము
రాటుఁ జూపవె నైజాము • రాష్ట్రమాత! 11

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. పాదచారిగముఖ్య ♦ భాగంబులందు సం
చారంబుఁజేసితిమి ♦ సలిపినాము
ప్రాచీనకావ్య సం ♦ పద వెల్లడింపవా
ధారంబులనుగొన్ని ♦ దాఁచినాము
శిల్పంబు సుకవితా ♦ జీవనంబును పూత్ర
చరితంబునందందు ♦ నరసినాము
పూర్వరాజ్యస్థాన ♦ ములుశాసనంబులా
లోచింపవలయుచోఁ ♦ జూచినాము
తే. గీ. స్వానుభవమునఁ దెలిపిన ♦ సంగతులను
జనులనుత్సాహపఱుపగా ♦ సాటినాము
కఠినభావంబులెందేని ♦ కానఁబడిన
వదలుఁడీవాని నైజాము ♦ వాసులార! 12

శ్రీ

నిజాము రాష్ట్ర ప్రశంస

—(శిల్పము)—

సీ. భువనగిరీదుర్గ ♦ మునుజూచియాంధ్రుల
దివ్యప్రభావంబు ♦ తెలియవచ్చు
రామప్పగుడులఁ యా ♦ రజముచే నాంధ్రుల
శిల్పశక్తిని దెలి ♦ సికొనవచ్చు
ఒరుగల్లుకోట పెం ♦ పూహించి యాంధ్రుల
శేముషీబలము ♦ చర్చింపవచ్చు
పాకాలచెఱువు చె ♦ ల్వముఁజూచియాంధ్రుల
మైశ్వర్య విభవంబు ♦ లరయవచ్చు

తే. గీ. జనయశమ్మునుగాంచిన ♦ చిహ్నలింక
దేశచారిత్రములను జి ♦ త్రించువఱకు
నిలువకుండునె యనుచుఁ జిం ♦ తింపవలదు
క్రాంతికిది వేళగాదు ని ♦ జాముభూమి. 1

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. కొండపర్తి పురాన ◊ జౌండసేనానిత్రీ
ర్చినయాలయంబెల్ల ◊ జీర్ణమయ్యె
హనుమకొండనురుద్ర ◊ జనపతి వెలయఁజే
సినశివాలయము న ◊ శించుచుండ
పిల్లలమర్రి లో ◊ బేతిరెడ్డిప్రతిష్ఠ
సలిపినగుడి నేలఁ ◊ గలియుచుండ
పానుగంటనునాంధ్ర ◊ పాలకుల్ నిల్పిన
చిత్రాలయంబులు ◊ శిథిలమయ్యె
తే. గీ. నల్లడవిలోని రుద్రసే ◊ నానియాల
యంబు క్రమముగ నాశన ◊ మగుచునుండ
ఆంధ్రశిల్పంబునకును దృ ◊ ష్టాంత మింక
రాదగినదేది! నైజాము ◊ రాష్ట్రమాత! 2

సీ. అయినవోలుననున్న ◊ మయిలారుదేవుని
చిత్రరూపంబుద ◊ ర్శించినపుడు
శ్రీస్వయంభూదేవు ◊ శిథిలాలయస్థమౌ
శిల్పభాగ్యంబు వీ ◊ క్షించునపుడు
సామ్రాజ్యలక్ష్మితో ◊ నయ్యాటలాడిన
యోరుగల్లుచిరశోభ ◊ నరయునపుడు
"కంధితో నొరయు పా ◊ కాలకటాకంబు"
కనులపండువుగాగ ◊ గాంచునపుడు
తే. గీ. పూర్వవైభవముల గోలు ◊ పోవుచున్న
సాంప్రతభగ్నోత్తు దుర్గముల్ ◊ చూచునపుడు
పరులమగుమాకె నెమ్మది ◊ పగిలె, మీకు
వలదె యీవ్యథ నైజాము ◊ వాసులార! 3

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. కొండిపర్తిపురంపు కొండచెంగటనున్న
శివలింగమునఁగల జీవకళలు
ఓరుగల్లుపురంపు ద్వారబంధములపైఁ
జెలువారుచుండిన శిల్పరీతి
పాకాలచెరువు వేల్పులిపొలంబులకెల్లఁ
బ్రవహించు పంట కాల్వలసొబంగు
గట్టులండెఁగఁగొట్టి గండిగాఁదీర్చిన
రామప్పచెఱువు నిర్మాణవిధము
తే. గీ. అల్లపిల్లలమఱ్ఱిలో నాంధ్రశూరు
లలరఁజేసిన దేవాలయములచెలువు
కృతుల లిఖియించు శక్తినీ నుతులకీయ
రాదెయిఁకనైన నైజాము రాష్ట్రమాత! 4
సీ. కొండతో సంధించు కొనకట్టలను రెంట
నాలయంబులఁజెలు వారఁజేసి
అడుగడుగునకుశి వాలయంబులనూటి
కెక్కుడుగాఁగఁజె ల్వెసఁగఁజేసి
శిల్పవైభవమురా శిభూతి మొసరించు
నాలయరాజంబు నలరఁజేసి
పంటకాలువనుసే వళముచెంగటనుండి
జీవవాహినిరీతిఁ జెలఁగఁజేసి
తే. గీ. అలుఁగుపైకె కానసంబెల్ల నంటియున్న
కొండలను జెండిమార్గంబు కుదురుపరచి
రుద్రసేనాని దీర్చిన రుచిరదేవ
భవనమును జూతమె నిజాము వాసులార! 5

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీ

నిజాము రాష్ట్ర ప్రశంస

—(విస్మృతాంశములు)—

సీ. చాళుక్య వంశభూ షణుఁడైన త్రైలవ
దేవు వృత్తాంతంబు తెలియరాదు
కాకతిరాజ్యంబు కబళింప నెంచు జ
గద్దేవు చరితంబు గానఁబడదు
సంగరసామ్రాజ్య శాసనుండగు మేడ
ధరణీశుజీవితం బెఱుకపడదు
ఆహవ దోహలుం డశ్వవిద్యానిధి
దొమ్మరాజు ప్రతిష్ఠ తోఁపదెందు
తే. గీ. కలియుగస్థిత రావణ ఖ్యాతిగనిన
భీమరాజు చరిత్రక న్పింపదెచట
మాతృదేశచరిత్ర సం పాదనంబు
వలదె గావింప నైజాము వాసులార! 1

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. ఏనాఁడునిల్పిరో యీనాఁటికింగూడ
నలరారుచుండె దే వాలయములు
ఎవరుస్థాపించిరో యీదినంబునఁగూడ
గానవచ్చెడిదీర్ఘ కాచయంబు
ఎవ్వారుపాతిరో యెన్నాళనుండియో
తనరుచుండెను జయ స్తంభరాజి
ఎవరుపాలించిరో యిప్పటివఱకునై
శ్వర్యచిహ్నములు క న్పడుచునుండె

తే. గీ. మంత్రకూటాభిధానమై మహితమైన
మంథెనపురంబు నేఁడిప్డు మారుమూల
పేరులేకుంటఁ గనిమెట్టి వెతలనడుగ
రాయిడించెదో నైజాము రాష్ట్రమాత! 2

సీ. చిత్తాపుఖానుండు జీర్ణాంధ్ర రాజ్యంబు
వెలయఁ జేసినకథ తెలియరాదు
తిక్కనగణపతి దేవునిఁ దనియించి
యిష్టార్థమొందుట యెఱుకపడదు
సర్వజ్ఞుఁడనుగని సార్వభౌముఁడు చెల్మి
కలిమిచెందుట లవ గతముగాదు
బమ్మెరపోతన భక్తాగ్రగణ్యుని
పుణ్యకుటీరంబు బోధపడదు

తే. గీ. కాలగర్భంబు నందిప్లె కావ్యవిదుల
దివ్యతర జీవితంబు ని ద్రించుచున్న
జూచినసహియింప వచ్చునే శుద్ధమాతృ
భక్తిరతులకు నైజాము వాసులార! 3

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీ

నిజాము రాష్ట్ర ప్రశంస

—(ఆంధ్రకవులు)—

సీ. శ్రీమదాంధ్రక్ష్మా సింహాసనంబును
సుకవితాకాంతకుఁ జూపినాఁడు
ఆరిపోవఁగనీక యాంధ్ర సామ్రాజ్యాగ్ని
కృతిగర్భమందుఁ జి త్రించినాఁడు
కాకతీయచరిత్ర కల్పాంత సంస్థాయి
యగునట్లు సత్కావ్య మల్లినాఁడు
సంస్కృత సుకవితా సాధ్వి ఫాలంబునఁ
దిలకంబుముద్దుగాఁ దిద్దినాఁడు
తే. గీ. జీవితంబాత్మ నరపాల సేవకొఱకు
వెచ్చబెట్టికృతార్థుఁడై వెలసినాఁడు
ఘనుఁడు శివదేవ కవికీర్తి కాంస్యభేరి
రవమువినిపింపు! నైజాము రాష్ట్రమాత!

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. సర్వజ్ఞసింగ మ ◆ క్ష్మానాయకుని కీర్తి
కల్పితంబగునొక్క ◆ కావ్యకర్త
బమ్మెరపోతన ◆ భక్తాగ్రగణ్యుని
నొంటిమిట్టకు జేర్చె ◆ నొక్కఘనుఁడు
కాళేశ్వరచరిత్ర ◆ కాళహస్తికిఁబెట్టి
ప్రచురించె నొక కావ్య ◆ పారగుండు
లేములవాడను ◆ వేములవాడగా
మాఁడిపెట్టె నొక కళా ◆ బోధకుండు
తే. గీ. చిక్కనగుదాక నాంధ్రుల ◆ చిరయశంబు
కర్షకులనెత్తిపై నంటఁ ◆ గట్టెనొకఁడు
పూర్వవిఖ్యాతి యారీతి ◆ పోవుచుండె
శాంతిగా నుండకమ్మ ని ◆ జాముభూమి. 2

సీ. తొలుదొల్త పోతన ◆ దున్నిన భూమిలోఁ
గసవుగానైనను ◆ గాకపోతి
పోతన నడచిన ◆ పొలిమేరలోపలఁ
బాంసులకణంబైనఁ ◆ బడయనైతి
పోతనగాయఁగాఁ ◆ బూనిన పశులలోఁ
బశుజన్మమైనను ◆ బడయనైతి
పోతనతిరిగిన ◆ పొలములో నీడల
నొలయించు తరువునై ◆ యుండనైతి
తే. గీ. ఆంధ్ర భాగవతమువ్రాయు ◆ నవసరమున
గంటమునైన జన్మంబుఁ ◆ గాంచనైతి
నంచు వాపోవు మాతెత ◆ నపసయింప
రాఁగదే తల్లి నైజాము ◆ రాష్ట్రమాత! 3

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. అల్లమల్లారెడ్డి ♦ కళయప్రదాతయై
సిద్ధరామేశుండు ♦ చెలఁగినాఁడు
మాధవరాయు వా ♦ఙ్మయసేవకు నొసర్చి
మదనగోపాలుండు ♦ పొదలినాడు
పోతనకవివర్యు ♦ పూజనీయు నొసర్చి
యనఘుఁడౌరఘురాముఁ ♦ డలరినాఁడు
చరిగొండ ధర్మన ♦ సౌమనస్యము మెచ్చి
ధర్మపురీశుండు ♦ తనరినాఁడు

తే. గీ. పాల్కురికి సోమనాథుని ♦ ప్రతిభసాటి
సోమనాథుండు జగముల ♦ నోమినాఁడు
కవులుదైవంబులును నీదు ♦ కాన్పులనుట
రాదెబుద్ధికి నైజాము ♦ రాష్ట్రమాత!

సీ. ప్రత్యక్షమై రామ ♦ భద్రుఁడేస్థలమున
భాగవతంబును ♦ వ్రాయుమనెనొ
దీనయాశారదా ♦ దేవిచేనెచ్చోటఁ
గాటుక కన్నీరు ♦ కార్పఁబడెనొ
సర్వజ్ఞ సింహు దా ♦ క్షిణ్యంబుచే భాగ
వతమే పొలంబునఁ ♦ బ్రాతఁబడెనొ
ఆకలిచిచ్చుచే ♦ నలసి శ్రీనాథుండు
పంచ భక్ష్యములెటఁ ♦ బడసినాడొ

తే. గీ. పసులగాఁచెడి తటి యోగి ♦ వరుఁడువచ్చి
నాల్కపైనెట నమృతంబు ♦ చిల్కినాఁడొ
తెలిసిపోతన నెలవు సా ♦ ధింపకుంట
భావ్యమేమీకు నైజాము ♦ వాసులార!

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. రుద్రదేవుఁడు కళా ♦ రూఢాత్ముఁడై కావ్య
ములఁదీర్చి భాషను ♦ వెలయఁజేసె
గోకర్ణుఁ డాంధ్ర వా ♦ గ్గుంఫనంబుల నించి
కావ్యేందిరకు నలం ♦ కారమొనఁగె
సర్వజ్ఞ సింగమ ♦ త్మపురందరుఁడు వా
జ్మయ రహస్యము కావ్య ♦ గత మొనర్చె
సురభిమాధవ నృప ♦ సోముండు తెల్గున
నన్నువ కావ్యంబు ♦ నలరఁజేసె
తే. గీ. గద్దవాల నృపుండు లో ♦ కజ్ఞమౌళి
కవులఁ బోషించి కవియయి ♦ ఖ్యాతినొందె
రాజకవులెల్లనీదు రా ♦ ష్ట్రజులె సుమ్మ
రసిక జనపూత నైజాము ♦ రాష్ట్రమాత! 6

సీ. చల్లని నుడువుల ♦ నల్లికబ్బము తీర్చె
మల్లరెడ్డినృపాల ♦ మండనుండు
మూఁడుబాసల కావ్య ♦ ములఁదీర్చి వెలయించె
సోమనాథుఁడు కళా ♦ శోభితుండు
కఠిన వేదాంతంబు ♦ కావ్యముఖంబునఁ
బ్రచురించె గురుమూర్తి ♦ పండితుండు
శైవధర్మము లాంధ్ర ♦ సారస్వతంబునఁ
జొప్పించెఁ బిడుపర్తి ♦ సోమసుకవి
తే. గీ. కాకతీయ చరిత్ర సాం ♦ గంబుగాఁగ
వ్రాసె ద్విపదను గానె వ ♦ ర్వప్పమారి
ఆంధ్రకవులెల్ల నీసుతు ♦ లనెడుమాట
మఱువఁబోకు నిజాము సా ♦ మ్రాజ్యలక్ష్మి. 7

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీ

నిజాము రాష్ట్ర ప్రశంస

—(ఆంధ్రవీరులు)—

సీ. మగతలఁ జెంగట మచ్చకొమ్మానాయ
కునివధించిన రణ కోవిదుండు
కోడమనాయక తల గుండ గండఖ్యాతి
ప్రతిభమై యొందిన పార్థివుండు
ప్రభునిచే నినుబడి వరములఁబడసి వి
క్రమమును సాటిన కార్యవిదుఁడు
ఏలేశ్వరంబున నెన్ని యోబళిమ్మ ప్ర
తిష్ఠలొనర్చిన ధీరవరాళి
తే. గీ. వీరగురుబిరుదంబున వెలసిపుత్ర
దత్త రాజన్య రక్త ని శాంతరుచికిఁ
జెంగలించిన రేచెర్ల సింగవిభుని
ప్రతిభ సాటిరె నైజాము వానులార!

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. ఆంధ్రగీర్వాణ కర్ణాట భాషలలోనఁ
గల్పించినాఁడు సత్కావ్యకార్యములను
మతసంగరంబు సామ్రాజ్యరంగస్థలి
నలరించినాఁడు నిరంకుశముగ
జైన సారస్వత సంప్రదాయంబులఁ
జేయించినాఁడు నిర్జీవకముగ
వీరశైవమతంబు విశ్వావృతి మొనర్ప
విడచినాఁడు సమస్త విభవములను
తే. గీ. పాలకురికి మహీధర ప్రాంతభూమి
మరణమొందిన శ్రీపాలకురికిసోమ
నాథ విద్వత్కవీంద్రు సమాధిఁగాంచ
వత్తురేమీరు నైజాము వాసులార! 2

సీ. ఆంధ్రసామ్రాజ్యమే కాతపత్రంబుగాఁ
దెచ్చినారలు కాకతీయనృపులు
ఆంధ్రశిల్పము పరమావధి నొందింప
శ్రమఁ జేసినారలు జైనవిభులు
ఆంధ్రకవిత్వంబు నత్యున్నతస్థాన
మొందించినారు నియోగిమణులు
ఆంధ్రజాతీయత నన్నిముఖంబుల
వెలయించినారలు తెలుఁగు బంట్లు
తే. గీ. పూర్వవిఖ్యాతి వాసన పోకమున్న
మాతృసేవానుకూల ధర్మము లెఱింగి
దేశచారిత్రముల వన్నెఁ దెచ్చుకొనుటకు
జనములనుదిద్దుమమ్మ! నిజాముభూమి!

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. జన్నిగత్రిదేవ ♦ సాహిని దక్షిణ
హస్తమై మగటిమిఁ ♦ బ్రస్తరింప
వీరావతారుండు ♦ విజయలక్ష్మీపతి
త్రిపురాంతకుఁడు సర్వ ♦ రిపులఁ గూల్ప
అధిక విక్రమశాలి ♦ యంబయ దేవమ
హారాజు బీరంబు ♦ ధారవోయ
కోవిద కులమౌళి ♦ గోన గన్నా రెడ్డి
భారంబు తనతల ♦ పైధరింప

తే. గీ. ఆంధ్ర సామ్రాజ్యమెల్ల నే ♦ కాతపత్రి
రాజిత మొనర్చెనే మహా ♦ రాజ్ఞిరుద్ర
దేవి, తన్నన్యకీర్తిచం ♦ ద్రికల మఱల
రంజిలఁగనీవె నైజాము ♦ రాష్ట్రమాత! 4

సీ. అన్యదాస్యంబున ♦ కాంధ్రసామ్రాజ్యల
క్ష్మినిబోవనీక పా ♦ లనమొనర్చి
ఘననుబంధింప వ ♦ చ్చినహరిహర దేవు
ప్రథనరంగమునకు ♦ బలియొసంగి
మూఁడులక్షల బలం ♦ బులతోడవచ్చిన
మహాదేవరాయల ♦ మట్టుపెట్టి
ఆంధ్రసామ్రాజ్యమ్ము ♦ ననితరవిక్రమ
శౌర్యసంపదలచేఁ ♦ జక్కపఱచి

తే. గీ. దేవగిరి యోరుగల్లు సం ♦ ధిస్థలమున
వితత విజయధ్వజంబు స్థా ♦ పించినట్టి
రుద్రదేవి చరిత్రంబు ♦ భద్రపఱుప
వలవదేమీకు నైజాము ♦ వాసులార! 5

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. ఆంధ్రదేశంబునే ♦ శాతవాహనంబుగా
వెలయఁజేసిన మహా ♦ వీరవరుఁడు
ఆంధ్రభారతమును ♦ కన్నెనోట నాలించి
గౌరవించిన గని ♦ కప్రభుండు
వేదవేదాంతార్థ ♦ వేది విశ్వేశ్వర
శివగురునాదరిం ♦ చిన నృపుండు
అద్వైత మతరక్ష ♦ ణార్థమై జైనవం
శములగూల్చినచండ ♦ శాసనుండు
తే. గీ. పెక్కుగ్రామంబులను దన ♦ పేరనిల్పి
విప్రులకుధారపోసిన ♦ వితరణాబ్ధి
గణపతినృపుండు నీకన్న ♦ కాన్పుకాదె!
రసిక జనపూత నైజాము ♦ రాష్ట్రమాత! 6
సీ. సారస్వతంబును ♦ శౌర్యంబు సమముగా
గైసేసె మున్నోరు ♦ గల్లుపురము
కత్తినినాగ్రధవా ♦ జ్మయమును నొకరీతిఁ
జవిచూపె గణపతి ♦ చక్రవర్తి
మాతృదేశార్థమై ♦ మానినియై శౌర్య
దీప్తినించెను రుద్ర ♦ దేవిరాజ్ఞి
శైవంబు రాజ్యంబు ♦ సమముగా వెలయించి
తేజగూరిచె శివ ♦ దేవమంత్రి
తే. గీ. మతముకొంటకాంధ్ర సామ్రాజ్య ♦ మధ్యమందు
శాంతలోకంబుజేరిరి ♦ జైనవరులు
నాటివిఖ్యాత వృత్తమీ ♦ నాఁటికైన
సాటదాదఁటె తల్లి ని ♦ జాముభూమి! 7

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. ప్రథమకూటస్థుండు బ్రహ్మయసేనాని
కాంచీపురంపు దు ర్గములఁజీల్చె
తాత, "కాటయ" యను దళవాయి మంథన్య
గుండాధిపునిబట్టి చెండివైచె
తండ్రికామయ చమూ థాముండు పగతుర
బరిమార్చివిక్రమ ప్రభ వెలార్చె
తనకుసైదోడెట్టి దాచాభిధానుండు
పంచపాండ్యులనద లించితోఁత
తే. గీ. రుచిరకీర్తి విలాసుండు రుద్రసైన్య
విభుఁడు రాజ్యాదికము లభి వృద్ధి పఱచె
మఱుగుపడ నీ చరిత్రముల్ మఱలవీని
ప్రచురపఱుపరె నైజాము వాసులార! 8

సీ. జంతుధర్మముతోడ నవతిశల్లినిగూడి
కాలంబుగడపిన కల్మషుండు
అన్నంబుతినువేళ ననుజునిదగఁటార్చి
తెగువఁజూపించిన తీవ్రబుద్ధి
తైలపదేవుని ధాటికోర్వఁగలేక
సందున సిరికిన శౌర్యశాలి
శ్రీరుద్రదేవుని సేనకు వెఱగంద
విపినంబుఁ జొచ్చిన పిఱికిబంటు
తే. గీ. చోడవంశ ప్రతిష్ఠల పాడుపఱచి
సిగ్గుపోనాడి బ్రతికిన చెనుఁగుతేఁడు
భీమరాజుచరిత్రంబు పృథ్విఁయున్న
వఱకు నిలుపుడు నైజాము వాసులార! 9

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. సేవకధర్మంబు ఽ శ్రీరామపదచర్య
మేకరీతిని నిర్వ ఽ హించినాఁడు
ద్రవ్యంబునంతయు ఽ రామార్పణంబని
పోటిరమైధార ఽ పోసినాఁడు
కీర్తికాంతకు దిశాం ఽ కితభూమిభాగంబు
నృత్యమందిర మొన ఽ రించినాఁడు
భద్రాద్రి నామంబు ఽ భావలోశాశ్వత
స్థాయిగా నొనరింప ఽ జాలినాఁడు
తే. గీ. భక్తికై యాత్మ దేహంబు ఽ బంధనమునఁ
గూలదోసి రఘూద్వహం ఽ (ఘు)బన్నరించి
కొనియె మోక్షంబు కంచర్ల ఽ గోపమంత్రి)
అద్దినీచల్వయే నిజా ఽ మాంధ్రమాత! 10

సీ. తీరిపోయినకాక ఽ తీయసామ్రాజ్యంబు
పునరుద్ధరించిన ఽ పుణ్యమూర్తి
ఆంధ్రశిల్పాద్యల ఽ క్ష్యంబైన యాలయం
బును బ్రతిష్ఠించిన ఽ పురుషమౌళి
శైలముల్ బంధించి ఽ సాగరనిభమైన
చెఱువునిల్పిన త్యాగ ఽ పరిణతుండు
గణపతిదేవుని ఽ ఖ్యాత సైన్యంబును
కలనిలోనడిపిన ఽ ఖడ్గవాది
తే. గీ. రేచరల రుద్రసేనాని ఽ దివ్యనితాంత
రక్తధార సరోవర ఽ రాజహంస
విస్మృతి సముద్రమున మున్గి ఽ వెలయకుంట
ప్రతిభయే నీకు నిజాము ఽ రాష్ట్రమాత!

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. అంతరించిన చళు ♦ క్యావనీశులశూర
జీవితంబులఁ బ్రకా ♦ శింపఁ జేసె
జైనమతాచార ♦ సాగస్వతములకుఁ
దనద్రవ్యమంతయు ♦ ధారపోసె
ఆంధ్రసామ్రాజ్య హ ♦ ర్మ్యస్థాపనమునకుఁ
దనకుఁదా శుభముహూ ♦ ర్తంబు బెట్టె
గుండరాజును మంత్రి ♦ కూటాధిపుని బట్టి
భరతమాతకు రణ ♦ బలిగొనంగ
తే. గీ. కర్మవశమునఁ దనయుని ♦ కత్తిచేత
నవనిబడిన మహామండ ♦ లాధినాథ
ప్రోలనరపాలుకీర్తి క ♦ ర్పూరపేటి
వలదె భేదింప నైజాము ♦ వాసులార! 12
సీ. అరులకైవసమైన ♦ యాంధ్ర సామ్రాజ్యంబు
దృఢవిక్రమమున సా ♦ ధించినాఁడు
ఆంధ్రశిల్పంబుల ♦ కాయువు పట్టుగా
దేవాలయంబును ♦ దీర్చినాఁడు
దుర్గమ శైలసం ♦ ఘులనెల్ల బంధించి
చెఱువు నచ్చెరువుగఁ ♦ జేసినాఁడు
ఆర్జితరాజ్యంబు ♦ నంతయు గణపతి
భూపాలునకు ధార ♦ పోసినాఁడు
తే. గీ. విశత రేచర్ల సద్గోత్ర ♦ వీర్యములను
కేటగా శాసనములఁ జి ♦ త్రించినాఁడు
రుద్రసేనాని యతని ని ♦ ర్ణిద్రయశము
వలదె గొనియాడ నైజాము ♦ వాసులార! 13

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. అంతఃపురము విడ ఽ నాఁడి యెఱుంగని
ముగుదసంగ్రామ భూ ఽ ములకుఁ జేరి
వాలు కేలధరించు ◆ వైఖరి తెలియని
చెలువ వైరులనెల్లఁ ఽ జెండి వైచె
గృహకృత్యముల నిర్వ ఽ హించుచే నేరని
లలనసామ్రాజ్య పా ◆ లనమొనర్చె
ఒరులగాంచినయంత ◆ నోసరించుపొలాతి
యరిభూమి విభుల వె ఽ న్నాడితోలె
తే. గీ. ఆంధ్రసామ్రాజ్యమంతయు ఽ నద్వితీయ
విక్రమాతిశయంబున ఽ వెలయఁ జేసె
అట్టిరుద్రమ దేవి వ ఽ దాంకములను
పలదెతలదాల్ప నైజాము ఽ వాసులార! 14

సీ. జనకపాల్యంబైన ఽ సామ్రాజ్యమంతయుఁ
దాల్మిమై హస్తగ ఽ తంబొనర్చి
కాకతీయుల పరా ◆ క్రమజీవితంబును
భావరంగస్థలి ◆ పాదుకొల్పి
అహమికఁ జూపిన ఽ మహదేవరాయల
ప్రాంతభూములనుండి ఽ పాఱఁదోలి
శిల్పంబులకును దే ఽ శీయవృత్తులకును
ద్రవ్యంబువలుమాఱు ◆ ధారవోసి
తే. గీ. యాంధ్రచరిత్రములకెల్ల ఽ ననుపమాన
దీప్తిఁగూర్చిన రుద్రమ ఽ దేవిరాజ్ఞి
జీవితగ్రంథమునకైనఁ ◆ జేయరాదె
ప్రాణదానంబు నైజాము ఽ రాష్ట్రమాత! 15

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. జ్వలియించు చండ్రని • ప్పుల గుండములలోనఁ
బ్రమదంబునిండార • దుముకువారు
సవ్యాపసవ్య హ • స్తములఁతో వెల్గించి
యెలమిమైహారతు • లిచ్చువారు
కంఠనాళముగండ • కత్తెరలోఁ జేర్చి
కుత్తుకల్ ఖండించు • కొనెడివారు
గాలంపుఁ గొనమేని • తోలుతో సంధించి
యుప్పరంబునఁ బడి • యూగువారు

తే. గీ. వీరశైవాగ్రగ నరులు మై • లారుభటులుఁ
స్వమత మహితోత్స వముల ను • త్సాహశక్తి
సాటువైఖరి కావ్యశా • జములఁయగుదు
బ్రచురపఱుపవె నైజాము • రాష్ట్రమాత! 16

సీ. పాలతికె మేను కాఁ • గిలి కొసంగెడి రీతి
వైరికి కొక్కుచ్చు • బాలభటులు
అలరుదండలఁ బాలం • తులఁ కిచ్చు పోలికఁ
దలపిరోధులకిచ్చు • తెలుఁగుబంట్లు
వనితకు విడెమిచ్చు • వడువున బగతుని
కత్తికి మేనిచ్చు • కాపుదొరలు
ఇలువేల్పు చెంగటఁ • దులసి నిల్పునితాన
రణమున నసురొడ్డు • రాజకుణులు

తే. గీ. ఆంధ్రసామ్రాజ్య సంరక్ష • ణావసరముఁ
దాల్చినలిపిన యుద్ధప • ద్ధతులనెల్లఁ
గాకతీయుచరిత్ర భా • గములలోనఁ
బ్రచురపఱుపవె, నైజాము • రాష్ట్రమాత! 17

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. కేరళాధీశుల • కారుణ్యవశమున
సమధిక సైన్యభా • రమువహించి
కర్ణాటపతియగు • కంపభూపతి కృపా
వశమున బలములు • భద్రపఱచి
సౌజన్యశాలి మా • చారెడ్డియొసఁగిన
ఫౌజుల వెనువెంట • బయలు వెడలి
ఘనుఁడు రేచర్ల సిం • గమానాయకునిసహా
యంబున యుద్ధరం • గంబు జేసి

తే. గీ. కాకతీయ మహారాజ్య • గౌరవంబు
తనరఁ జేసిన శ్రీప్ర • తాపరుద్ర
తనయు విఖ్యాతి భావగీ • తంబు వాడ
వలవ దేమీకు నైజాము • వాసులార! 18

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీ

నిజాము రాష్ట్ర ప్రశంస

—(మాతృసేవ—రాష్ట్రసేవ)—

—:o:—

సీ. ప్రాక్ప్రమోదాశ్రిత । రంగ డోలికలపై
నామోదమెసఁగ । నుయ్యాలలూఁగి
శ్రీశైలవిశ్వేశ । సేవాసమారబ్ధ
మహిత సౌభాగ్యసం । పదలఁదనరి
కల్యాణపుర రాజ్య । కల్యాణసమిద్ధై
శ్వర్యసంపదలెల్ల । సంగ్రహించి
మాల్యవత్సహకార । మంజరీమకరంద
కలితమందానిలం । బులనుదనిసి

తే. గీ. ఆంధ్రవాఙ్మయ రంగస్థ । లాంతరమున
నాటలాడిన కాకతీ । యాంధ్రరాజ్య
విభవములఁ గావ్యగతముగా । వింపకేల
ప్రాలుమాలుట నైజాము । వాసులార!

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. విజ్ఞానచంద్రికా * విభవంబు తొలుతొల్తఁ
గ్రాలంగ జేసిన • కర్మభూమి
ఆంధ్రకావ్యంబుల • కంకితంబొందిన
యవన నృపాలుర * యంగణంబు
భావకైత్యాగసం * పదనుజూపిన రావి
చెట్టురంగారావు • జీవగడ్డ
శ్రీకృష్ణరాయ ధా • త్రీనాథువీర గ్రం
థాలయ రాజము • న్నట్టిచోటు
తే. గీ. వితరణమునకు సుజ్ఞాన • విభవమునకు
వన్నెకెక్కినశూర ని * వాసభూమి
భాగ్యనగరంబు మీకుఁదో * డ్పఁగఁగలదు
బయలుదేరుఁడు నైజాము • వాసులార! 2

సీ. పచ్చికండలు నెత్రు * పంకిలంబుగఁజేసి
తెలుఁగుపౌజులు పోరఁ * దెగినతావు
వీరశైవమతాసి * విశ్వసంహారతాం
డవమాడినట్టి క్రీ * డాగృహంబు
సారస్వత సుమంబు • సౌరభ మందమం
దానిలంబులవీచి • నట్టిచోటు
ఆంధ్రశిల్పప్రౌఢి • యాంధ్రవిక్రమ రేఖ
జాలుగాఁ బాతిన • శాద్వలంబు
తే. గీ. రాచనెత్తుటఁ బితకుఁ ద * ర్పణ మొసంగి
యాంధ్ర భార్గవుఁడు కృతార్థుఁ * డైనతావు
నేఁటియుగమున కేమిసం * దేశ మొసఁగ
జాలదొక్కొ! నిజామువా * స్తవ్యులార! 3

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. మాధవ వర్మపై మమతతోఁ బద్మాక్షి
దివ్యాయుధంబు లం దించెననుచు
కడుపు కక్కురితిచేఁ గడలేని వెతలొంది
సిరియాలదేవి కృ శించెనంచు
దూదికేశవభట్టు మేదినీశునకలు
బ్రహ్మరాక్షసుడయి ప్రిబలెనంచు
శరణాగతుని బ్రోవ సమకట్టి బ్రహ్మయ్య
కొఱుతకైననునియ్య గొనియెనంచు
తే. గీ. పానిక చరిత్రములలోనఁ జదువునప్పు
డాంధ్ర తేజస్సు కనులముం దాటలాడు
నటియా వేళ మేమది నాటునట్లు
రమ్ముదీవింప నైజాము రాష్ట్రమాత! 4
సీ. ప్రత్యక్షదైవమై భద్రాచలంబున
శ్రీరామమూర్తి వీక్షించుచుండ
కలిమలాహరుఁడయి శ్రీకాళేశ్వరంబున
శంకరుండు శుభం బొసంగుచుండ
అనుగుసైదోడయి యయ్యనవోలున
మైలారు దేవుండు మనుచుచుండె
సేవకకల్పుఁడై శ్రీయాదగిరియందు
లక్ష్మీనృసింహుండు లర్చుచుండె
తే. గీ. ఆంధ్రులకుఁదోడు నీడయి హనుమకొండ
దరినిపద్మాక్షి ప్రేమతో నరముచుండె
దైవబలమండి వాఙ్మయో ద్యమములందుఁ
బ్రతిఘటింతురె! నైజాము వాసులార! 5

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. తీరంబులొరసినిం ♦ డారబారుచునుండు
గోదావరీనదీ ♦ స్వాదుజలము
రసవంతమై మఱ ♦ రందసారిణిఁబోలు
పోతనసుకవితా ♦ పూతధార
ఆంధ్రసామ్రాజ్య ము ♦ ఖ్యస్థానమగు "వోరు
గల్లుపురీపూర్వ ♦ గౌరవంబు
రామప్పగుడి సహస్ర ♦ స్తంభ మంటపం
బుననున్న శిల్పవి ♦ భూతిరేఖ
గీ. ప్రతిమహీధర శిఖరసం ♦ గతములైన
దుర్గములయందుఁ దోచుని ♦ సర్గశోభ
చిరతరపురాకృతంబునఁ ♦ జేసికాదె
వలనుపడెమీకు నైజాము ♦ వాసులార! 6
సీ. కోరినభక్తుల ♦ కొంగుపసిండియై
కాళేశ్వరుఁడొసంగు ♦ కామితములు
కాంతలపాలింటి ♦ కల్పవృక్షంబయి
పద్మాక్షియొసఁగు సౌ ♦ భాగ్యసమితి
సాధుజనాళికి ♦ సంతానభూజమై
మైలారుఁడొసఁగుని ♦ శ్చలభూతి
దాసులపాలిచిం ♦ తారత్నమైయాద
గిరినృసింహుండిచ్చు ♦ చిరసుఖంబు
తే. గీ. ధన్యులెల్లరు నేకీభ ♦ వంబొనర్చి
మాతృభాషాభివృద్ధి క ♦ మర్చునట్లు
బిడ్డలను జేరబిల్చెదీ ♦ వింపవిట్టి
రాజనంబేల నైజాము ♦ రాష్ట్రమాత. 7

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీ

నిజాము రాష్ట్ర ప్రశంస

చరిత్ర ప్రదేశములు

—:o:—

సీ. ధన్యప్రతాపరు ద్రక్ష్మాధీశుండు
బంధనంబునఁ బట్టు వడిన తావు
కసుపుకర్కుఁ దుతిచేఁ గవిమౌళి పోతన
దినమంతయును దున్ను కొనిన నేల
జనకునాజ్ఞను దీర్ప ననపోతనృపతి ర
క్తాంజలి విడిచిన యట్టిచోటు
తండ్రిని వైరిగాఁ దలచి రుద్రవిభుండు
చేజేతఁ జంపి వై చిన తలంబు
తే. గీ. మతముకొఱకయి సామ్రాజ్య మధ్యమందు
దినము జైనులు పొందిన దివ్యపదము
స్మరణచిహ్నంబు కొఱకయి సంతసించ
వలదె? యౌదార్య నైజాము వాసులార!

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. శ్రీప్రోలదేవ ధాత్రీనాధ విక్రియా
    డంబరంబున జనసంబు నొంది
శ్రీరుద్రదేవ దోర్వీర్యవహ్ని జ్వాల
    లల్లుకొన్నపుడు ప్రాయము గడించి
గణపతిదేవ విఖ్యాత విక్రాంతిచే
    సమున్నతైశ్వర్యముల్ సంతరించి
రుద్రమాదేవి నిర్నిద్ర తేజంబుచే
    నాంధ్రదేశంబెల్ల నాక్రమించి

తే. గీ. అవల శ్రీమత్ప్రతాపరుద్రావనీశ
    రాజ్యకాల శుభోదయారంభమందు
    అస్తమింపఁగ విధివిముఖాంతరమున
    వ్రాసెనే కాకతీయాంధ్ర రాజ్యలక్ష్మి. 2

సీ. వలవవచ్చిన చక్రవాళపర్వతమట్లు
    మన్నుమిన్నొరసెడు మంటికోట
గంగలోఁ బొలయుల్కఁ గని యేగుదెంచిన
    వనధి కైవడిఁ గనంబడెడు పరిఖ
ఆంజనాచలశిలా పుంజంబు కైవడి
    రాజిల్లుచుండెడి రాతికోట
భువికేగుదెంచిన మూర్తిత్రయావాస
    లీలఁ జెన్నొందు దేవాలయములు

తే. గీ. కాకతీయుల శాసనాంకంబులెల్ల
    బ్రణయవశమున నెలుఁగెత్తి పాడుచుండ
    ఆంధ్రనగర సతీవిరహోగ్రగీతి
    నాలకింపఁగ దయచేయుఁ డాంధ్రులార! 3

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. చాళుక్యరాజన్య ♦ సంరక్షితంబైన
కల్యాణపురము చ. ♦ క్రందనంబు
కాకతీయులరాజ్య ♦ గౌరవంబులఁగొన్న
ఏకశిలాపురా ♦ హీనశోభ
పద్మనాయకరాజ్య ♦ పదముగానొప్పిన
రాచకొండపురాభి ♦ రామదీప్తి
వేదవేదాంతార్థ ♦ వేదివిప్రావృత
మంత్రికూటపురీస ♦ మగ్రదీప్తి
తే. గీ. పూర్వగౌరవముల విడి ♦ పోవలేక
కాంచుమార్పుల నోగిఁదిఁ ♦ కించునపుడు
పరులమగు మా కెగుండియల్ ♦ పగులు చింత
రాదె నీమది నైజాము ♦ రాష్ట్రమాత! 4

సీ. జైనభిక్షుకవిగ్ర ♦ హానీకములతోడఁ
దేజరిల్లుచునున్న ♦ దేవళములు
ప్రత్యక్షదైవమై ♦ రాజిల్లు రాజేశ్వ
రావృతంబైన దే ♦ వాలయంబు
భీమకవీశ్వర ♦ భక్తప్రదాతమై
యలరు భీమేశు చి ♦ త్రాలయంబు
సారంగధరరక్త ♦ సారిణీకృతమైన
సామీప్యసంస్థిత ♦ శైలరాజి.
తే. గీ. పూర్వచాళుక్య శాసనం ♦ బులు దలిర్చ
వెలయువేములవాడ నీ ♦ విభవరేఖఁ
గావ్యముఖమునఁ జిత్రింపఁ ♦ గడఁగకుంట
ప్రాభవమెనీరు నైజాము ♦ రాష్ట్రమాత! 5

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. పరిశుద్ధశివనా • కరమయి చెంగట
నలరారుచుండెత • టాకమొందు
ఆంధ్రజాతులఁగోర • నాతిథ్యములగాంచుఁ
జెన్నారుచుండరా • జేశ్వరుండు
ప్రతిశిలాస్తంభసం • గతమయిచాళుక్య
విభులశాసనములు • వెలయుచుండ
జైనవిగ్రహము లె • చ్చటను ద్రవ్వనగాని
వివిధాకృతుల బయ • ల్వెడలుచుండ
తే. గీ. తాళపత్రమహాగ్రంథ • జాలమునకు
శరణమైమందిరంబులు • పరగుచుండఁ
దిరుగలేములవాడవి • స్ఫురణగాంచ
వత్తురేమీరు నైజాము • వాసులార! 6
సీ. ప్రతిజాతికొక్క దే • వళముపంతునసర్వ
వర్ణంబులకును దే • వళములుండె
మరకతశిలతోడ • మలచినజినదేవు
చిత్రవిగ్రహము రా • జిల్లుచుండ
నలుగెలంకులయందు • నాల్గు దుర్గోసుల
చనుశాసనములు • తినరుచుండ
కనవచ్చుశిలలెల్లఁ • గళ్యాణపురచళు
క్యులదివ్యకీర్తి వా • క్రొనుచునుండ
తే. గీ. భూమలోనింతకును బయ • ల్పడనిక్రొత్త
విషయములు ప్రతిశిలవయి • వెలయుచుండ
కొన్నినాళ్ళైనవసియించి • కొలనువాక
ప్రతిభగండమె నైజాము • వాసులార! 7

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. రుద్రదేవుడు రాజ మౌదిగి కవులకై
వినియోగపరచిన వీరభూమి
సోమనాథుఁడు శూర చూడామణిత్వంబు
కలనఁ జూపించిన కర్మభూమి
అల్లవిద్యానాథుఁ డనుపమ సుకవితా
మహిమ చాటిన మాతృ మండలంబు
బమ్మెరపోతన భాగవతార్థమై
విశ్రమించినసుక విత్వపదము
తే. గీ. దృఢతర శిలాభిరాము ని ర్ణిద్రదేవ
నిలయపరిఘాజ యస్తంభ నిర్మాణంబు
ఓరుగల్లుపురంబునే త్రోత్సవముగ
వత్తురేగాంచ! నైజాము వాసులార! 8
సీ. భారతంబును గేల బట్టితిక్కన సోమ
యాజిపఠించిన యాంధ్రనగరు
వీరశైవుఁడు సోమ నాథాఖ్యకవివరుం
డలరారఁ జేసిన యాంధ్రనగరు
పాశ్చాత్యశోధక ప్రతతిచే వేనోళ్ల
నాదరోక్తులుగొన్న యాంధ్రనగరు
పరశురామకులుండు గురుమూర్తి వేదవే
దార్థముల్ నించిన యాంధ్రనగరు
తే. గీ. పూర్వవిఖ్యాతి లవలేశ మునకుదగిన
గురుతగనకుంట సిగ్గొక కొఱతసుమ్మ
యాత్మతేజంబులో వహా సాంతిమైనఁ
జాలు జారింపు మచటని జాముభూమి. 9

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. సిద్ధేశ్వరాలయ । సీమాంతరస్థమౌ
జలజాకరంబున । జలకమాడి
జైనమతాచార్య । సత్కాగములుగొన్న
పద్మాక్షి కడనర్ఘ్య । పాద్య మొసఁగి
జీర్ణాతిజీర్ణంబుఁ । జెందు శిల్పమ్ముల
సభక్తిదృష్టులతోడ । నాదరించి
శ్రీస్వయంభూదేవు । చిత్రాలయంబును
బాష్పోదకములఁ బా । వనమొనర్చి

తే. గీ. కాకతీయ నృపాలుర । ఖ్యాతి దెలియ
హనుమకొండకు రమ్మంచు । నాంధ్రమాత
మనల బిల్చుచు నున్నదే । మఱకరండు
ప్రాజ్ఞమణులార నైజాము । వాసులార! 10

సీ. తెలుఁగు రాయఁడు వీర్య । బలశక్తి నిండార
రాజిల్లఁ జేసిన । రత్నగర్భ
మదికిసింగన కవి । మధురసూక్తులచేత
విగతకల్మషమైన । వీరభూమి
గోదావరీపయో । గుంఫిత దుస్తర
పరిఖాభిరామమౌ । పర్వతంబు
ఆంధ్రవీరవరాళి । మాభిరక్షితమైన
దుర్గశోభితమగు । దుర్గమంబు

తే. గీ. వితతదుస్తర కానన । వితతినడుమ
అలరుచున్నది రామగి । ర్యాఖ్యతోడ
అచటి చారిత్రములనెల్ల । నాంధ్రజనులు
వల్లదెగూలింప నైజాము । వాసులార! 11

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. ఢిల్లీనృపాలురఁ । డల్లవతాప రు
ద్రునిగాసిపోయిన । త్రోవయందు
తానిషా శ్రీరామ । దాసుఁ బంధించి
వెతలఁబెట్టినదుర్గ । వీధియందు
క్షాత్ర తేజంబులో । జైనుల రక్తంబు
నిలుపక పాఱిన । నేలయందు
ఆంధ్రభారతిని గా । వ్యారామమునఁ గవుల్
నిలిపిన పున్నెంపు । నేలయందు

తే. గీ. తెలుఁగునెత్తుటఁ దడిసిన । పొలములందు
జ్ఞాపకార్థంబు శాసనాం । కముల వ్రాసి
స్మరణచిహ్నాలు నెలకొల్ప । సాగిరండు
వలవదలనత నైజాము । వాసులార! 12

సీ. హరిభట్టకవిరాజు । పరసవాగ్ధోరణి
పొలుపొందఁజేసిన । పురవరంబు
చిత్తాపుఖానుని । చికిలికత్తి మెఱుంగు
నెత్తుటికాలువల నోం । దినపొలంబు
ఆంధ్రపక్షమాత్స్య । మైన దుర్గంబుచేఁ
బూర్వస్థితులఁగోలు । పోనినెలవు
శ్రీకృష్ణరాయలు । సేనాముఖంబున
జయముగడించిన । జన్మభూమి

తే. గీ. తెలుఁగునెత్తుటి కరుఁడు తోఁ । గలసిమెఁసి
గండసిలలోవ్వచున్న నం । గ్రామశిలము
కలదుకంబము మెట్టు । చెంగటనె దాని
వలదె తిలకింప నైజాము । వాసులార. 13

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీ

నిజాము రాష్ట్రప్రశంస

పానగల్లు

సీ. ఉదయరాజపరాక్ర మోజ్జ్వలదీప్తిచే
నమితైశ్వర్యభా వము గడించ
కల్యాణపురచళు క్యక్షోణిపాలుర
వీర్యబలంబున వృద్ధినొందె
కాకతీయ నృపాల కౌశల్య గరిమచే
నసితరభోగభా గ్యంబు జెందె
యాదవనరపాల కాదిరాజన్యుల
నేర్పుచేఁ గీర్తిచం ద్రికలనించె
తే. గీ. తుదకుఁ గాలామయంబుచే మొదటిపొల్పు
చెడిన చిహ్నాలచేతఁ గ న్పడుచునున్న
పానుగంటిచరిత్రంబు వాఙ్మయమున
వలదె నెలకొల్ప నైజాము వాసులార!

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. ఉదయసముద్ర గం • గోర్మిమాలికలపై
నాంధ్రసామ్రాజ్యము • ఊయ్యాలలూగ
సోమనాథేశ్వర • ధామసమ్ముఖమందు
నాంధ్రవిక్రమము ప • ర్యటలాడ
చిత్రచిత్రాకర • శివమందిరంబున
నాంధ్రశిల్పంబు నీ • రంధ్రమయ్యె
త్రిపురాంతక • శాసనాదికముచే
నాంధ్రచరిత్ర ప • ర్యాప్తమయ్యె
తే. గీ. మరచిపోరాని యాంధ్రసా • మ్రాజ్యవిభవ
భావగీతిక స్ఫురితగూర్చి • పాడుచున్న
పానుగల్లు పురీలక్ష్మి • పాటవినఁగ
బయనమైరండు నైజాము • వాసులార! 2
సీ. ఛిన్నభిన్నంబైన • చిత్రవిగ్రహములు
పదతాడనములకు • బాలుపడియె
ఆంధ్రశ్రీమంబులో • నాలయరాజంబు
లవనిగర్భము చేరఁ • జరుగుచుండ
చారిత్రములచాటు • శాసనాంకంబుల
పూర్వరూపముమారి • పోవుచుండ
హతశేష దివ్య శి • ల్పాలయమునయున్న
చిత్రకల్పనము న • శించుచుండ
తే. గీ. ప్రాభవంబెల్ల కాలగ • ర్భమునఁగలసె
గవులనేటికిఁగూడఁగా • వలసినన్ని
దర్శనీయప్రదేశముల్ • దరలిరండు
పానుగంటినైజాము • వాసులార! 3

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. కోనప్రాణమునందె సునితర చిత్ర శి
ల్పాకారమైన దేవాలయంబు
మొదటిపోంకము గోలు పోవుచున్నదిచిత్ర
జాలంబు పోమీళ్వ రాయలయంబు
పూర్వస్వరూపంబు పూర్తిగా వర్ణింపఁ
గడగుచున్నది దీర్ఘి కాచయంబు
పంచభూతములలోఁ బ్రాచీనరాజన్య
చరితంబు కలసిపో నరుగుచుండె
తే. గీ. పానుగంటిపురీ పూర్వ భాగ్యరేఖ
కాదగును, సోమనాధుని కరుణఁగోరి
ధాయుదైయుండెఁ జూదిబా వ్యములనైన
వలదె విడువంగ నైజాము వాసులార! 4
సీ. ప్రాకారశిలలెల్ల పర్యంతముననున్న
భూభాగమున నిండి పోవుచుండె
శాసన రాజముల్ చారిత్రకాంశముల్
కాలగర్భంబునఁ గలసిపోయె
పూర్వరాజన్యుల పుణ్యధర్మంబులు
విస్మృతవార్ధిలో వీగఁదొడగె
దేశీయనృపతుల దివ్యకీర్తి జ్యోతి
వాఙ్మయంబునగను పట్టదయ్యె
తే. గీ. జీర్ణమొందిన చిహ్నముల్ చిరతపంబుఁ
జేయుచున్నవి కృతులలోఁ జేరఁగోరు
బద్ధకంకణులై వచ్చి పానుగంటి
ప్రతిభఁగాంచుఁడి నైజాము వాసులార! 5

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. భువనగిరిదుర్గ ♦ మునకు మున్ముందుగాఁ
గడకంటిచూపుఁ ✻ గానుకనొసఁగి
ఉదయసముద్రశు ✻ ద్ధోదకంబులచేత
నాంధ్రమాతకు తర్ప ✻ ణాదులొసఁగి
శ్రీసోమనాధుని ✻ సేవించునాంధ్ర తే
జశ్ఛాయకడ నమ ♦ స్కారమిచ్చి
జీర్ణాతిజీర్ణమౌ ♦ శిథిలశివాలయ
పరిసరంబున బాష్ప ♦ వారివిడిచి

తే. గీ. నల్లగొండపురీ శైల ♦ మెల్లసంది
కానబడుమార్గమందు ♦ నల్గడలదిరిగి
దేశచారిత్రములను సా ♦ ధించుకొఱకు
వత్తురే వెంట నైజాము ✻ వాసులార! 6

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీ

నిజాము రాష్ట్ర ప్రశంస

ప్రబోధము

సీ. కడకునూరూరను గ్రంథాలయంబైన
స్థాపింపుఁడయ్య విద్యార్థులార!
ప్రతిమండలమునుండి పత్రికారాజముల్
ప్రచురింపుఁడయ్య విద్వాంసులార!
అన్ని వేళలయందు నాంధ్రజాతీయతఁ
గాపాడుఁడయ్య లోకజ్ఞులార!
దేశభాషకుఁ బేరుఁ దెచ్చుటకై భావఁ
గావింపుఁడయ్య భూకాంతులార!
తే. గీ. చీఁకిపోవుచునుండిన జీర్ణకృతుల
బాగుచేయింపఁగదరయ్య ప్రాజ్ఞులార!
మాతృభాషాస్వరూప నిర్మాణమునకు
పట్టుబట్టుఁడు నైజాము వాసులార!

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. ప్రతిబాలకుండాంధ్ర ♦ భాషలో విజ్ఞాన
సాహిత్యవిభవముల్ ♦ సంగ్రహించి
ప్రతిసాధ్వియునాంధ్ర ♦ భాషలోఁ గావ్య క
ల్పనము గావించెడి ♦ ప్రజ్ఞఁబడసి
ప్రతియువకుండాంధ్ర ♦ భాషకై సర్వసం
గత్యాగ మొనరించు ♦ కడిమినొంది
ప్రతిధనికుండాంధ్ర ♦ భాషకై సర్వస్వ
మర్పించు త్యాగర ♦ హస్య మెఱిఁగి
గీ. తే. దేశమున నల్లడల నాంధ్ర ♦ దేశకీర్తి
నమధికోత్సాహ వంతులై ♦ చాటుచుండఁ
గాంచి సంతోష మందనే ♦ కాంతమందు
నరయుచుండు నిజాము రా ♦ ష్ట్రాభిమాని. 2

సీ. ఆంధ్రులెల్లరుపత్రి ♦ కాదికంబుల వెను
దీయక వ్యాసముల్ ♦ వ్రాయు టెపుడొ
ధనవంతులెల్లరుఁ ♦ దల్లి భాషకు సేవ
సలుపగా మనసుండు ♦ నిలుచు టెపుడొ
కులకాంతలెల్లరు ♦ తెలుగు కావ్యంబులు
చిత్రచిత్రముగ ర ♦ చించు టెపుడొ
మసలిమానులు నాంధ్ర ♦ ముఖ్యులు రూత్మనే
వాదధర్మముల కొడం ♦ బడుట లెపుడొ
తే. గీ. ప్రతిగృహంబునఁ బత్రికా ♦ పఠనవాణి
కర్ణపేయంబుగా విన ♦ గలుగు టెపుడొ
యట్టి సుదినంబు కొఱకయి ♦ యనవరతము
నరయుచుండు నిజాము రా ♦ ష్ట్రాభిమాని. 3

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. వేషభాషలయందు విశ్వగేయంబైన
యాంధ్రస్వరూపమీ యలరవలయు
పాఠశాలలలోనఁ బ్రాచీనబోధన
పద్ధతులేపట్టు వడఁగవలయు
అధికారులెల్లరు నాంధ్రవాఙ్మయములో
గృహధర్మములసిగ్గ హించవలయు
పసితనంబుననుండి భాషాభిమానంబు
నిసువులెల్లరకును నేర్పవలయు
తే. గీ. ఆంధ్రజాతీయతా మహా దాశయములఁ
బ్రజలకెల్లరకును నల వఱచవలయు
ననుచు యువకులు దీక్షల నందుకొనిరి
నరయుచుండు నిజామురా ష్ట్రాభిమాని. 4

సీ. శుద్ధస్వదేశ వ స్త్రువాలితములతోడ
మందిరంబులు చెలు వందుచుండ
జాతీయమధుర భా షాప్రసంగములతో
సరస సల్లాపముల్ జరుగుచుండ
ప్రాచీన ధర్మని ర్వాహణదీక్షలతోడ
వర్ణాశ్రమంబులు వరలుచుండ
జీర్ణాంధ్రవాఙ్మయ సేవారతులతోడఁ
గావ్యజీవనములు గడచుచుండ
తే.గీ. మాతృసేవనధర్మసం బద్ధులగుచు
యువకసంఘంబు ముందున కుఱుకుచుండ
గనుల కఱవాఱఁ బ్రియముగాఁ గాంచుకొనుచు
నరయుచుండు నిజామురా ష్ట్రాభిమాని. 5

LIBRARY
Jangamwadi Math, Varanasi
Acc. No. 7944
CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. ఆంధ్రపత్రికలకు యువసోదరులెల్ల
రసికంబు వ్యాసంబు లంపుచుండ
తాళపత్రగ్రంథ తతిని గృహస్థులు
పరిశోధకుల కెల్లఁ బంపుచుండ
పండితుల్ శాసన ప్రతుల సారాంశముల్
చిత్రికీకులను జర్చించుచుండ
పౌరబృందంబెల్ల పరిశోధకులకు నా
తిథ్యంబు సలుప నేతెంచుచుండ
తే. గీ. కులసతులు నుగ్గుపాలతోఁ దెలుగుబాస
కందువుల చెంతఁ బ్రేమతోఁ గలుపుచుండ
గాంచి సంతోష మొందు భాగ్యంబుకొఱకు
నరయుచుండు నిజాము రాష్ట్రాభిమాని. 6

సీ. తెలుఁగు దేశపుఁ బొలంతులు చేతఁ దీసిన
సన్నని నూలువస్త్రములు దాల్చి
తెలుఁగు దేశంబున మొలచిన వెదురుబె
త్తంబును హస్తపద్మమున దాల్చి
తెలుఁగు దేశంపు శిల్పులు సృష్టి సల్పిన
కత్తిని మొలలోనఁ గ్రాలజేసి
తెలుఁగు దేశంపు నూనెలతోడ వెలుగొందు
దివ్వెలింటింటఁ గాంతిలఁగ జేసి
తే. గీ. తెలుఁగుబిడ్డను నేనని తెలుపుకొఱకు
నైజవేషంబుతోడఁ గన్పడుచునుండు
జానపదుల ప్రశస్తి సంస్తవ మొనర్చ
ననుమతించు నిజాము రాష్ట్రాభిమాని. 7

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. ప్రాచీనశాసన పరిశోధనమునకై
పురుషార్థ మునధార పోయువారు
ఆంధ్ర వాఙ్మయసేవకై జీవితంబును
ప్రీతాత్ములై సమర్పించువారు
మాతృసపర్యకై మహనీయదీక్షతో
కంకణంబును గేలఁ గట్టువారు
జన్మదేశమునకై సర్వసంగత్యాగ
విభవులై ముందంజ వేయువారు

తే. గీ. కార్యరంగంబునందు నిల్కడగ నిల్చి
భావగీతంబు తెలుఁగెత్తి పాడుచుండ
చూచియానందమొందుని స్తుల విభూతి
ననుమతించు నిజాము రాష్ట్రాభిమాని. 8

సీ. కాకతి సైనికాగ్రణులట్లు కత్తికి
వచ్చని నెత్తురర్పింపలేము
బమ్మెరపోతన వగిది దరిద్రదీ
క్షారతిగాలంబు గడుపలేము
తొల్లిటి యాంధ్రసాధ్వులరీతి భగ్గున
మండుగుండములలో దూకలేము
పూర్వంపువీర శైవులరీతి గండక
త్తెరలోన మెడలుంచి త్రెంపలేము

తే. గీ. చేయదగినట్టిదియు మన చేతనైన
సాధనంబుండె నాంధ్రభాషాసపర్య
దానికే ప్రాలుమాల నాంధ్రత్వమెట్టు
లబ్బునను నిజాము రాష్ట్రాభిమాని. 9

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ. ప్రతిగృహంబున వేద వాణి నిరర్గళ
ధ్వనులతోడుత విన వచ్చుచుండ
ప్రతిసోదరునినోట • భాషాభిమానంబు
ప్రకటించునుడి బయ ల్పడుచునుండ
ప్రతియువతీమణి పరదేశ ధర్మముల్
మరచియాంధ్రీత్వంబు మనుచుచుండ
ప్రతిసౌధమున నాంధ్రీ • భాషామహాదేవి
గరూమోదమున నాట్య మాడుచుండ

తే. గీ. తొల్లిటిపవిత్ర తేజంపు వెల్లిమరల
దల్లికట్టను జవదాటి తనుజులందు
పంగమించుచు నుండగాఁ • సంతసింప
నరయుచుందు నిజాము రాష్ట్రాభిమాని. ॥

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

C. M. V. Sharma
Nalgonda

అ ను బం ధ ము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీ

నిజాము రాష్ట్ర ప్రశంస

—(ఆంధ్ర నగరము)—

తే. గీ. కాకతీయనృపాలుర కాలమందు
ఆంధ్రదేశంబు నంతయు నాక్రమించి
దీప్తికరముగ నొప్పిన దీపకళిక
ప్రకృతిలో లీనమగుటఁగ నప్పటదయ్యెం

తే. గీ. రాజకోటికయి యాత్మీయ రక్తధార
లాంధ్రరాజన్యరంగస్థ లాంతరమున
లీలమై కలయంపిఁజల్లిన తెలుంగు
శాల్బలను వాని ప్రకృతిలోఁ గాసిపోయెం.

తే. గీ. ఆంధ్రకవులకు నెల్లఱ కమృతభిక్ష
దమ్యకరములతో నాంధ్ర రాజ్యలక్ష్మి
పంచిపెట్టిన కళ్యాణ భవనవాటి
నేఁడు పాళిధకులనక్కఁ గా నప్పడదయ్యె

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తే. గీ. తెలుఁగుపౌజులు తెలుగురా । తులుచరించు
పుణ్యభూమి గడించిన । పూర్వశోభ
కాలగర్భాంతరంబునఁ । గలసిపోయె
నంధకారావృతంబయ్యె । నాంధ్రనగరు.

తే. గీ. ఉభయకవిమిత్రు సుకవితా । విభవములను
చెవినిఁజేర్చి ప్రతిధ్వనిఁ । జేసినట్టి
ఆంధ్ర నగరాధి నాథు క । ళ్యాణగృహము
మారిమసఁగిన గతిమాటు । మడఁగనేల?

తే. గీ. శాంత మార్గానుసారులౌ । జైనవరుల
పుణ్యరక్తంబు పారిన । పొలములందు
వీరశైవుల విక్రమా । వ్రతచరిత్రఁ
బ్రకృతి హైనను నెలుగెత్తి । పాడదేల?

తే. గీ. దళిత వీరారిశ్రీమ । త్ప్రతాపరుద్ర
ధారుణీశ్వరుఁ గొనిచన్న । దారినిండ
అలముకొన్నవి సీలగా । థాంధకార
శోభ కనుపించదే పరి । శోధకునకు

తే. గీ. కోవిదాగ్రిణులగు మూఁడు । కోట్లమంది
యాంధ్రవీరుల ప్రతిభకు । నాలవాల
మాంధ్రనగరమె యారుపే । రైనలేక
మాటు మడుగునోకో మాతృ । మండలమున

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీ

నిజాము రాష్ట్ర ప్రశంస

సోమకులపరశురాముఁడు

దస్యుశబ్రహ్మాది । దానవుచేత
ఇల్లిపల్లిక్షేత్ర । సంగ్రామమందు
వంచకవృత్తిచే । వనియింపఁబడిన
కొదమనాయకతల । గుంటుగండంపు
జిలుగు వల్లీరణ । క్షేత్రవిహారి
శ్రీమత్ప్రతాపరా । ట్సాగ్రయాయి
సింగభూనాథుండు । చేసి శాసనము
జనకునాదేశంబు । సాధింపవలయు
మొగలాయుదుర్గంబు । ముందుజేరితిమి
చాఁజెర్లభూమికిఁ । జేరవచ్చితిమి.

వారవచ్చెడివారు । వైరిభూపతులు
కత్తికినొక్కొక్క । కండగాఁజీల్చి
పట్టుడిరక్తంబు । బానలనిండ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చౌధ్బి రానీకుఁడీ । సోమవంశజాల
పాడవుఁడీ చంపుడీ । పోనీకుఁకుఁడి
పద్మనాయకులార । పదుడునందునకు
కమ్మసోదరులార । కాల్కదేవ్రకుఁడు
తెలుఁగు సోదరులార । తిప్పకుండురము
చాలుచాలింపుఁడీ । సంగ్రామమింక

పాలింపఁబడిగి నూ । ర్వ్వరు రాచదొరలు
వెన్నిచ్చుబంటుల । వడలిపోయిందు
పునుకలు నెమురలు । పోగ్రుగావించి
నడిమికిఁ దెగగోసి । నంజుడు దీసి
వండుడీవిధ వ । క్వంబులు గాఁగ
మిగిలినరాజుల । మృగకళేబరము
లన్నింటిజీల్చిర । క్రాంబువుల్ చిలికి
కొయ్యగానుగులోఁ । గూర్చితిప్పిండు

రండుబోనంబెల్ల । రాసిగాబోసి
వండిన నంజుడు । వైపుఁడీదాన
ఏగుడీ మీరంద । రెవరికివారు
తండ్రిసింగావనీ । ధవపుణ్యమూర్తి
రాజరక్తంపుఁ ద । ర్పణమందుకొమ్మ
నినుదునిమించిన । నేల త్రోడేల్ల
కదనంబునందునా । కత్తిచే దెగిన
మూఁడ్వురు రాజుల । నూత్నరక్తంబు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీ

నిజాము రాష్ట్ర ప్రశంస

సోమకుల పరశురాముఁడు

దమ్మక్రబ్రహ్మాది / దానవుచేత
ఇల్లిపల్లిక్షేత్ర / సంగ్రామమందు
వంచకవృత్తిచే / వధియింపఁబడిన
కొదమనాయకతల / గుంటుగండంపు
జిలుగు పల్లీరణ / క్షేత్రవిహారి
శ్రీమత్ప్రతాపరా / ట్పవాగ్రయాయి
సింగభూనాథుండు / చేసె శాసనము
జనకునాదేశంబు / సాధింపవలయు
మొగలూరుదుర్గంబు / ముందు జేరితిమి
చాకెర్లభూమికిఁ / జేరవచ్చితిమి.

వారివచ్చెడివారు / వైరిభూపతులు
కత్తికినాకొట్టక / కండగాఁజీల్చి
పట్టుడిరక్తంబు / బానలనిండ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చౌద్భి రానీకుఁడీ ॥ సోమవంశజాల
షోడపుఁడీ చంపుడీ ॥ పోనీకుకుఁడి
పద్మనాయకులార ॥ పదుడుసుఁదునకు
కమ్మసోదరులార ॥ కాల్కుద్రుపుకుఁడు
తెలుఁగు సోదరులార ॥ తిప్పకుండురము
చాలుచాలింపుఁడీ ॥ సంగ్రామమింక

పొలియింపఁబడిగ నూ ॥ ర్వురు రాచవారలు
వెన్నిచ్చుబంటుల ॥ వెడలిపోనిందు
పునుకలు నెమకలు ॥ పోగుపుగావించి
నడిమికిఁ దెగగోసి ॥ సంజుడు దీసి
వంచుడీవివిధ వ ॥ క్త్రంబులు గాఁగ
మిగిలిన రాజుల ॥ మృతకళేబరము
లన్నింటిజీల్చిర ॥ క్రాంబువుల్ చిలికి
కొయ్యగానుగులలోఁ ॥ గూర్చిత్రిప్పండు

రండుబోసంబెల్ల ॥ రాసిగాబోసి
వండిన సంజుడు ॥ వైపుఁడీదాన
ఏగుడీ మీరంద ॥ రెవరికి వారు
తండ్రిసింగావనీ ॥ ధవపుణ్యమూర్తి
రాజరక్తంపుఁ ద ॥ ర్పణమందుకొమ్ము
నినుదునిమించిన ॥ నేల తోఁడేల్ల
కదనంబునందునా ॥ కత్తిచే దెగిరి
మూడ్వురు రాజుల ॥ నూత్నరక్తంబు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వేఁడివేఁడిగనుండ । వెచ్చఁగానుండఁ
బరమందునీయాత్మ । పరితృప్తినొంద
సద్భక్తితోడనం ॥ బలినిఁడనొసఁగు
రాజరక్తంపుఁద ॥ ర్పణమందికొనుము
శాకినీఢాకినీపి ॥ శాచలోకేశ
మహనంబునందున్న ॥ మన్నహా యాదిశక్తి
ఆరగించుటకుమీ ॥ రఁదరురండు—
రణబలి రాజరూ । రణబలియిద్ది
రణబలి విజయుకా ॥ రణబలియిద్ది
రణబలి పితరుఁద । ర్పణబలి యిద్ది
తృప్తినొందితె పితృ । దేవుఁడా నీవు
తృప్తియయ్యెనెమా తృ ॥ దేవతలార!

• • •

అనపోతనాథుండ ॥ నాంధ్ర భూవిభుఁడ
విజయ భార్గవరామ ॥ విఖ్యాతయశుఁడ
పిల్లలమఱ్ఱిశ్రీ ॥ బేతాళనాథ
వంశ పరంపరా ॥ భరణాయితుండ
తంత్రి! నీయాజ్ఞను । దలపైని దాల్చి
రాజరక్తము నఁట । ర్పణమిచ్చి నాఁడ
భటులాగ రారండు ॥ పయనంబుగండు
అయ్యైన వ్రోలిలో ॥ నలరారుచున్న
మైలారుదేవుని । మణిమండపమున
విజయశాసనము స్థా । పింతమురండు
రాచకొండకునుమా । ర్గంబదే మనకు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీ

నిజాము రాష్ట్ర ప్రశంస

పోతనామాత్య స్మరణము

సరళధారాళ లలితసుం దరకవిత్వ
తత్త్వమెవ్వాని సొమ్మని కాంతమంజు
కంజ మకరంద ధారాన మంజుసూక్తి
మంజరీపుంజ మెవ్వాని యంజలీవి
రాజితంబో కవిత్వవా రాశికెవని
నృపుల వాగ్వ్యాపకంబుల కింపఁదగిన
తరణియోయేని కవితావి ధంబుసర్వ
సుజనగేయంబో యట్టివి శుద్ధచేతు
మహితుబమ్మెర పోతనా మాత్యవర్యుఁ
గర్తగాఁ జేసి కొన్నిసం గతులఁదెలియఁ
గోరితిమి; సామి పోతన్న కోవిదేంద్ర
నీదు కవితామృతైక ని ర్ఝరధార
గ్రోలి సుకవులు షట్పద గుణమునొంది

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వర్ణనీయ ప్రశస్తి § ద్వజ్ఞనార్హ
విపుల రచనావిశేషులై § వెలయుచుండి
రిట్టినిర్దోషమగు ధార ♦ యిట్టిశయ్య
యిట్టియాచిత్యసంపద ♦ యిట్టిశక్తి
యిట్టి స్థిరబుద్ధి పేర్మినీ § కిచ్చిసార్థ
కత్వమందిన యాపర ♦ తత్త్వరూప
మేనుమాభాగునిది బాపు ♦ లేకవిత్వ
తరుణి చైతన్యమొందిరా ♦ ద్యుతనుఁడైన
నన్నయార్యుని హృదయంపుఁ ♦ దిన్నెపైన
గొన్ని దినములుఁ గాపుండి § కోర్కులొసఁగి
శ్రీమహాభారతోద్యమ § త్రితయపర్వ
రచనకంతరమునఁ గవి § రాజవినుత
భావమాన కవిత్వ నం ♦ పదలఁబొదలు
అల్లతిక్క నకవి తిల ♦ కాశయమునఁ
బంచమామ్నాయ సంపూర్తి ♦ వటుకునిచ్చి
ముదము దళుకొత్త డాగురు ♦ మాతలాడి
విపుల తరభావ సంధాన ♦ రములనిల్పి
రాళడిండీర శరదభ్ర § కాంతిమంత
మైనయుశమిచ్చి ముందుగా ♦ నాదరించి
పితప నవలంబనము లేక ♦ విన్నబోయి
తిరిగితిరిక్రుశించి యా § తురతనొంది
మహితనాచన సోముని § మానసంబు
నెలవుగాఁ జేసికొని కొన్ని § నెలలొ యేండ్లో
తృప్తిమైయున్న దీయమా § దిగులుమాని

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రాజ్ఞసోత్తర హరివంశ ము నరచింప
జేసి స్వేచ్ఛ గడించిన చిత్రచరిత
ఆంధ్రకవితాలతాంగి ని న్నాదరించి
ప్రోడగా వాళ్ళు కన్నెఱ్ఱ బొందుచుండ
లేఁత ప్రాయాన పరియించె నాతతాభి
జాడమే పాలు గోవన సంగమమున
సొబగును సువాలు చూపులు సుంకమొసఁగి
ఆదరించెనో చెప్పుమీ యన్నరూకు
నాఁడు కవిసార్వభౌమ శ్రీ నాథసుకవి
నీకుఁ జుట్టము మిత్రుఁడై నెఱయునప్పు
కవితలో నిర్వురును వన్నె గాంచినపుడు
బుద్ధిబలమెల్లఁ గవితలోఁ బోసఁగ జేసి
మించి నపుడాంధ్ర కవితతా మిన్నుమున్నఁ
దెలియకయ గర్వ మతితోడఁ దిరిగెనందు
విద్దియాథార్థ్యమా తెల్పు మీబుధేంద్ర.

పసరుబట్టిన చివురు జొంపములతోడ
విఱియబూచిన మోదుగు తరులతోడ
తలిరు లీనిన వనవృక్ష తతులతోడ
వహజ సౌందర్య భావనో చరముగాఁగఁ
తెలుగు నడవులలోఁ బడఁ జిన్ననాఁడు
పసులఁగాచెడు వేళ — జా పరులు దనియ
మింటి పైఁగాలు మబ్బులు మెఱయుచుండ
మంద సురభిళ వాయువుల్ మలయుచుండ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఎండయును జీకటియునునీ । కొండగాయ
ప్రకృతిచిత్రవిభూషణ ప్రభలతోడ
మించుతరి వానపాటపాట । మంచుగురియ
నిచటికేగితి వంతలో । నెవని చెలిమి
యింతదక్షుని జేసెని ♦ న్నెఱుఁగ జెపుమ
జనములను మోహన కళావి । చారమందు
బాదుకొల్పుచుఁ దన్వయా । వస్థఁదూర్చి
యంతలో నవ్వఁగాఁ జేసి ♦ యంతలోన
తుష్టహృదయులఁ జేయుని ♦ న్స్తులకవిత్వ
పటిమనీ కేదయామయు । పరమకృపను
సంభవంబయ్యె! నీయంత । సజ్జనుండు
పండితుఁడు నన్యసుతివిర । క్తుండునుభయ
కావ్యనిర్మాణ చాతురీ । కలితమూర్తి
భక్తిరసజీవ సంధాన । భావశాలి
వేఱొకఁడందు రాంధ్ర స్పృ । ధ్వశాలమున
అట్టినీవును నిరుపేద । వగుచుహీన
దశకులోనై కుటుంబ బం । ధంబుచేత
నొచ్చిపాలక వృత్తికి । జొచ్చి జీర్ణ
మలినవల్కలధారివై ♦ మలయునపుడు
యావనాశాన్న భోక్తవై । యలరునపుడు
క్షామ బాధించే లేమి ♦ ప్రామినపుడు
యెంతసంతాప మొందితో । యెంతధైర్య
మొందితో యెంత గవిభక్తి । నొందితో మ
తెంతమారుపు నొందితో ♦ యెరుగ వశమె

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అంతయిక్కట్టు ఒలిమిస ❖ నంతకంటెఁ
దెంపుఁగా బేల తనము బా ♦ ధించుచున్న
మనసు స్థిరము తొలంగిన ❖ మహిత ధార
యూచితి ప్రశస్తి పాకంబు ❖ నరుఁగనీక
యెట్లొరచియించితివొ కావ్య ♦ మీవునీదు
జీవితమె చిత్ర మందువి ❖ చిత్రమాను
నీదుసాహస విస్ఫూర్తి ❖ నిన్నుజూచి
పరసశ్రీనాథ కవిరాజ ❖ సార్వభౌముఁ
డాచరించెను హాస్యంబు ❖ లతసిగూర్చి
నీవుపల్కినపల్కులు ♦ నేటిదనుక
విరివి శరదిందు చంద్రికల్ ❖ వెలయువేళ
భాస్కరుని శ్వేత కిరణముల్ ♦ వరగువేళ
సంజ కెంజాయదెసల వి ♦ స్తరిలువేళ
అనుపమాన ప్రమోదాప్తి ♦ గడరువేళ
చెప్పుకొందురు పండితుల్ ❖ చిన్నవారు
పెద్దవారును నీరూపు ♦ ముద్దులొల్క
కవన నిపుణత వారి హృ ♦ త్కంజములను
బ్రిలిఫలింపఁగ నొందుసం ♦ బరము నాన
వెట్టరానిది యందరు ♦ వివిధగతుల
భాగవతమీవు సంపూర్తి ♦ పఱచియుంటి
వందురది యేల జీర్ణంబు ❖ నందెదాని
నొరుఁగఁ బూరింపనేల నీ ❖ సూక్తులధిక
రసనిధానంబులై మనో ♦ రంజకముగ
శాబ్దికప్రియ దంబుగా ❖ ఛందములకు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మేరమీరక లోఁబడి మెలఁగుచుండు
నంచు రెండవౌ యట్టినీ యలఘుకవిత
అప్పకవి గౌరంబుతో నరయుడయ్యె
యతులు కొన్నింటి దోషసంగతము లయ్యె
ధారయటనటు మిగులఁ భేదంబు నూపె
ఇద్దిసీలోప మనుచు మేమేని బ్రహ్మ
యేని వచియింప లేరు మ న్నెవరొ నీదు
భాగవతజీర్ణ దశఁ జూచి భావగనిన
దుర్దశకుఁ గుంది సత్కవి ధూర్వహులను
ముందు బేరేవి వాళన ముందివట్టి
భాగములఁ బూరి చేయింపఁ బాదుకొనిన
దోషములె నీదు పైఁబడె దొలుతినంచు
కూచిమంచి కులుండును గోవిదుండు
తిమ్మకవిరాజు పల్కిని జమ్ముఁగాఁగ
దలచితిమి నీదు భావంబు దెలుపవేమి
ఇద్దిసత్యంబు కాకయొం డేఁబదులు
చెప్పఁగారాదె! రోదసి చెప్పునట్టి
తావకీనోక్తి పుంజముల్ తాగ్రహించి
బదులు పలుకకయున్నదే! భక్తులకును
బండితులకును కవులకు బాలురకును
ప్రియముగానున్న నీవుచె ప్పినపురాణ
గౌరవంబునగాఁదె వి ద్యారవజ్ఞు
లెల్లనీవానమందు భ క్త్యుల్లసితము
గాఁగ స్మారక చిహ్నంబుఁ గట్టనుంట

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నీదుసూక్తికి మూలంబులౌ గాదె ప్రాజ్ఞు
లైనయజ్ఞాను లైననీ • యాంధ్రకృతిని
గాంచియొందిన విద్యయర్థ ఽ కలిమికెద్ది
ప్రతి కృతిరౌనర్పి ఋణముఁదీ ఽ ర్పంగవచ్చు
ఘనస్సుగుణ గణ్యపోతన ఽ కవివరేణ్య
తావకయశంబు నిఁకఁ బెఁగాఁ ఽ దలఁచుచున్న
వారియత్నంబు లోగినెఱ ఽ వేఱుగాక
నీదుయశమన్ని దిక్కుల ఽ నిండుగాక
నీపురాణంబు తిరముగా ఽ నిల్చుగాక
నీదుకారుణ్యమాంధ్ర హృ ఽ న్నిరజముల
వెలయుచుండును గాతనీ ఽ లలితభావ
భాసురాశీర్వచస్సులీ • భారతీయ
వృద్ధికచ్ఛేద్యమగు సాయ • మిచ్చుఁగాక
నీకృతుల్ సర్వదిక్కుల ఽ నెఱయుఁగాక

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీ

నిజాము రాష్ట్రప్రశంస

భావగీతము

వాఁడి వాఁడని యడవి పూవుల
వీఁడవాలని తేఁటి కొదమలు
పాడుపాటలు కవితగోవల
బదిల పఱుపవె చెల్లెలా!
తెలుఁగుశూరుల నెత్తురేరులు
కలియఁ బాఱిన యాంధ్రనగరపు
విలయగీతిక శబ్దములలో
నిలుపవేమే చెల్లెలా!
కఱడుగట్టిన తెలుగు నెత్తుటి
వరదలందున నీదులాడెడి
తెలుఁగుబాస పోలంతి మొగమునఁ
దిలకముంపవె చెల్లెలా!
చెఱగిపోయిన యాంధ్ర శిల్పము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మఱచిపోయిన తెలుఁగు బీరము
తఱచితఱచి గ్రహించి వెల్లడి
పరుపవేమి చెల్లెలా!
జోలపాటలఁ బాడి యాంధ్రుల
మేలుఁకొలిపెడి నీలగిరిలో
తేఁకగ నొక భావగీతిక
మేళవింపవె చెల్లెలా!

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నిజాము రాష్ట్ర ప్రశంస

నెయ్యమా!

నాకబలిగా మాతృభూమికిఁ
గాకనెత్తుటి చాలుఁ బోసిన
కాకతీయుల పూతచరితము
నేకరింపుము నెయ్యమా!

మాయురే భాగ్యమున మటు
మాయమై పోనున్న చట్టపు
జాయిశొర పత్రి దీయుచరితా
దాయమేయగు నెయ్యమా!

తొల్లి కబ్బము లెన్నియో మన
పల్లియలలో దాగియున్నవి
అల్లదేయని చాటుటకు ని
ల్లిల్లు దిరుగుము నెయ్యమా!

• • •

ఉ. కాకతి రాజ్యవైభవ వికాసము సర్వము శూన్యమయ్యె భా
వాకలితంబులయ్యె భవదంచిత భోగసమృద్ధులెల్ల నీ
ప్రాకట భోగభాగ్య పరిపాటిదలంచిన నాంధ్ర రాజ్యల
క్ష్మీ! కఠినాత్మకుంయినఁ జింతిలి నీరయి పోకయుండునే,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

విషయవివరణము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నిజాము రాష్ట్ర ప్రశంస

విషయ వివరణము

అనపోతనాయకుఁడు:— (క్రీ. శ. 1341-1386.) ఇతఁడు వెలమవీరుఁడు. రేచెర్లగోత్రుఁడు కాకతీయసామ్రాజ్యము నస్తమించిన పిమ్మట నిజామురాష్ట్రములోని యాంధ్రదేశమంతయును హస్తగతము గావించుకొని మహమ్మదీయరాజన్యులఁ బారదోలి పరాక్రమము వెలయించిన జెగజెట్టి. రాచకొండ రాజధాని. రాచకొండ నల్లగొండ మండలములో నారాయణపురము సంస్థానమునకు ౨ మైళ్లదూరములోను హైదరాబాదునకుఁ దూర్పుగా 3౨ మైళ్ళదూరమునను భువనగిరికి దక్షిణముగ 30 మైళ్ళదూరమున నున్నది. ఇట అనపోతనాయని శాసనములు పెక్కులుగలవు. శైలముచుట్టు నొక గొప్ప ప్రాకారముగలదు. శైలముపై నాలుగుబలమైనరాతి గోడలుగలవు దీనికి పట్టిన నిజా ఖై ఫురంగండిగోతి ద్వారా ఏనుగుల ద్వారా యను నాలుగు ద్వారములుగలవు. ద్వారముల చెంతగండశిలలపయి కాలభైరవుడు కపాలభైరవుడు ప్రతిగండభైరవుడు వీరభద్రుఁడు ఆంజనేయుడు, లోనగు క్షుద్రదేవతావిగ్రహములు చెక్కఁబడియున్నవి. క్రింద అనపోతనాయని బిరుదములు లిఖింపఁబడియున్నవి. ఇతని పరిపాలనములో ఓరుగల్లు, భువనగిరి, సింగపురము, రాచకొండ లోనగుదుర్గములుండెను. తన పేరితో అనపోతసముద్రమను నొక గొప్పతటాకము రాచకొండచెంత వేయించెను. అనపోతనాయకుని పరాక్రమవ్యక్తమగు సోమకుల పరశురాముల బిరుదమును గూర్చి యొక చిత్రమగు కథగలదు. అనపోతనాయకునితండ్రి సింగమ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నాయుఁడు. ఇతఁడు ప్రతాపరుద్ర చక్రవర్తి వద్ద సేనానాయకుఁడుగనుండి యాంధ్రసామ్రాజ్య పతనానంతరము రాచకొండలో స్వతంత్రుఁడుగ రాజ్యమును నెలకొల్పి మిగుల మెలకువతోఁ బాలింపఁసాగెను.

జల్లిపల్లి దుర్గమును బరిపాలించు రాచవారు, ప్రస్తుత సింగమనాయకుని బావమఱఁదియగు చింతలపల్లి సింగమనాయకుని బంధించి చెఱయందుంచిరి. బావమఱఁదిని విడిపించుటకై సింగమనాయకుఁడు జల్లిపల్లి ముట్టడించెను. రేచెర్ల సింగమనాయుని ధాటి కోర్వలేక కోటలోని రాచవారు వెఱచి సంధిమిషతో మాయలమారియగు తిమ్మశౌ బ్రాహ్మణుని రాయబారము పంపగా నాతఁడు మోసగించి బాకుతో సింగమనాయుని యేమఱినపుడు పొడిచి పాఱిపోయెను. సింగమనాయఁడా పోటుతో సొమ్మసిల్లిపడి తన తనయులగు అనపోతనాయకుని మాదానాయకుని బిల్చి తన్ను బొడిపించిన జల్లిపల్లి రాచవారి రక్తములోఁ బితృతర్పణాదులు గావింపుమని పల్కి ప్రాణము లువిడచెను.

తండ్రియాజ్ఞ తలఁదాల్చి అనపోతనాయకుఁడు సోదరుఁడగు మాదానాయకుని వెంటఁగొని యపరిమితమగు సైన్యముతో బయలువెడలి మొగలూరుచెంతనున్న చెంజర్లప్రాంతమున రాచవారితో ఘోరయుద్ధము జేసి వారల నందర నుఱుమాడి రక్తముతోఁ దండ్రియగు సింగమనాయకునకుఁ దర్పణాదులొసంగి కృతార్థుఁడు సిద్ధసంకల్పుఁడు నయ్యెను. నాటినుండి అనపోతనాయకుఁడు సోమకుల పరశురామ బిరుదము వహించి సుప్రసిద్ధుఁడయ్యెను. ఈవీరవర్యుఁడు విజయయాత్రలు పెక్కులు గావించినట్లును తెలుంగుదేశము తానే పరిపాలించినట్లును, అయినవోలు మైలారు దేవాలయ శాసనము వలనఁ దెలియవచ్చును. అనపోతనాయకునితోఁబాటు సోమవంశీయులగు రాచవారిఁ దెగటార్చునపుడు కార్యభారము వహించినవాఁడగుటచే నతని సహోదరుఁడగు మాదానాయకుఁడు సైతము సోమకుల పరశురామ బిరుదము వహించెను. అనపోతనాయఁడు మహమ్మదీయ రాజ్యమున కరికట్టుటయే గాక పెక్కుధర్మములు గావించియు శ్రీశైలము చెంత కృష్ణానదికి మెట్లు గట్టించి పెక్కుమారులు తులాభారము తూఁగిన మహాత్యాగి.

అయినవోలు:— ఇదియొక పుణ్యక్షేత్రము. ఒరంగల్లునకు దక్షిణమునఁ బదిమైళ్ళదూరములో నున్నది. గ్రామమునకు దూరముగ నొక గొప్ప

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దేవాలయము గలదు. ఇందు మైలారుదేవుడు కలడు. ఈదేవతావిగ్రహము వీర్యసాహసాదికములు సాటు యుద్ధభటునిబోలి మిగుల భయంకరముగానుండును. ఓరుగల్లులో నున్న శిలాద్వారములవంటి శిల్పచిత్రములు గల ద్వారములు ఈ దేవాలయమున నాలుగుకలవు. దీనిచే నీదేవాలయము కాకతీయ సామ్రాజ్యకాలమునాటిదని తలంపునకు వచ్చును. క్రీడాభిరామములో నీదేవాలయమును గూర్చిన ప్రశంస గలదు. ఏకశిలా పురాధీశ్వరులకు మైలారుదేవుడు కులదైవము. అనపోత నాయకుని దానశాసనములో "మైలారుదేవః కులదేవతా సా రాజ్ఞాం పతామేకశిలానగర్యాం" అని లిఖించికొనియున్నాడు. ధర్మరత్నాకరము డను మైలారుదేవుడొక గ్రంథకర్తయై యుండును. కన్నడమున శివావతారమని వ్యవహరించుచున్నారు.

రామగిరి:— కరీంనగరము జిల్లాలో పెద్దపల్లి సంస్థానమునకు గొంచెము దూరముగనున్న గొప్పదుర్గము. ప్రకృతమీదుర్గము చుట్టును అరణ్యము బలసి యుండుటచే దుర్గమముగ నున్నయది. చరిత్రగ్రంథములయందు దీనినే రామగిరియనియే వ్యవహరింపబడియున్నది. యీ రామగిరిని రాజధానిగాఁ జేసికొని గోదావరికి దక్షిణమువనున్న సబ్బినాటి రాష్ట్రభాగమంతయును ముప్పరాజు పరిపాలించెను. ఇతనికే ముప్పిడిరాజను నామాంతరము గలదు. ఇతనితండ్రి తెలుగురాజు. మంత్రి వెలిగందల కందనమంత్రి, మడికిసింగన యీ కందమంత్రికి జ్ఞానవాసిష్ఠ రామాయణము సకలనీతి సమ్మతము అను గ్రంథము లంకితము గావించియున్నాడు. రామగిరి 'పరమపావన మయినదని సింగకవి చెప్పియున్నాఁడు.

ఉదయరాజు:— కందూరు పాలించినచోడులలో రుద్రదేవుని కాలములో యుదయరాజు కలడు, నల్లగొండకు సమీపమునగల పానుగల్లులో 'ఉదయసముద్రము' త్రవ్వించిన యుదయరాజొకడు కలడు పూర్వశాసనములలోఁ గూడ పానుగంటిలో నీయుదయరాజు నామము గానవగును. ఈయన రావాఁడో యింతవఱకు నిర్ణీతుఁడు కాలేదు.

ఏకవీరాదేవి:— కాకతీయ రుద్రమదేవికి ఇష్టదేవత. ఈయమ ఆలయము మొగిలిచర్లలో కలదు. ఈ మొగిలిచర్ల వరంగల్లునకు నాలుగుమైళ్ల

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దూరములోనున్నది. తనపుత్రుఁగు నుమ్మడమ్మకు సంతానప్రాప్తి కలుగుటకై రుద్రమదేవి మహారాజ్ఞి యామెను సేవింపనేగినట్లు స్థానిక చరిత్రములలోఁ గానఁబడుచున్నది. ఇట్టిదేవాలయములఁ గాకతీయులచే నిర్మింపబడిన ఏకవీరాదేవి పేరు. రాజ్యముతో బాటు దేవళము నంతరించినది.

ఓరుగల్లు:— ఇది ఆంధ్రసామ్రాజ్యమునకు రాజధాని. దీనికి ఏకశిలానగరమనియు, ఆంధ్రనగరమనియు ఒరంగల్లనియు నామాంతరములు కలవు. గణపతిదేవుని కాలములో హనుమకొండనుండి రాజధాని నిచటకు మార్పబడియుండును. కొండలవరుసవంటి మట్టికోటయు, జీవనదివంటి యగడ్తయుఁగలిగి దృఢతరముగానున్న యాస్థల దుర్గము దర్శనీయములగు నాంధ్రరాజ్యములో ముందుగ చెన్నదగినది. ఇందు శంభునిదేవాలయము ప్రతాపరుద్రుని నగరు, అపూర్వశిల్పములచే నలరారుచున్న శిలాద్వారబంధములు దర్శనీయములు. తొమ్మిదిలక్షలమంది యాంధ్రసైనికులీరాజధాని నగరమును గాపాడుచుండువారు. ఇచట భైరవాలయము - చండీశ్వరదేవాలయము బౌద్ధమందిరము వీరభద్రాలయము కేశవాలయము స్వయంభూ దేవాలయము సుప్రసిద్ధములైనవి. ఘటికాయంత్రములు, పూటకూలియిండ్లు క్రీడామందిరములు, మైలారుభటుల సాహసకృత్యములు, యాంధ్రవీరుల యట్టహాసములు నిబిడీకృతమై కవులకు గాయకులకు సేనాయకుల కునికిపట్టుగానుండి యపూర్వవైభవములతో నించుమించుగ రెండువందల సంవత్సరములు చరిత్రరంగము నలంకరించిన యీవీరభూమి మాతృసేవా పరాయణుఁడగు నాంధ్రునకు దర్శనీయక్షేత్రరాజము.

ఓరుగల్లునగరము అఖండమగు నొకశిలను బొడ్డురాతిగా నేర్పరచి కట్టిరి. ఈశిల కొలఁది పాటి కొండవలెనుండును. దీనిమీఁద నొకబురుజు ఒకదేవాలయము గలదు. శిలనుబట్టి నగరమునకు ఏకశిలానగరమని పేరుబెట్టియుండును. రాజమందిరములు పూర్వపుబావులు రాతితోట్లు వేంకటేశ్వరాలయములోని చిత్రస్తంభము శంభునిగుడిలోని నందులు రాతికోట. రాతికోట బురుజులు ఆంధ్రరాజ్య విభవమునకు దృష్టాంతములుగానున్నవి. ఓరుగల్లులోని రాజమందిరము నిపుడు "ఖుషీమహాలు" అని

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వ్యవహరించుచున్నారు. కోటలోనున్న ఆలయములకు విగ్రహములకు శిల్పములకు మేరలేదు. నగరముచుట్టు చెక్కుచెదరని రాతికోట కలదు. దానిచుట్టు పరిఘయును ఆవల మిగుల విశాలము దృఢతరమగు మట్టికోటయును గలదు. దీనిచుట్టు అగడ్త గలదు. దీని మధ్యభాగమే యేకశిలానగరము. మూడుక్రోసులు చతురముగ నుండవచ్చును. నగరముచుట్టు రెండుక్రోసులదూరమున పుట్టకోటయును గలదు. ఈకోట యాభాగమున పెక్కులు చెరువులు నిర్మింపబడెను. దీనికి నాలుగుక్రోసుల దూరమున చుట్టును కంచెకోటగలదు. లోనినగరము పల్లెలు పట్టణములు గ్రామములు శిబిరములు గలసి రమారమి రెండామడ వైశాల్యముండును. ఈనగరముచరిత్రకాలమున మనుజులు నడుమఖాళీలేనంత సమృద్ధముగా నున్నటుల క్రీడాభిరామమున జెప్పబడెను. దీని నేయాంధ్రనగరమని వ్యవహరింతురు.

కంభముమెట్టు:— ఇదియొక చారిత్రస్థలము. కాకతీయ సామ్రాజ్యకాలములో నిచట రాజప్రతినిధియుండెను. పిమ్మట నీదుర్గము పద్మనాయకులు రెడ్డివీరులు పరిపాలించిరి. చిత్తాప్ఖాను అను సామంతరాజుగల సీతాపతి కొంతకాల మీదుర్గమును పరిపాలించెను. "ప్రథమదిక్కునొడ్డిపాత్రసామంతుల ఘట్టించి కంబముమెట్టునగొనిరయ" అను తపతీసంవరణోపాఖ్యానములోని పద్యభాగముచే వొడ్డెరాజులగు పాత్రులు కొంతకాలము పరిపాలించిరని తెలియును. శ్రీకృష్ణదేవరాయలు దిగ్విజయయాత్రకువచ్చి వెల్లకొండ జల్లెపల్లి అనంతగిరి ముట్టడించినపుడీ కంబముమెట్టును గూడ లోబరచికొనెను. ఈయంశము నుక్కిలియందు "కంబముమెట్టు గట్టున గడిల్చె' యనుటచే స్పష్టమయినది. ఆంధ్రకవులలో చెన్నదగినవాడు హరిభట్టుడీ గ్రామనివాసి. ఆంధ్రవీరులు నిర్మించిన దృఢతరమగు దుర్గమిచటి శైలముపై గలదు. ప్రాచీనకాలపు సంగ్రామధర్మములు సైనిక పరిస్థితులు దుర్గనిర్మాణకళ్కై పరిశీలింప దలంతుమేని చెక్కుచెదరక సురక్షితముగనున్న యీదుర్గము సందర్శించవలయును. ఖిల్లాబావియను నొకచక్కని బావికలదు. దానిపయిగల భవనము సోపాన నిర్మాణవిధము దర్శనీయము. సింహద్వారము శతఘ్నులనుంచు చోటులు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సన్నివేశ స్థలములు మందుకొట్టులు నేటికి సురక్షితముగనున్నవి. ఇట్టి ఔన్నత్య చరిత్రాంశములు పరిశీలింపవలసియున్నవి. ఇది బెజవాడ కాజా పేటల దూరములో నైజాము ఇనుపదారి ప్రక్క నొక స్టేషనుగా నున్నది.

కంచర్ల గోపన:— ఈతనినే రామదాసని యశేషజనము వ్యవహరింతురు. ఆంధ్రులలో రామదాసు దివ్యనామము వినుంగనివారుండరు. ఈభక్తుని నివాసస్థలము కంబముమెట్టు చెంతనున్న నేలకొండపల్లి, ఆగ్రామవాసులు రామదాసుగారి గృహస్థలమును నేటికిఁ జూపుచున్నారు. కంచర్లగోపన కబీరువలన శ్రీరామ మంత్రోపదేశమునొంది రామభక్తుఁడై తన మేనమామలగు అక్కన్నమాదన్నల సహాయమువలన భద్రాద్రి ప్రాంతములకు తహసీలుదారుగా నియోగింపఁబడి ప్రభుద్రవ్యము నంతయు భద్రాచలములో శ్రీరామాలయమును పునర్నిర్మాణము చేయుటకు దేవునకు భోగాదికములకు వృత్తిస్వాస్థ్యముల నేర్పఱచుటకు భూషణాదికములకు విరివిగా నుపయోగించెను. అప్పటి క్రీ. శ. 1658-1687 నవాబగు సుల్తాను అబూహసన్ కుతుబుషా యను నామాంతరముగల తానీషా రామదాసు ద్రవ్యము హరించినందులకు గోలకొండలోని బంధనమున నుంచెను. ఈభక్తునిపయి ననుగ్రహించి రామలక్ష్మణులు మనుష్యవేషధారులై వైకుంఠమునుండి వచ్చి తానీషాకు రామదాసీయవలసిన ద్రవ్యము చెల్లించి యదృశ్యులైరి. పిమ్మట రామదాసు కొలదికాలము భద్రాద్రిలోనుండి యశేషధర్మము లాచరించి బొందితో వైకుంఠమునకేగెను. రామదాసుని చరిత్రమంతయు అళవాసింగరయ్యను కవి యక్షగానముగా గావించెను. రామభక్తుఁడగుటచే గోపన్నకు రామదాసను పేరువచ్చెను. భద్రాద్రిరామ శతకము దాశరథిశతకము నీతఁడె రచించెనని చెప్పుదురు. భక్తిరసోద్బోధక శతకములలో దీనిమించినది వేరొండు లేదు.

కల్యాణపురము:— ఇది చాళుక్యరాజుల రాజధాని, ఆకాలమున నపూర్వ వైభవోపేతముగనుండి క్రమముగా చాళుక్యరాజ్యముతోఁ బాటినగరముగూడఁ బూర్వశోభఁ గోలుపోయెను. దీనిని కటకమన్న వ్యవహరింతురు. హనుమకొండ శాసనములో "కటకన్నకటస్థాయినీ" అనునదీ కల్యాణపురమును గూర్చియే, బిజ్జలుఁడను రాజీనగరమును

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పాలించుతఱి (మండంగి) బసవేశ్వరుఁడు వీరశైవమత ప్రచారము మిగుల తీవ్రముగాఁ గావించెను. బసవేశ్వరుని కాలముననే చాళుక్యకీనగరము పాడుపడెను. వివరములు చూడఁదలంచిన మేము వ్రాసిన ఆంధ్రమంత్రుల చరిత్రము పఠింపవచ్చును.

కామయసేనాని:— ఇతఁడు రేచెర్ల గోత్రీయుఁడు. కాకతీయ ప్రోలరాజు వద్ద సేనానాయకుఁడుగానుండి మంత్రకూటమును బరిపాలించు గుండరాజును జంపివైచెను. శాసనాంతరములలో గుండమరాజును ప్రోలరాజు చంపినట్లున్నను కామయసేనాని చంపినదే నిశ్చయము. ఈకుమారుడు రుద్రదేవుని కాలమునఁ బ్రసిద్ధికెక్కియుండెను. ఇతనికుమారుడు కాటయసేనాని కాటిరెడ్డియనికూడ వ్యవహరింతురు. ఈతఁడు శూరుఁడు.

కాళేశ్వరము:— ఇదియొక గొప్ప శివక్షేత్రము. ఇట కాళేశ్వరుఁడను శివుఁడు కలఁడు. ఆ దేవునివలన నీక్షేత్రమునకుఁ గాళేశ్వరమను నామము వచ్చెను. ఇది గోదావరీతీరమున మంథెనకు సమీపమున నున్నది. ఆంధ్రదేశమునకు త్రిలింగదేశమను నామము, దాక్షారామము శ్రీశైలము కాళేశ్వరములోని లింగములవలననే వచ్చినది. కొందఱు కాళేశ్వరమును తిరుపతిచెంతఁగల కాళహస్తియని భ్రాంతిపడుచున్నారు. కాకతీయరాజ్యకాలమున నీకాళేశ్వరము మిగుల ఖ్యాతివహించెను. ఈయుత్తమక్షేత్రమునకుఁ బ్రత్యేకించి స్థలమాహాత్మ్యము కలదు. ప్రోలరాజు కాలమున సర్వశాస్త్రవేత్తయగు రామారణ్య శ్రీపాదులవారు కాళేశ్వరమున నివసించుచుండువారు. బ్రహ్మాండపురాణము, ప్రతాపరుద్రీయము అప్పకవీయము లోనగు గ్రంథములలో కాళేశ్వరము త్రిలింగములలో నొకటియని నిర్వచింపబడినది. ఈక్షేత్రమాహాత్మ్యము త్రిలింగదేశ వైశాల్యము గమనింపక కాళేశ్వరము కాదు కాళహస్తి యాదవలింగమని కొందఱు వివదించియున్నారు. కాళేశ్వరమునకు కాళహస్తికెట్టి సంబంధము లేదు. కాళహస్తి త్రిలింగములలో నొకటియని చెప్పుకొందుమేని యాంధ్రదేశ వైశాల్యము తగ్గుటయేగాక తెలుఁగుదేశములో సగముభాగము అనగా నిజాంరాష్ట్రములోని తెలుఁగుదేశము బ్రిటిషురాజ్యములోని పశ్చిమాంధ్రములోని తెలుగుజిల్లాలు త్రిలింగములనుండి తొలగిపోవలసి వచ్చును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాళేశ్వరము పూర్వము మహావైభవము నొందిన శివక్షేత్రము. క్షేత్రమాహాత్మ్యము దర్శించినచో దీనియున్నతి గోచరింపగలదు.

కాసెసర్వప్ప:— క్రీ. శ. 1350—1400. ఇతడు ప్రతాపచరిత్రమను నామాంతరముగల సిద్ధేశ్వరచరిత్రము ద్విపదకావ్యముగా రచించియున్నాడు. దీని సోమదేవరాజీయమను పేరుతో కూచిమంచి జగ్గకవి పద్యకావ్యము వ్రాసియున్నాడు. ఇందు కాకతీయ సామ్రాజ్య విస్తృతియు గణపతిదేవుడు ప్రతాపరుద్రుడు లోనగు రాజులచరిత్రము విశదముగ వర్ణింపబడుటయే గాక ఓరుగల్లుకోట కట్టినవిధము చిక్కసోమయాజి రాజ్యచ్యుతుడైన సుమసిద్ధిని రాజునుజేయుటకై గణపతిదేవుని కడ్డకువచ్చి భారతము వినిపించిన విధము జైనులను అద్వైతులు వీరశైవులు రూపుమాపినవిధము ఈగ్రంథమున విశదముగా వర్ణింపబడియున్నది. ఇందు చరిత్రాంశములు విశేషముగా గలవు. ఇంతవఱకీగ్రంథము ముద్రితము కాలేదు. గ్రంథకర్త నియోగిబ్రాహ్మణుడు. కాకతీయ సామ్రాజ్య చరిత్రము దెలిసికొన గోరువారికి గ్రంథ మెంతయో సహాయకారి.

కొండపర్తి:— ఇది ఒరంగల్లునకు నాలుగైదు కోసుల దూరమున నున్నది. గణపతిదేవుని సేనానాయకుడగు చాందసేనాని యిట చాందసముద్రమను గొప్పతటాకము నిర్మించి గొప్పదేవాలయములను కట్టించి శిఖరములపయి బంగారు కలశముల నెలకొల్పి ప్రతిష్ఠగావించి దానములుచేసి శాసనములు వ్రాయించెను. కాలవశమున మనోహరశిల్పములతో నలరారుచున్న దేవళములు చెడిపోయినవి. ఒరంగల్లులో నున్న యొకానొక దేవాలయములలోని మండపస్తంభములు నిలుపబడియున్నవి. పెక్కుచోటుల కిందటి స్తంభములు గొనిపోబడుటచే చాందసేనానిగావించిన త్యాగము గనుగొనుట దుస్తరముగనున్నది. జీర్ణాలయములు మాత్రమిపుడు మిగిలియున్నవి. చెఱువులో గొన్ని వీరవిగ్రహములు కలవు. వానియాకృతులు మనోహరముగనున్నవి. కోటమధ్య త్రికూటాలయము కలదు. అది కాటయ చమూపతిచే ప్రతిష్ఠింపబడినది. అందలిశిల్పము చూడదగియున్నది. ఆలయము పాడుబడినది. కోటగోడలలో నొకరరాలయము పూడ్చివేసిరి. వేఱొకయాలయము చెఱువుకట్టులో బూడ్చిరి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఈఘోరతర కృత్యములు హృదయదారణకరములు. ఓరుగల్లునుండి కొండపర్తికి పోవు త్రోవలో నొకచిన్న కొండగలదు. దానిగుహలో నొకగొప్ప శివలింగము కలదు. చీకటివంటి నల్లనిరంగుతో మెరుగులు గ్రక్కుచున్న యీ లింగము దర్శనీయము. లింగమునకెదురుగ కోపముతో హస్తమునెత్తి నిలచినటులున్న యొక యాంజనేయ విగ్రహము కలదు. ఇవి యేకాలపు రాజులనాటివో తెలియరాదు.

కొలనుపాక:— దీనిని దక్షిణకాశియని యచటివారు వ్యవహరింతురు. ఒకానొక కవి "కొలనుపాక వీరనారాయణ శతకంద" యను మకుటముతో నొక శతక మీయూరి స్వామినిగూర్చి వ్రాసియున్నాడు. ఇచటగల దేవాలయములు జయస్తంభము లసంఖ్యాకములు. గ్రామముచుట్టు చాలదూరమువరకు శాసనములు చరిత్రచిహ్నములు మనోహరశిల్పములు గానవచ్చుచున్నవి. ఒకానొక కాలమున నీపురము కల్యాణపురచాళుక్యులకు రాజధానిగా నుండుటుల వీరనారాయణస్వామి దేవాలయములోని శాసనములవలన దెలియును. సోమనాథాలయము మిక్కిలిగొప్పది యిచటగలదు. ఈయాలయమునం దాళుక్యులయొక్క కాకతీయులయొక్క శాసనములు కలవు. ఆలయనిర్మాణము గూడచాలరమణీయమయినది. ద్వారబంధములుగ గోడలోని శిలలుగ పెక్కుశాసనములు కూర్పబడియున్నవి. కృష్ణశిలకుడ్యప్రమాణ స్తంభరూపయిన చాళుక్యబిరుదములు ధర్మములు చిత్రింపబడియున్నవి. వీరనారాయణాలయములో గర్భభాగమున దేవనాగరిలిపిలో నొకశాసనముగలదు. ఇటనొక జైనాలయముగలదు. విగ్రహశిల యాకుపచ్చని రాతిపయిం గడుమనోహరముగా మలచబడియున్నది. జీర్ణమయిన యీజైనాలయమును జైనులిరువురు బాగుచేయించి మిగులశ్రద్ధాభక్తులతోం బూజించుచున్నారు. గ్రామములో నొక్కొక్క బాటకొక్కొక్క దేవాలయమువంతున పెక్కు శివాలయములుగలవు. ఆయాలయములను మఠములని వ్యవహరించుచున్నారు. చరిత్రపరిశోధకుడగు వాడవసరమైన నిటనొక సంవత్సరమువఱకుం బరిశోధింపగలడు. ఇటు పరిశీలింపవలసిన శాసనములు దర్శనీయములగు ప్రదేశములు పెక్కులుగలవు. - యీగ్రామము పూర్వ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ము మిగుల వైభవముఁ బొందినదని గ్రహింప పెక్కులాధారములు కలవు. ఆ శేరు స్టేషనునకు మూడుమయిళ్లదూరములో నీగ్రామమున్నది. శాసనములలో నీగ్రామము కొలిపాకయని గూడ వ్యవహరింపఁబడియున్నది. కాకతిరుద్రుడొక విప్రునకు "కొలను" అను గ్రామమును అగ్రహారముగా నిచ్చెను. బహుశః ఈకొలనుపాకయే గావచ్చును. ఇది పూర్వము ఇందు బింబావతీపురమని వ్యవహరింపబడినటులఁ జైనులు చెప్పుదురు.

గద్వాల సోమనృపాలుఁడు:— క్రీ. శ. 1680-1740 ఇతడు గద్వాలసంస్థానము పరిపాలించిన ప్రభువు. హరివారవిరచితమగు రత్నాకరహాస్యమును బద్యములలో తెలిగించెను. కాణాదము పెద్దన సోమయాజి యనుకవి యీయా స్థానమునుండి పెక్కు కావ్యములు రచించి యంకితమిచ్చెను.

గణపతిదేవుడు:— క్రీ. శ. 1199, 1260 ఓరంగల్లు రాజధాని గావించుకొని యాంధ్రదేశమును పరిపాలించిన గొప్పరాజు. తిక్కనసోమయాజి ముఖతః భారతమువిని గౌరవించెను. ఆంధ్రకవితకు ఆంధ్రశిల్పములకు నవలంబనముగనుండి చిరయశస్సు గడించెను. ఇతనికాలమున నాంధ్రసామ్రాజ్యము చాల విస్తృతమయ్యెను. ఆంధ్రరాజ్యమునందు మక్కువపడు మహమ్మదీయులను ముందడుగు పెట్టనీయక చోడుల చాళుక్యుల సామంతులను జేసికొని చిరకాలమీతడు ధర్మముగ రాజ్యముపాలించెను. మోటుపల్లివద్ద సముద్రవ్యాపారమునకు మంచిరేవు ఏర్పాటులు జేసి సముద్రవ్యాపారము వృద్ధిలోనికి దెచ్చెను. తనపేరిటో గణపవరములోనగు గ్రామములు పెక్కుల నెలకొల్పి విద్వాంసులకు ధారవోసెను. మరుస్థలములలో సాగరమువంటి చెఱువుల నిర్మింపజేసెను. ఓరంగల్లులో పెక్కు దేవాలయములు నెలకొల్పి స్వర్ణకుంభములను బెట్టించెను. అద్వైత మతాభిమానియయి జైనుల వసతులను మతసంగ్రామములలో జోక్యము కలుగజేసికొని ఖండించెను. ఇతనియనంతరము ఈయన కుమార్తె రుద్రదేవిరాణి యాంధ్రసామ్రాజ్యచ్ఛత్రమును హస్తమున దాల్చెను.

గోనగన్నారెడ్డి:— ఇతడు రుద్రదేవి సేనానాయకులలో నొకడు. గొప్పవీరుఁడు.

గోకర్ణుడు:— కలికాలచోడుని వంశీయుఁడు. వర్ధమానపురము పాలించిన భీ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మరాజునకు సహోదరుఁడు జైనమతమునం దభిమానము గలవాఁడు, గోవర్ధనఛందస్సు అను ఛందోగ్రంథమును రచించినకవి. ఈతనిశాసనములు హానుగల్లుప్రాంతమున గలవు.

గుండరాజు:— ఇతఁడు మంత్రికూటమను నామాంతరముగల మంథెన పరిపాలించిన రాజు. ఇతనిమంత్రి నాగరాజు. గుండరాజుపేరుతో గట్టబడిన గ్రామములు పెక్కుగలవు. కాకతీయప్రోలరాజు సేనానాయకుఁడగు కామచమూపతి వీనిని వధించెను.

గోలకొండ:— అపూర్వవైభవములొందిన దుర్గరాజము. ఇది హైదరాబాదునకు 3 మైళ్ళదూరములోనున్నది. ఈదుర్గము పరిపాలించిన ఇధిరాజులు ఆంధ్రకవుల నాదరించెను. కుతుబుషాకు మంత్రులుగానున్న అక్కన్నమాదన్న గారలీదుర్గమున చిరకాలము మంత్రిపదవిలోనుండి యౌరంగజేబు దుస్తంత్రముచే దుర్మరణమునకు పాల్పడిరి. అక్కన్నతల యేనుఁగుకాలిక్రింద ద్రొక్కింపబడెను. మాదన్నతల ఢిల్లీకి బంపబడెను. ఆంధ్రవీరులగు నక్కన్నమాదన్నల క్షాత్రరక్తము దుస్తంత్రములచేఁ బ్రవహింపబడినదీ క్షేత్రము. భక్తరామదాసును బంధించినగోలకొండ దుర్గపాలకుఁడగు తానీషాసైతము ఔరంగజేబుచే బంధింపబడి దేవగిరిలోని యొకచెఱసాలలో నుంపబడెను. గోలకొండలోనున్న సమస్తసంపదలు ఔరంగజేబు హరించి తన ప్రతినిధిని గోలకొండదుర్గమున నుంచెను. క్రీ. శ. 1701 లో తానీషా దేవగిరియందు మృతుఁడయ్యెను. దేవగిరిలో తానీషా సమాధికలదు. గోలకొండలో రామదాసును బంధించిన స్థలముగలదు. చరిత్రపరిశోధకులగు యువకులు అక్కన్నమాదన్నలు ఘోరమరణమొందిన స్థలముగూడ గుర్తించి శాంతిచిహ్నములు స్థాపించుట యావశ్యక ధర్మములలో నొకటి.

చిత్రాపుఖాను:— క్రీ. శ. 1550-1600 ఇతనిశాసనము ఓరంగల్లులో గలదు. అందితడు కృష్ణాలయమునకు వృత్తులొసంగియుద్ధరించినటులఁ గలదు. పాకాలచెరువునకు నీతని పేరుతో నొకగండిసయితము కలదు. చిత్రాపుఖానుఁడు రాజమహేంద్రవర ప్రాంతములవాఁడు. తెలుగవీరుఁడు ఇతని పొందట

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సేను సేనాపతి. గుల్బర్గాప్రాంతమున కేగి బహమనీరాజులవద్ద సేనానాయకుఁడుగఁ జాలకాలముండి బహమ్మనీరాజ్యము విచ్ఛిన్నమయిన కాలమున ఓరుగల్లు కంభముమెట్టు ప్రాంతములను గలుపుకొని మహమ్మదీయులఁ బాఱఁద్రోలి స్వతంత్రరాజ్యమును నెలకొల్పెను. గోలకొండ నవాబు కులీకుతుబ్‌షాహ పారద్రోలుటచే నితఁడు ఓఢ్రదేశరాజులు గజపతుల కడ సామంతుఁడుగ నుండెను. కృష్ణదేవరాయలు కళింగదేశమును జయింపఁబోయినపు డీతఁడడ్డుపడెను. చితాపుఖాను షామమీతకి బిరుదనామము.

చరిగొండధర్మన:—. ఇతఁడు చిత్రభారతమను పద్యకావ్యమును రచించి చిత్తాపుఖానుని మంత్రియగు ఇనుగులపల్లి పెద్దయామాత్యున కంకితము గావించెను. ధర్మనకవి కిష్టదైవము ధర్మపురి లక్ష్మీనృసింహస్వామి. ఈధర్మపురి నిజాములో గోదావరితీరమున నున్నది. ధర్మనకు ధర్మపురియను నామాంతరము గలదు. పుణ్యక్షేత్రనామములు వ్యక్తినామములుగ నుంట లోకముగఁ జూచుచున్నారము. ఈధర్మపురికిఁ గూర్చియే నృసింహశతకము ధర్మపురిరామాయణము గావచ్చుచున్నది. చరిగొండ ధర్మన యీగ్రామనివాసియని యూహింప నవకాశములు గలవు. ధర్మపురిలోఁ జాలశాసనములు దివ్యక్షేత్రములగు నాలయములు శాస్త్రపారంగతులగు బ్రాహ్మణులు గలరు. చరిగొండ నరసింహకవి శశిబిందు చరిత్రము చరిగొండ హాన్నయ్యకవి జ్యోతిష రత్నాకరము రచించెను. వీరు ధర్మపురి సమీప వాస్తవ్యులు. చరిగొండ ధర్మకవి వంశమునకు నివాసులై యుందురని తోచుచున్నది.

చాళుక్యులు:— ఆంధ్రదేశము చిరకాలము పరిపాలించిన రాజవంశములో నివారగు చాళుక్యుల చరిత్రము సాంగముగ నింతవఱకుఁ బరిచురింపబడలేదు. వీరు చిరకాలము కల్యాణపురము రాజధాని చేసికొని నిజామురాష్ట్రము ఇతరాంధ్రదేశము పరిపాలించిరి. చరిత్రకారులు కల్యాణపురమురాజధానిగ గల చాళుక్యులను పశ్చిమచాళుక్యులని వ్యవహరింతురు. వీరి శాసనములు వేములవాడ కొలనుపాక పానగల్లు కల్యాణపురముప్రాంతములలోఁ గలవు. పశ్చిమ చాళుక్యరాజులలోఁ జివరివాడు త్రిభువనమల్ల విక్రమాదిత్యుఁడు. ఇతనికాలములో పేనాసాయకులు మండలేశ్వరులు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బలవంతులై స్వతంత్రరాజ్యములు స్థాపించిరి. అట్టిరాజ్యములలో (గాక తీయరాజ్యము బలవంతమై యాంధ్రతేజో విభవములను మూడువందల సం॥రములు కాపాడెను. నిజాము రాష్ట్రములోని పశ్చిమ చాళుక్యశాసనములు చాల పరిశీలింపబడలేదు. పరిశీలించిన యెన్ని యద్భుత చరిత్రాంశములు బహిరంగము కాఁగలవో గదా!

చెవిరెడ్డి:— ఇతనికి బేతిరెడ్డియని నామాంతరముగలదు. బేతిరెడ్డియను శీర్షికక్రింద చెవ్విరెడ్డిచరిత్రము వ్రాయబడును.

జగద్దేవుఁడు:— ఇతఁడు కాకతీయప్రోలరాజు స్థాపింపఁబూనిన యాంధ్రసామ్రాజ్యమును విచ్ఛిన్నము గావింపనెంచి హనుమకొండ ముట్టడింపవచ్చిన రాజపుత్రుఁడు. జగద్దేవుఁడు మిగుల పరాక్రమశాలియనియుఁ బెక్కండ్రు మండలేశ్వరులతో బయలువెడలివచ్చి ప్రోలరాజు నెదిరించి పరాభూతుఁ డయ్యెననియును హనుమకొండ శాసనమునఁ గలదు. ఈజగద్దేవుఁడు మైసూరురాజ్యములోని పట్టిపొంబుచ్చపురమును పాలించువాడని యొక చరిత్రకారుఁడు వ్రాసియున్నాడు. జగద్దేవుఁడు ఒరంగలు ప్రాంతములలో నున్న యొక దుర్గాధ్యక్షుఁడై యుండును. పశ్చిమ చాళుక్యశాసనములు పరిశీలింపబడినగాని జగద్దేవుని నిజచరిత్రము సువ్యక్తము కాఁజాలదు.

జన్నిగదేవసాహిణి:— రుద్రమదేవి సామ్రాజ్యమున నొక సైన్యాధ్యక్షుడు కాయస్థకుల సంజాతుఁడు. మార్జవాడి మొదలుకొని పానుగల్లుకలుగుగల దేశమును పరిపాలించుచున్న స్వామిని భక్తిపరాయణుఁడగు మహావీరుఁడు. ఇతనికి బ్రహ్మరాక్షస బిరుదముగలదు. మరియు జన్నిగదేవ మహారాజను నామాంతరముగలదు. ఈవీరుని సమగ్రజీవిత మింతవఱకు లభింపలేదు.

జీడికల్లు:— ఇదియొక శ్రీరామక్షేత్రము. రాములవారు మాయలేడి నిచటనె కూలనాడెనని పదాంకముల నచటివారు నేటికిఁ జూపుచున్నారు. ఇట శ్రీరామనవమి మిగుల వైభవముగా మహోత్సవములు జరుపబడుచున్నవి. ఆలేరు స్టేషనునకు నేడెనిమిదమయిళ్ళ దూరమున నీక్షేత్రమున్నది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తానీషా:— గోలకొండయను శీర్షిక చూడుము.

తెలుఁగురాయఁడు:— ఆరామగిరియను శీర్షిక చూడుము.

తైలపదేవుఁడు:— కందూరురాజ్యము పరిపాలించు చోడరాజు. కందూరురాజ్యము వర్ధమానపురమునకు మూఁడామడ దూరమున నున్నది. తైలపదేవుఁడు కందూరురాజ్యము పరిపాలించుచు రుద్రదేవుని దిరస్కరించెను. పిమ్మట రుద్రదేవుని ధాటికి నిలిచి తైలపదేవుఁడు గతింపఁగా భీమరాజు కందూరురాజ్యమును నాక్రమించుకొనెను. తైలపదేవుని శాసనాదికము లింతవరకు లభించలేదు.

తిక్కనసోమయాజి:— క్రీ.శ. 1200-1257 ఈమహాకవినిగూర్చి తెలుపుట సూర్యుని గరదీపికతోఁ జూపుట వంటిది. నెల్లూరురాజ్యము పరిపాలించు మనుమసిద్ధివద్ద నీకవి మంత్రిగనుండి రాజ్యధర్మములు నెఱవేర్చుచుండ అక్కన్న బయ్యన్నయను వీరలు మనుమసిద్ధిని రాజ్యభ్రష్టునిగావించి చెరసాలలో నుంచి తద్రాజ్యము నాక్రమించిరి. ప్రతీకారము చేసి తనరాజును బంధోన్ముక్తుని గావింపనెంచి తిక్కనసోమయాజి తనభారతమును వెంటబెట్టుకొని ఏకశిలానగరమునకేగి కాకతీయగణపతిచక్రవర్తిని దర్శించి తన విద్యావిభవములను సాటిప్రభావమ్ము నానందపఱచి మనుమసిద్ధిని బంధోన్ముక్తుని గావించునటుల నభయప్రదానము నొందెను. పిమ్మట గణపతిదేవుని వెంటనిడుకొని తిక్కనసోమయాజి నెల్లూరున కాకస్మికముగఁ జేరి యక్కన్న బయ్యన్నలఁ బారఁదోలి మనుమసిద్ధిని యథావిధముగా సింహాసనమునందుఁ బ్రతిష్ఠించెను. గణపతిదేవుడు నెల్లూరునుండి బయలువెడలి కాంచీపురమునకేగి పాండ్యులనదోలి యట తన ప్రతినిధి నుంచి వెనుకకు మరలెను. తిక్కనసోమయాజి రాజనీతి సాటిగణపతిదేవుని గొనివచ్చిన యంశము ఓరుగంటిలోఁ దన కవితాచాకచక్యము వెల్లడించినయంశము విశ్వసించుచు అక్కన్న బయ్యన్నల వాదము కల్పితమనుట యర్థములేనిమాట.

దాచానాయకుడు:— ఇతనినే యెఱ్ఱదాచానాయకుఁడనికూడ వ్యవ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

హరించెను. రేచెర్ల గోత్రీయుఁడగు నీవీరచూడామణి ఖడ్గనారాయణ బిరుదము వహించి గొల్లపల్లివద్ద గుంటూరు యమ్మరాజును వధించెను. ప్రోలరాజు కాలమునుండి తమ స్వాధీనములోనున్న కాంచీనగర సామ్రాజ్యమును ప్రతాపరుద్ర చక్రవర్తి కాలమున పాండ్యు లాక్రమించికొని స్వాతంత్ర్యము ప్రకటింపగా నీవీరుఁడు రాజాజ్ఞ తలదాల్చి సైన్యసహితము కాంచీనగరమును ముట్టడించి తద్రాజ్య పరిపాలకులగు పాండ్యుల నైదుగురను నిర్జించి వారల ఐశ్వర్యములు చూరగొనుటయే గాక పాండ్యుల స్వర్ణసింహాసనము శిరోమణియగు జలచేత్రవెడల్పునుమించిన యొక పచ్చను గొనివచ్చి ప్రతాపరుద్రచక్రవర్తి సన్నిధిలో సమర్పించెను. చక్రవర్తి సేనానాయకుని శక్తి కానందించి పచ్చయు స్వర్ణసింహాసనము దానాయకునకు సబహుమానముగా నొసంగి "పంచపాండ్య దళవిభాళ" కాంచీకవాటచూరకార యను బిరుదము లొసంగి గౌరవించెను. నేటికి నీవీరుని వంశీయులగు వెంకటగిరి సంస్థానప్రభువులయొద్ద నీ యమూల్యమగు పచ్చయు సింహాసనము గలదు. వీని ప్రతిబింబములు వెలుగోటివారి వంశచరిత్రమునఁ గలవు.

దూదికేశవభట్టు:— ఇతని సంపూర్ణనామము దూదికేశవ పిన్నభట్టు. సర్వవిద్యా పారంగతుఁడు. దానములను బరిగ్రహించి 'యెఱుంగనిదృఢవ్రతుఁడు. హనుమకొండ నివాసి. కాకతీయప్రోలరాజు తనయుమారుఁడగు మహాదేవరాయలకుఁ గుష్ఠవ్యాధి గలుగుటచే నెన్నియో చికిత్స లొనరించి విఫల సంకల్పుఁడై సర్వజ్ఞులగు బ్రాహ్మణానుమతంబునఁ బ్రతిగ్రహీతగాని బ్రాహ్మణునకు దానమీయ నిశ్చయించెను. ఒకనాఁడు ప్రోలరాజుగా నధర్మపత్నితో కేశవభట్టు గృహమునకేగి దానము పరిగ్రహింతురని బతిమాలి యొడఁబఱచి స్వర్ణవిగ్రహము రత్నాక్షతలు లోనగునవి దానమొసంగ మహాదేవరాయలు వ్యాధిముక్తుఁడయ్యెను. దానపరిగ్రహణ పాపఫలంబునఁ గేశవభట్టు బ్రహ్మరక్షస్సుఁడై పౌరుల పీడింపసాగెను. ప్రోలరాజు మంత్రికుని ధనము వెచ్చించి కాశిలో ననేక శుభకర్మములు గావించుటచేతఁ గేశవభట్టు చిరకాలమునకు బ్రహ్మరక్షస్స్వరూపము వదలి నిజరూప

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ముతో స్వర్గమున కేగెను. ఈయంశము ప్రతాపచరిత్రమునుండి గ్రహింపఁ బడినది.

ధర్మపురి:— గోదావరి తీరమునందున్న గొప్ప నృసింహ క్షేత్రము. ఇట శాస్త్రవేత్తలగు వైష్ణవులు స్మార్తులు చిరకాలమునుండి నివసించుచున్నారు. భూషణవికాస శ్రీధర్మపురనివాస యను శతకము ఇచటి నృసింహుని గూర్చినదె. పోతరాజు రచించినదని చెప్పఁబడు నారాయణశతకములో ధర్మపురి లక్ష్మీనాథుఁడే గ్రాహ్యదైవమె. చరిత్రము నలంకరింపదగిన శాసనములిచటఁ బెక్కులుగలవు. విజయార్కుని కుమారుఁడగు విష్ణువర్ధనుఁడే ధర్మపురినగరము రాజధానిగఁ జేసికొని చిరకాలము పరిపాలించి యనేక రాజన్యులను జయించి రాజరాజ బిరుదముగడించి పెక్కుధర్మము లాచరించెను. పాటపాటలలో చెప్పఁబడు ధర్మపురి యునిదె. చరిత్ర పరిశోధకుల తీర్మానప్రకారము పూర్వరాజధాని లక్ష్యము కాకపోవుట సంతాపకరము. రామగిరి పాలించిన రాజులే నృసింహస్వామికి పెక్కుధర్మములు గావించియున్నారు. చరికొండ ధర్మకవికిచట నృసింహకవియిష్టదైవము, ఒక యాధునిక కవి జ్ఞానవశిష్ఠ రామాయణము నీధర్మపురిలోనుండి వ్రాసెను. ఇది పశ్చిమచాళుక్యుల రాజ్యకాలమున కాకతీయ రాజ్యకాలమున మిగుల వైభవము నొందెను.

దేవగిరి:— ప్రస్తుతము దీనిని దౌలతాబాదని వ్యవహరించుచున్నారు. ఇది ఢిల్లీ పట్టణమునకు నించుమించుగా నూరామడల దూరములో నిజాములోని ఔరంగాబాదుజిల్లాలోనున్నది. రామదేవరాజు శంకరదేవుఁడను మహారాష్ట్రులీదుర్గమును బరిపాలించు కాలములో అల్లాఉద్దీను దీనిని మిగులఁ బట్టుదలతో ముట్టడించి విజయమునొంది కొంతధనము కొంతదేశముగొని సంధి కంగీకరించి వెడలిపోయెను. అది మొదలు దేవగిరి రాజన్యులు ఢిల్లీచక్రవర్తులగు మహమ్మదీయుల కంకితమగుటచే నోరుగంటిపైకి దండయాత్రకేగ మంచి యవకాశము లభించినది. మొదటినుండి దేవగిరి రాజులకుఁ గాకతీయులకును విరోధము లుండుటచేత నొకరి నొకరు జయింప యత్నించుట చాలకాలమునుండి కలదు. కాననే దేవగిరి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పాలకులు ఓరుగల్లును ముట్టడించుటలో మహమ్మదీయులకు పెక్కువిధములఁ దోడ్పడిరి. దేవగిరిదుర్గము దర్శనీయ ప్రదేశము. మల్లారెడ్డి కవియిట్టిక మింపభగవంతుఁడు స్వప్నములోఁ బ్రత్యక్షమై వరములిచ్చెను.

నల్లగొండ:— ఇది యొక మండలస్థలము, రెండుకొండల మధ్య గ్రామము నిర్మింపబడియున్నది. రెండుకొనల చివర దృఢమగు మట్టికోట గలదు. ఇందొక కొండను కాపురాలగుట్ట యని వ్యవహరింతురు. పూర్వమిందు బౌద్ధులు సైనికులు నివసించిన గుర్తులు కలవు. కొండపై దృఢమగు గొప్ప దుర్గము గలదు. నల్లగొండ పేరు చరిత్రగ్రంథములలోఁ జిరకాలమునుండి వినవచ్చుచున్నది. ఇది నలుని దుర్గముగల కొండ యగుటచే నల్లగొండ యను పేరు వచ్చినదని కొందరందురు. విదర్భపురము నలుని రాజధాని, ఇది నైజామునందు బీదరను పేరుతోనున్నది. ఇటులే ఉస్మానాబాదు చెంత నలదుర్గమను నొక దుర్గము కలదు. వీనిని సమన్వయించి నల్లగొండ ప్రాచీనతను పరిశోధింతుమేని నలుని రాజ్యమునకు నల్లగొండకు సంబంధము లేకపోలేదనియును నలుఁడు నిజామురాష్ట్రములోని యొక రాజనియును ద్యోతకము గాకపోదు.

పద్మాక్షి:— ఈదేవి యాలయము హనుమకొండకు దక్షిణభాగమునందున్న యొక శైలముపైఁ గ్రింది వైపున గలదు, శైలశిలలయందును ప్రాచీనకాలయందును దీర్చఁబడిన జైనవిగ్రహములను బట్టిచూడ నీప్రదేశమంత యుఁబూర్వము జైనక్షేత్రమని చెప్పుటకు అవకాశమగును. పద్మాక్షి పార్వతి యపరావతారమని తద్గ్రంథములు చెప్పుచున్నారు. కాని పార్వతికట్టి నామాంతరమున్నటుల దెలియరాదు. పద్మాక్షితో బాటు జైనదేవతగ గణింపబడెను. అద్వైతవాదులగు వీరశైవుల విజృంభణము వలన జైనులు మాద్దక్షరుడు గంటిన కాలమున పద్మాక్షి దుర్గాదేవియను మాటనవి ద్ధాంతము బలము జేరియుండును. కాకతీయ ప్రోలరాజు ఇటస్థాపించిన శాసనములో జైనస్తుతి చేసెను, ఈశాసనమూల యనుమకు మూఁడుగలదు. రుద్రదేవుని కాలమువరకు పద్మాక్షి జైనదేవతగను అటుల శైవదేవిగను పరిగణింపబడెనటుల నిర్ధారణము చేయ గొన్ని యవకాశములు గాన

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వచ్చుచున్నవి. పద్మాక్షి పోలరాజు కాలమునందు మిగుల నైశ్వర్య మొందిన గొప్పదేవత ఇటులే పద్మాక్షి యాలయమునందు గూలపెట్టుచూర మంలోనున్న సిద్ధేశ్వరుఁడు శైవుఁడు జైనదేవుఁడనియు మూలవిరాడ్విగ్రహమిందులకు తగిన యాధారములను బ్రసాదింపగలదనియు మా నమ్మకము. పోలరాజు జైనుఁడగుటచేఁదరువాత వానివంశీయులు శైవులైరనినిర్ణయింపవచ్చును. పద్మాక్షి దేవాలయమును నేను వీక్షించి దర్శించితిమి. అందువిగ్రహముల వరుసగానున్నవి. మొదట ధ్యానజైనవిగ్రహము దానిపిదప నిలచియున్నది గంభీర జైనవిగ్రహము అపలకూర్చుండినటులున్న పద్మాక్షీవిగ్రహము దాని ప్రక్కని సంపూర్ణముగ చెక్కబడిన జైనవిగ్రహముగలదు. చెంతనొక శిలపయి నలుచదరముగఁ జెక్కని ధ్యానజైన విగ్రహములు పెక్కులు చెక్కబడియున్నవి ఇవియన్నియు జైనవిగ్రహము ... రాత్రియము. ఒకవినాయక విగ్రహముగలదుగాని యది యామధ్య ఛిద్రించినది. వీనినన్నిటిని సమన్వయించి కనుగొందుమేని పద్మాక్షీదేవాలయము జైనాలయమనుటకు సందియముండదు. ఇట్టులనిన్ని జైనాలయములు మారుచూపునొందెనో దెలుపుటకష్టము.

పరశురామ పంతుల లింగమూర్తి:— ఈయనకు గురుమూర్తియను బిరుదనామముగలదు. బహుగ్రంథనిర్మాత. ఆస్తికశిరోమణి. శ్రీరామునింతోపాసకుఁడు సీతారామాంజనేయ మను వేదాంతగ్రంథమును బద్యకావ్యముగ వ్రాసి తనవేదాంతశాస్త్రజ్ఞానమును కవితానైపుణ్యమును చాటిన పండిత కవిభూషణుఁడు. ఈమహాకవి జీవితచరిత్ర సంక్షిప్తముగ మేము వ్రాసిన సీతారామాంజనేయ పీఠికవలన వ్యక్తముగాగలదు. వరంగల్లునకు జెందిన మట్టెవాడలోఁ గవివంశీయులుగలరు. కవి నివసించిన జీర్ణగృహము ఈకవిరాజు పూజించిన దేవతావిగ్రహములు బంగారు తాళపత్రములు కవిపాదుకలు గంటము స్వహస్తలిఖితగ్రంథములు పెక్కు లీగృహమున గలవు. విలువలెరింగిన యాంధ్రులీ కవివర్యుని పాదులు భాషామందిరమున నుంచి పూజించుట యావశ్యక ధర్మములలో నొకటి. ఈయన గ్రంథములు పెక్కులింతవఱకు ముద్రితములు కాలేదు.

పానుగల్లు:— మహమ్మదీయ రాజధానిగానున్న పానగల్లును. మనము చి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చిరకాలమునుండి యెఱింగియున్నారము. ఇప్పుడు చెప్పఁబోవు పానగల్లు నల్లగొండకు చెంతనున్న వేఱొక పానగల్లు. బాలనాగమ్మకథవలన నీపానగల్లును బాలవర్ధిరాజు పాలించెననియు మాయలఫకీరను నొకమహమ్మదీయ మాయావి రాజుభార్యను గొనిపోయెననియు దెలియవచ్చును. ఈ పురమును పశ్చిమ చాళుక్యులు చిరకాలము పరిపాలించి విచిత్రశిల్పములతో నూరారు దేవళములు పెక్కులు గట్టిరి. అందు పెక్కు దేవాలయములు రూపుమాపబడియున్నవి. జీర్ణాతిజీర్ణమైయున్న యొకశివాలయము గ్రామముచెంత నేటికి గానవచ్చుచున్నది. అందలి శిల్పములు శిలకళలుట్టిపడుచు చాళుక్యులయపూర్వనాగరకతను సహస్రభంగుల చాటుచున్నవి. ఆలయము నిర్మాణక్రమమున రామప్పగుడులకు రుద్రదేవుని హనుమకొండ దేవాలయములకు సర్వవిధముల మాతృకగానున్నది. ఈయాలయము చాలకాలము జీర్ణదశను వచ్చినది. ఆలయములోని విగ్రహములం ధూళిలయపూర్వశిల్పములు శ్లాఘింపదగినవిగనున్నది. ఇట త్రిభువనమల్లుని శాసనము కలదు. ఉదయసముద్రమను నొక్క గొప్పతటాకముగలదు. దీని నుదయరాజు స్థాపించెను. ఈతఁడే కడఁడు. ఛాయాసోమేశ్వరాలయమను నొక విచిత్రశిల్ప శివాలయమీ గ్రామమునకు గొంచెముదూరములో నున్నది. ఇందు గూడ కవులగాఁ గాకతీయ సేనానాయకులయు శాసనములు గలవు. ఇందుగల ముఖ్యశిల్పమును మఱచిపోదగని దొకటికలదు. ఒక శివలింగము కంటె నీడ గర్భాలయమున బైవలుగాఁ బగలంతయు నొకచోటనే గానవచ్చును. ఈఛాయనుబట్టియే ఛాయాసోమేశ్వరనామమీ దేవునకు శాసనములలోఁగూడ లిఖింపబడియున్నది. లింగమననుసరించి నీడను నెలకొల్పిన శిల్పకళకత్యాశ్చర్యకరమని తోఁపకపోదు. ఛాయాసోమేశ్వరాలయము శార్ఙపాణి మహాదేవరాయలు. మల్లినాయుడను సేనానుల శాసనములు ఇతరస్థలములలో భిన్నశాసనములు పెక్కులు కలవు. శాసనఖండములలో భీమరాజు తైలపదేవుఁడు కల్యాణకర సామ్రాజ్యము, మైలాంబిక, తాండక్షితీశుఁడు లోనగు నాంధ్రేశజన్యుల నామములు గానవచ్చుచున్నవి. ఇంతవర కితరులు గాంచినవాఱుంగని యపూర్వశాసనములిచట పెక్కులుకలవు. పూర్వము మహావైభవము నొందిన యీనగరచరిత్రమే లోకమునకు దెలియదు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పాకాలచెఱువు:— ఇది ఒరంగల్లునకు నున్నది మైళ్లదూరమున అరణ్యమధ్యమున్నది. రెండుకొండలకు మధ్య గొప్ప కట్టవేసి రెండు సెలయేళ్ళను లోనగునిమిడ్చి కట్టబడిన గొప్పతటాకము "క్రంధిలో నొరయు పాకాల తటాకంబు" అనియొకకవిచెప్పియున్నాడు. దీనికట్టపొడుగు ౨౦౦౦ గజములకట్ట వెడల్పు ౫౦ గజములు సీగలోతు ౩౦ మొదలు ౪౦ అడుగులవరకుండును. వైశాల్యము ౨౧ మైళ్ల చతురము వేసవిలో నీరుండు ప్రదేశము ౧౩ మైళ్లచతురము. మామూలుకంటె మూడడుగులయెత్తు నీరులాగానే చిత్తాపుఖాను గండినుండి ౨౫ అడుగుల వెడల్పున నీరుప్రవహించును. గణపతిదేవచక్రవర్తి మంత్రియగు బయ్యాళ్న్న కుమారుడు జగదాళు ముమ్మడయ్యంగారీ తటాకమును త్రవ్వించి మద్దలతీర్థమని నామమిడెను. దీనినుండి బయలువెడలిన యలుగు క్రమముగా భద్రయేరై మున్నేరని పిలువబడుచు నందిగామకు సేదొమిది మైళ్ళదూరములో కృష్ణలో సంగమించుచున్నది. పాకాలచెఱువు నిర్మాణక్రమము చాల యాశ్చర్యకరమైనది. సామాన్యజనులకది మానవాతీత కార్యమని తోచుటచే నీతటాక నిర్మాణమునుగూర్చి యనేకకథలు జనసామాన్యము చెప్పుకొనుచున్నారు.

పాలకురికి సోమనాథకవి:— (క్రీ. శ. 1140, 1196) కళ్యాణపుర చాళుక్య రాజ్యమున బసవేశ్వరునివలె గాకతీయ రుద్రదేవునికాలమున నీకవిరాజు వీరశైవ మత విజృంభణమునకు మిగుల పాటుపడెను. పాలకురికి సోమనాథుఁడు నియోగి బ్రాహ్మణుఁడైనను మతాశేశ పరవశుఁడై శిఖాయజ్ఞోపవీతాదులను త్యజించి సర్వసమతబోధించు వీరశైవమతధర్మములను సాటుచేగెను. మతసంగ్రామములలో నీకవి యద్వితీయుఁడుగ విజృంభించి పనిచేయుటయేగాక ఒరంగల్లు పాంతములలోని జైనులఁ బెక్కండ్రు రూపుమాపించి వారిదేవాలయములను శైవాలయములుగా మార్పించెను. ఇతఁడు గురుమల్లికార్జున పండితారాధ్యుల శిష్యుఁడు. తాను శివగోత్రుఁడనని శివకులుఁడనని శివపుత్రుఁడననిగూడ నీతఁడు తన గ్రంథములలో వ్రాసికొను. కన్నడము, సంస్కృతము, తెలుఁగుభాషలలో నీకవి పెక్కు గ్రంథములు రచించెను. ఈకవి రాజు రచించిన గ్రంథములు ని

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దుష్టులై మనోహరమగు శైలిలో నెట్టివారికైన యుద్రేకము కలిగించు కొత్తపోకడలతో నొప్పారియుండును. ఆ కాలపు శైవమత పరిస్థితులు మహావేశ పరవశుల సాహస కార్యములు మతసంగ్రామ పరిస్థితులు దేశచరిత్రము సాంఘికచరిత్రము సోమనాథుని గ్రంథములవలన దెలియును. ముఖ్యముగా నీతడు రచించిన బసవపురాణము పండితారాధ్య చరిత్రము శాస్త్రీయములు పఠనీయములగు సత్తమగ్రంథములు. సోమనాథకవివరేణ్యుని జీవితము నిజాం రాష్ట్ర కవిజీవితములను విస్తరించి వ్రాయబడును. ఈ క వి వ ర్యుం డు ఓ రు గ ల్లు న కు మూం డా మ డ ల దూరమునందున్న పాలకురికి యనుచోట సిద్ధిపొందెను. ఆప్రదేశమున నొకమఠము దేవాలయము వలె గట్టబడియున్నది. అందొక లింగమును ప్రతిష్ఠించి నేటికి జంగములు పూజించుచున్నారు. కవివర్యుడు సిద్ధిపొందిన స్థలమున గొప్పయుత్సవము జరుపబడుచున్నది. కవిచరిత్రము గ్రంథస్థము చే దలంచినచో ననేక చరిత్రరహస్యములెచట పెక్కులు లభింపగలవు. సోమనాథకవి గ్రంథములు సైతమిచట పెక్కులు వ్యాపకములో నున్నవి.

పిడుపర్తి సోమనాథుడు:— (క్రీ. శ. 1600–1660) ఈకవి నిజాము రాష్ట్రములోని ఒరంగల్లు చెంతనున్న పిడుపర్తి నివాసి. ఇతనొక శైవమతముగలడు. చిరకాలమందీ సోమనాథుడు మతాధిపతిగనుండెను. ప్రభులింగలీలలు ద్విపదగను బసవపురాణము పద్యకావ్యముగను రచించి శైవధర్మములను దన మధురకవితతో నిమిడ్చి రసికహృదయముల కరగించెను. ఇతడు కర్ణాట సంస్కృతాంధ్రములలో సాహిత్యముగలవాడు పాలకురికి సోమనాథుని దైవభావముతో బూజించువాడు. శైవాచారములు బోధించు కవులలో నీతని నొకనిగ జెప్పవచ్చును.

పిల్లలమఱ్ఱి:— ఇది కంభము మెట్టునుండి నల్లగొండకుబోవు మార్గమున సూర్యాపేట చెంతనున్న యొక ప్రాచీన గ్రామము. జైమినీభారతాది బహుగ్రంథనిర్మాతయగు పిన్నవీరభద్రకవి యీగ్రామ వాస్తవ్యుడే; ఇచట రేచర్ల గోత్రీయుడును వెలమవారును కాకతీయుల సేనాయకులగు నామిరెడ్డి మొదలగువారు గట్టించిన దేవాలయములుగలవు. స

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్వివిధముల నీయాలయములు కాకతీయ శిల్పములగు హనుమకొండ లావ్పగుడుల శిల్పములతోఁ బోలుచున్నవి. ఈయాలయములు కామిరెడ్డి ఎఱ్ఱక్కసానమ్మ లనగు వారి దాతృత్వము మహావైభవములతో నలరారినటుల దృష్టాంతములగు శాసనములు కలవు. శిల్పనైపుణ్యములో పేరొందిన యీయాలయములు మిగుల జీర్ణదశలోనికి వచ్చుచున్నవి. ఈయాలయ నిర్మాణమునుగూర్చి చిత్రకథలు బేతాళ చరిత్రమను ద్విపద కావ్యమున విశేషించి కలవు.

పోతరాజు:— (క్రీ. శ. 1378-1450) ఈకవి కౌండిన్యస గోత్రుఁడు సహజపాండిత్యుడు. భోగినీదండకము వీరభద్రవిజయము భాగవతము రచించెను. ఆంధ్రకవులలో నీతఁడు చాలప్రసిద్ధుడు. ఈమహాకవి ఓరంగల్లు చెంతనున్న బమ్మెరనివాసి. ఏకశిలా నగరమనబడు ఓరంగల్లునందు గురువృద్ధ బంధుజనులచే భాగవతమారచింప ననుజ్ఞాతుఁడయ్యెను. ఈకవిరాజు స్నానార్థము చంద్రగ్రహణమున నేగిన గంగ గోదావరియే. పోతనామాత్యుని యింటిపేరు బమ్మెరవారు. బమ్మెరవారు కౌండిన్యస గోత్రమువారు ఓరంగల్లు వేములవాడ ప్రాంతములలో నేఁటికి గలరు. బమ్మెరలోఁ బోతరాజు పూర్వము నివసించెనని రూపింపదగు నాధారము చాలకలవు. పోతనామాత్యుని పేరుతో నొకశిల దేవాలయముచెంతనున్నది. ఆంజనేయాలయము ప్రక్కన నాలుగుశిలలు పాతబడియున్నవి. అది పోతనామాత్యుడు భాగవతమును వ్రాసినచోటనియు దానిపేరు పోతరాజు గద్దెయనియు గ్రామవాస్తవ్యులు చెప్పుచున్నారు. భాగవతములోఁ జేర్కొనబడిన ఏకశిలా నగరము ఓరంగల్లునకుదప్ప మరియొక నగరమునకుఁ జెల్లదు. భాగవతము అంకితమునుగోరిన సర్వజ్ఞసింగభూపాలుఁడుగూడ నటుకు మిగుల చేరువలోనున్న రాచకొండ నరిపాలించువాఁడు. భాగవతభ్రష్ట భాగములు పూరించినవారును ఓరంగల్లు సమీపవాసులు. బమ్మెరయను గ్రామము ఓరంగల్లునకు దక్షిణము ౨౦ మైళ్ళదూరమున నున్నది. చరిత్రకారులందరు పోతనామాత్యుడు బమ్మెరనివాసియనుటలో నేకీభవించియున్నారు. ఈవిషయములో విశేషాంశములు నాదగోరువారు మేమువ్రాసిన భాగవతపీఠికను బఠింపజను

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ము. సహజపాండిత్యుడగు పోతనామాత్యుని పదాంకములచేఁ బునీతమైన యీపుణ్యభూమిని బుణ్యక్షేత్రముగా భావించి యాంధ్రమహాజనులు సందర్శించి కృతార్థులగుట యుక్తము. పోతనామాత్యునిగూర్చిన విషయములింకఁ బెక్కులిటు బరిశీలింపవలసియున్నది.

ప్రతాపరుద్ర చక్రవర్తి:— (క్రీ. శ. 1295-1321) కాకతీయసామ్రాజ్యనాటకమీ రాజన్యపాత్రముతో విషాదాంతముగ ముగిసినది. రుద్రమదేవి దౌహిత్రుడగు నీప్రతాపరుద్రచక్రవర్తికి దాను చిరకాలము పరిపాలించిన రాజ్యమునొసంగి పట్టాభిషిక్తునిగాఁ జేసెను. ప్రతాపరుద్రుఁడు పరాక్రమశాలి. శూరచూడామణియు నగుటచే దనరాజ్యము నంతయు నేకచ్ఛత్రముగా బరిపాలింపసాగెను. ఈరాజన్యుడు కళలుమిగుల నభివృద్ధిలోనికిఁ దెచ్చి కవుల సత్కరించి రాజ్యనైపుణ్యము వృద్ధిచేయుచు పెక్కండ్రురాజుల సామంతులుగా జేసికొని యేకహేలగ రాజ్యమేలుచుండ నీతనిశౌర్యము నోర్వలేక ఢిల్లీని బరిపాలించు మహమ్మదీయులు కాకతీయసామ్రాజ్యమును ముట్టడింప దాడివెడలసాగిరి. మహమ్మదీయులు తుంతల మహారాష్ట్రదేశము లేకచ్ఛత్రాధిపత్యముగఁ బాలించి దేవగిరిపాలకుడగు రామచంద్రదేవుని ముందుగ లోబరచికొని యేకశిలా నగరముపై స్వతంత్రముగ దాడివెడలసాగిరి. పలుమారు దాడువెడలి మహమ్మదీయులు విఫలప్రయత్నులయ్యు నిరాశనొందక కడకు ఏకశిలానగరమును ముట్టడించి ఆంధ్రరాజభూషణుడు ఆంధ్రనగరాధిపతియునగు ప్రతాపరుద్ర చక్రవర్తిని ఢిల్లికి జీవగ్రాహిగఁగొనిపోయిరి. అంతతో నాంధ్రసామ్రాజ్యము ఆంధ్రుల యైశ్వర్య జీవనము. ఆంధ్రప్రత్యేక వ్యక్తిత్వమంతరించెను. ఓరుగంటిలోని రత్నములు ద్రవ్యము యథేచ్ఛగ మహమ్మదీయులు కొన్నిమాసములు ప్రయాణముచేసి పశువులపై ఢిల్లీకిఁజేర్చిన ఆంధ్రవాఙ్మయము నుద్ధరించినవాడు, ఆంధ్రజాతికి పేరు దెచ్చినవాడునగు ప్రతాపరుద్రుడు క్రీ. శ. ౧౩౨౧ లోఁ జెరలో బంధింపబడెను. రామగిరిచెంత ప్రతాపరుద్రుని విడిపింపవచ్చిన ఆంధ్రసైనికులకు మహమ్మదీయులకు సంకులసమరము జరిగెను. ఈసంగ్రామమున విజయమై ఆంధ్రుల మహమ్మదీయ శిబిరముల వెదకినగాని ప్రతాపరుద్రుఁడం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తమవారున్న దొంగతోట్లవలనుండి ఢిల్లీకి జేర్పబడెను. కడకు ప్రతాపరుద్రు
ని ఢిల్లీసులతాను విడచిపెట్టెనని యందురుగాని రాజ్యానుబంధనానంతర
మేలినటులాధారములులేవు. పిడుగుపడినను కొక్కు జెదరని ఓరుగంటి
కోట మహమ్మదీయులచే భేదింపఁబడుటయు సంతర్విరోధము లెరుంగని
యాంధ్రులు పరదాస్యమునకు పాలుపడుటయుఁ ప్రతాపరుద్రచక్రవర్తి
సామ్రాజ్యచ్ఛత్రచ్ఛాయచేఁ జల్లగనున్న యాంధ్రదేశము (ద్రవిడ
కర్ణాట ఓఢ్రదేశములు) మహమ్మదీయాధిపత్యమునకు లోనగుటయుఁ
గాలమువలన గలిగింపబడిన విచిత్రపరివర్తనము. కాకతీయ సామ్రాజ్యము
అనుశీఘ్రతతో మేము వ్రాసిన సంవత్సరాది సంచికా వ్యాసమువలన ప్రతా
పరుద్రచక్రవర్తి సంపూర్ణజీవితము సంగ్రహముగా దెలియగలదు.

ప్రోలరాజు:— (క్రీ. శ. 1100-1140) ఈయన ఆంధ్రసామ్రాజ్య స్థాపకు
డు. మొదట నీప్రోలరాజు కళ్యాణపుర చాళుక్యులవద్ద సేనానాయకు
డుగనుండి పిమ్మట స్వతంత్రము ప్రకటించి హనుమకొండలో రాజ్య
మున్ స్థాపించెను. ఇతడు జైనమతాభిమాని. రాజ్యస్థాపన సందర్భమున నీత
నిని తైలపదేవుడు గోవిందరాజు గుండరాజు జగద్దేవుడు లోనగు రాజ
న్య లెదిరించి పరాభూతులైరి. ఈనృపాలుని మరణము చాలవిచార
కరమైనది. ఇతనికి చిరకాలమున కొక తనయుడుగలుగ నాతనికి రుద్రదే
వుడని నామకరణము గావించి జాతకర్మాదులు గావించుతరి సిద్ధాంత
జ్ఞులు రాజన్యా! నీకుమారునిచే మరణింతువనిరట. వెంటనే ప్రోలరా
జు తన తనయుని రహస్యముగ శివాలయమునకంప నర్చకుడు బాలుని
పోషింపసాగెను. ప్రోలరాజు దేవదర్శనమునకేగినతరి రుద్రదేవుండాల
యమున నిదురించుచుండెను. ప్రోలనృపాలుఁడు ప్రమాదమున నా బా
లుని త్రొక్కగనే వాలుదీసికొని రుద్రదేవుడు ప్రోలరాజును బొడిచె
ను. వెంటనే ప్రోలరాజుపడిపోయి సామంతులను మంత్రిసేనానాయ
కులను బిలిపించి రుద్రదేవుడొనరించినది విధియనియు నాతని రాజుగ నొ
నరించి ప్రేమింపుడనియుఁ దెలిపి ప్రాణములను విడచెను. నాటనుండి
రుద్రదేవుడు పితృరాజ్యమునకువచ్చెను.

బేతిరెడ్డి:— ఇతఁడు రేచర్ల గోత్రుఁడగు వెలమవీరుఁడు. ప్రఖ్యాతపు బొ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ర్పలి వెంకటగిరి, జటప్రోలు సంస్థానముల మూలపురుషుఁడు. కాకతీయగణపతిదేవుని కాలమున నితఁడు సేనానాయకుఁడుగనుండి పిల్లలమర్రికి చెంతనున్న ఆమనగల్లుదుర్గమును బరిపాలించుచుండెను. ఆసమీపమునకు వేటకుఁబోయినపుడు కారుమబ్బు లావరించి గొప్పవర్షము వచ్చుటచే నొకమర్రిక్రింద నొకడె విశ్రమింప నొకశిలాశాసనము గానవచ్చెను. అందు వటవృక్షమూలమున ధనమున్నటుల వ్రాసి చేత్రిరెడ్డి వెంటనే తన ఖడ్గముతో నాప్రదేశముత్రవ్వి ధనము దీయబోవ బేతాళుఁడు భయంకర రూపముతో బ్రత్యక్షమై యాటంకపరుపఁ బరాక్రమించి బేతాళుని చేత్రిరెడ్డి నఱుకఁ జొచ్చెను, ఆవెలమవీరుని పరాక్రమమునకు నచ్చెరువంది బేతాళుఁడాధనము స్వాధీనపఱచి ఖడ్గముల నొసంగి యదృశ్యమయ్యెను. ఈయంశము నాలించి గణపతిదేవుఁడు చేత్రిరెడ్డిని రావించి బేతాళనాయకుఁడను బిరుదనామము నొసంగి వస్తువాహనములొసంగి గౌరవించెను. గణపతిదేవుఁడొసంగిన ఖడ్గము బేతాళుని నఱకఁబోయిన ఖడ్గము చేత్రిరెడ్డివంశజులగు వెంకటగిరి రాజులవద్ద నేఁటికి బూజింపబడుచున్నవి. చేత్రిరెడ్డి యాధనముతోఁ బిల్లలమఱ్ఱిలోఁ బెక్కుదేవాలయములఁ గట్టించెను. ఈచేత్రిరెడ్డికి చెవిరెడ్డియను నామాంతరముఁగలదు.

బ్రహ్మసేనాని:— ఈయన వెలమవీరులలోఁ బూజ్యుడు. రేచర్ల గోత్రియుఁడు కాకతీయప్రోలరాజుకంటె చాలపూర్వమున నితఁడు సేనానాయకుఁడుగనుండి కాంచీనగర కవాటములను ఛేదించి యప్పటి కాకతీయ రాజన్యునకు గాంచీనగరలక్ష్మిని గైవసము గావించెను. ఈబ్రహ్మసేనాని విజయకథలు గాని అప్పటి కాకతీయనృపుల జరిత్రము గాని తెలియదు.

బ్రహ్మయ్య:— ఇతని సంపూర్ణనామము గుండాబ్రహ్మయ్య. ఈయని శరణాగత రక్షణ బిరుదాంకుడు గణపతిదేవుని నగరున జోరుడు ప్రవేశించి సొమ్ముగొనిపోవుచుండ రక్షకభటులది కనుగొని చోరుని వెంటనంటిరి. కర్తవ్యము తెలియని చోరుడు బ్రహ్మయ్యను శరణుగోర నాతఁడభయహస్తమొసంగెను. రక్షకభటులీయంశము రాజున కెఱింగింప నాతఁడు బ్రహ్మయ్యను రావించి చోరుని స్వాధీనపరుపుమనికోర బ్రహ్మయ్య తన వ్రతము నెఱింగించి చోరుని స్వాధీనముచేయుట కిష్టపడననియుఁ జోరు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వాని విధింపదలచి తిరిగి తనను విడింపుమనియు రాజన్యుని గోరెను. గణపతిదేవుడు గవిని చెర్లచెంత శరణాగత రక్షణ పరాయణుండగు గుండా బ్రహ్మయ్యకు కొలుకలను వేయించెను.

భద్రాద్రి:— గోదావరి తీరమునందున్న యొకదివ్యక్షేత్రము. ఇటనున్న పర్ణశాలయె శ్రీరాముని పర్ణశాలయనియు శ్రీరామాదులు విహరించిన ప్రదేశమిదియేనని చరిత్రకారుల యభిప్రాయము. భద్రాద్రిలోని దేవతావిగ్రహములు పూర్వము అరణ్యములోనుండగా బోకల దమ్మక్క యను వృద్ధురాలు తెప్పించి యాలయము గట్టించెననియు నాయాలయమును రామదాసు సర్వవిధముల నభివృద్ధిలోనికి దెచ్చెననియు జెప్పుదురు. రామదాసు బంధింపబడు నాటికి నాలయశిఖరము ఆరంభమై కాలేదనియు, దిమ్మట శిఖరనిర్మాణము జరిగెననియు వినుచున్నారము. శ్రీరాముల సన్నిధిలో నేటికి బోకలవారి గోత్రనామము చెప్పుచున్నారు. రామదాసుగారు వేయించిన శాసన మఖిలమగుటచే నీటీవలివారు దాని ప్రతియంతరము మరల జెక్కించిరి. కాని యందు గాలవ్యత్యాసము గలదు. పరమ పావనమగు నీభద్రాద్రిక్షేత్రమునకు దానీషానాటనుండి నిజాము ప్రభుత్వము వారె ధర్మకర్తలు గానుండి వ్యయమును భరించుచున్నారు. భద్రాద్రికింతటి ప్రశస్తిగలుగుటకు రామదాసుగారి యసామాన్యభక్తియే కారణము.

భీమరాజు:— ఇతడు వర్ధమానపురమును బరిపాలించిన ప్రభువు. తనశాసనములలో నెంతగొప్పవాడుగ జెప్పికొనెనో యంత నీచుడుగ హనుమకొండ శాసనములో జెప్పబడియున్నాడు. వర్ధమానపురము వనపర్తి సంస్థానమునకు జెంత వడ్డెమాని యను పేరులో నిప్పుడు వ్యవహరింపబడుచున్నది. భీమరాజు కరికాల చోడునివంశములోని వాడు. ఇతడు అన్యాయముగ తైలదేవుని వంచించి కందూరురాజ్యము హరించెను. చవతితల్లిని భార్యగ గ్రహించెను. సోదరుని భోజనసమయమున విషముబెట్టి చంపించెను. రుద్రదేవ చక్రవర్తి ధాటికితండు వెఱచి బ్రతుకుము జీవుడాయని రాజ్యము భోగభాగ్యములనువదలి సిగ్గువదలి యడవికి బారిపోయెను. ఇతడు మిగుల దురాగత వర్తనుడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భీమకవి:— (క్రీ. శ. 1800–1869) ఇతనినే (వే)ములవాడ భీమకవి యందురు. ఈకవి నివాసము కరీంనగరము జిల్లాలోని లేములవాడ. దీనినే వేములవాడయని వ్యవహరింతురు. కవిజనాశ్రయము నీభీమకవియే రచించి జైనుడగు మల్లియరేచని కంకితము గావించెనని చెప్పుదురు. వేములవాడను తెలసిన "భీమేశ్వర కరుణగల్గు భీమసుకవిని" అనుపద్యము వలన నీకవి భీమేశ్వరాలయముగల లేములవాడ నివాసియని నిర్ణయింప వీలు కలిగినది. భీమకవి కర్ణాటభాషన బసవపురాణము ఆంధ్రభాషలో కవిజనాశ్రయము నృసింహపురాణము శతఘంట రామాయణము రాఘవపాండవీయము జ్యోతిశ్శాస్త్రములలో గొన్ని గ్రంథములు రచించినటుల దెలియుచున్నది గాని కవిజనాశ్రయముదప్ప నితని యితరగ్రంథము లేవియు నింతవరకు లభింపలేదు. అదియును మల్లియరేచడు రచించినటులున్నది.

భువనగిరి:— అనపోతనాయుడీ దుర్గమును బరిపాలించెను. ప్రతాపరుద్రుని కాలమునుండి యీదుర్గముండి యుండవచ్చును. దుర్గనిర్మాణము చాల విచిత్రముగానుండును. కోటగోడలు నేటి దృఢముగ గానవచ్చుచున్నవి. దుర్గముపై రాజమందిరములు కూపములుగలవు. దృఢముగ శత్రువులదృష్టి నాకర్షించునటుల నున్నయీ దుర్గచరిత్రము గ్రహింపదగిన యాధారములు లభింపలేదు. దుర్గముచుట్టు గాగిమయును గాగిమముచుట్టు మట్టికోటయు దానిలోని యగడ్తయునున్నటుల జీర్ణచిహ్నములు సాక్ష్యమిచ్చుచున్నవి. భోనదుగిరి యనునిరువురు గొల్లవాండ్రీదుర్గమును గట్టిరనియు నందుచే భోనగిరియను పేరువచ్చెనదనియు దానినే భువనగిరియని సంస్కరించిరనియు స్థానికులు చెప్పిరి.

భోగినీదండకము— సర్వజ్ఞసింగ భూపాలున కంకితమీయబడిన యొక దండకమీపేరుతో గానవచ్చుచున్నది. దీనిగూర్చిన విశేషాంశములు సర్వజ్ఞసింగ భూపతియను శీర్షికక్రింద జూడనగు

భానుసముద్రము— ఇదిహనుమకొండకు చేరువనున్న తటాకము. చిరకాలముక్రిందట నే సేనానాయకుడో యే రాజన్యుడో తననామముతో దీనిని స్థాపించెను. భానునాము డెవడో యాతనికులశీలము లెట్టివో నేటివరకు దెలియవచ్చుటలేదు, తటాకమాత్రము కాకతీయ సామ్రాజ్యమునకు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సమకాలికమన్న వాదొనుట సాహసము కాజాలదు.

మంత్రకూటము:— దీనిని మంథెనయందురు. ఇది గోదావరీతీరమునందున్న పుణ్యభూమి. ఇటఁగల బ్రాహ్మణులు కాకతీయ సామ్రాజ్యము నాటనుండి సర్వవిద్యాపారంగతులై రాజసన్మానము లొందుచున్నారు. వేదము శాస్త్రము సాహిత్యము నేటివఱకీ గ్రామము నాశ్రయించి దేశీయ రాజ్యములు, జాతీయవిద్యలు నశించినను గౌరవస్థానముతో నున్నది. ఈస మంత్రకూటమును బరిపాలించుగుండరాజు కాకతీయులకు సంకితుఁడుగా కరుగఁబడుటచే బ్రోలరాజు వద్ద సేనానాయకుఁడుగానున్న కామసేనాని వానినివధించెను. గుండాధిపుని ప్రత్యేకచరిత్రము లేక బరిశోధితము కాలేదు. ఒకానొకరు మంథెన సూజవీటివద్ద కృష్ణామండలములో నిదని వ్రాసియున్నారు. ఇది విచారింపక నిజామురాష్ట్రములోని మంథెనకుగలచరిత్ర ప్రాముఖ్యము గమనింపక వ్రాసిన వాక్యమగుటచే దానిని విమర్శించుట తవిలేనిపని.

మట్టపల్లి:— కృష్ణాతీరమునందు పల్నాటి తాలూకాకు సరిహద్దునయున్న నృసింహక్షేత్రము. దివ్యస్థలము. ఇచటిస్వామి స్వయం వ్యక్తుడని ప్రజావిశ్వాసము. దర్శనీయమగు క్షేత్రము. ఆస్తికులగు భక్తులెడతెగక వచ్చి దర్శించి పోవుచుందురు.

మడికిసింగన:— (క్రీ.శ. 1390–1440) ఈకవి ఏలూరుచెంతనున్న పెద్దమడికి నివాసియయ్యు గోదావరీతీరమున గరిమునగరమునకుఁ జేరువనున్న సబ్బినాటి రాష్ట్రములోని రామగిరిని బరిపాలించు ముప్పదినాయకునివద్ద కందమంత్రి వద్ద నాస్థానకవిగనుండి గౌరవములనంది యచటనే వృత్తుల సంపాదించికొని నిలచిపోయెను. ఈతనికవితలో బమ్మెరపోతన పద్యములవంటి పద్యములు పెక్కులుగలవు. భాగవతము దశమస్కంధము ద్విపదగ నీకవి వ్రాయుటచేతను భాగవతభ్రష్టభాగము పూర్తిచేయుటకుద్దేశించుటచేతను నీకవిరాజు పోతరాజున కీవలివాఁడని నిశ్చయింపవచ్చును. ఈతనికవిత మనోహరమగు ధారతో శ్రావ్యముగనుండును.

మల్లారెడ్డి:— (క్రీ.శ. 1520–1580) ఈకవిరాజు పాకనాటిరెడ్డి. శైవుడు. నిజామురాష్ట్రములోని బిక్కవోలురాజధానిగఁజేసికొని మహమ్మదీ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యొలకడ సామంతుడుగానున్న కామిరెడ్డికి సహోదరుడు. కవివంశీయులిప్పుడు దోమకొండ సంస్థానాధిపతులై నివసించుచున్నారు. షట్చక్రవర్తి చరిత్రము, శివధర్మోత్తరము, పద్మపురాణములను సత్సుగ్రంథములు రచించెను. ఈకవిరాజు పేరుతో గట్టబడిన పేటయొకటి బిక్కనవోలు ప్రాంతమున మల్లారెడ్డి పేటయను పేరులో గలదు. గోదావరి మండలములోని బిక్కనవోలు నివాసియనియుం బాటరెడ్డియై యుండవచ్చునని యుం గవుల చరిత్రములోనున్న యంశము ప్రమాదమని యాచార్య గారు ఒప్పుకొనియున్నారు. మల్లారెడ్డియే గాక తద్వంశీయులగు కృతులొసంగిన పట్టమెట్ట సరస్వతి సోమయాజి ఈసోమసాధకవి రామాళ లక్ష్మీప్రసన్నకవి దోమకొండ ప్రాంతనివాసులె. మల్లారెడ్డి కవిత్వము మధురముగ నిర్దుష్టముగనుండును. రెడ్డిరాజన్యులలో నీతని తొలికవిగా జెప్పవచ్చును.

మాధవరాయలు:— (క్రీ. శ. 1570 1620) చంద్రికాపరిణయమను ప్రౌఢప్రబంధమును వ్రాసిన కవిరాజు. ఇతడు రేచెర్లగోత్రుడు. వెలమవీరుడు. సర్వజ్ఞసింగభూపాలుని వంశీయుడు. వసుచరిత్రము వ్రాసిన భట్టుమూర్తి కించుక యాకలనో సమకాలికుడుగనో యున్నవాడు. చంద్రికాపరిణయములో నాలుగవ యాశ్వాసమంతయు యమకములతో మనోహరముగ నున్నది. గ్రంథశైలి నిర్దుష్టమై చిత్రకవితా శోభితమై వసుచరిత్రము వలెనే యున్నది. కవిరాజు సంస్కృతాంధ్రములలో నిరర్గళమగు పాండిత్యము గలవాడు. కవిత నారికేళపాకముగ వర్ణనములందు కదళీపాకముగ కథాంశములందు గానవచ్చును. ఈ మహోత్కృష్టగ్రంథమును రచించిన మాధవరాయకవి జటప్రోలు సంస్థానమును పరిపాలించిన ప్రభువు. కవివంశజులగు రాజాసురభిమాధవరావు బహద్దరు, కొల్లాపురాధీశ్వరులీ గ్రంథము సమీచీనమగు వ్యాఖ్యతో నచ్చువేయించి భాషాపరిచితుల రుచితముగ నొసంగుచుం దనయౌదార్యము సాటుచున్నారు.

మేడరాజు:— ఈతడు ప్రోలరాజు కాలమున యువరాజుడుగనుండి పాకాల తాలూకాలోని తురువపట్టి మొదలుకొని గోదావరితీరమునగల దేశమును బరిపాలించుచుండెను. [illegible] ము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

త్రియుగు నాగదేవరాజు పూర్వ్యజనేశ్వరాలయము నిర్మించి శాసనంబులను జెప్పుకొనియున్నాడు. మేడరాజు హైమవతాధిపతిని. మాధవవర్మవంశమున జన్మించినవాఁడు. ఈ రాఁడు కాకతీయసామ్రాజ్యమునకు లొక్కొంక కాల కాలము స్వతంత్రుడుగానుండి వార్ధకములో రుద్రదేవునిచే నోడింపబడెనటులఁ గొన్ని యాధారములచే నిశ్చయింపవచ్చును. మేడరాజు శాసనములు పానాల తాలూకాలో నున్నటుల విని యున్నారము. ఈరాజు నిజాము రాష్ట్రమునందున్న చరిత్రకారుల నిర్ణయింపఁదగినవారైరి.

మైలారు దేవుడు:—అయినవోలులోని మైలారు దేవళమునుగూర్చి తెలిసికొని యున్నారము. ఒరంగల్లులో నొక మైలారు దేవాలయమున్నట్లును మైలారుభటులు ఉత్సవములలో సాహసకృత్యములు గావించినటులు క్రీడాభిరామములో గలదు. సామ్రాజ్యముతోపాటు ఓరుగల్లుకూడ విచ్ఛిన్నమగుటచే మైలారుదేవాలయము దృగ్గోచర మగుట లేదు. శిథిలములై కానవచ్చు నాలయములలో నేది మయిలారు దేవాలయమో నిర్ణయించుట యసాధ్యము. మయిలారుభటుభక్తిపరతంత్రులైవీరావేశముతోఁ గావించు సాహసకృత్యములు నాటి యుగ్రంథములలో నిలచియున్నవి.

మాధవవర్మ:—కందారము రాజధానిగఁ జేసికొని రాజ్యమేలుచున్న సోమభూపాలుఁడు బల్లహునిచే వీరమరణమునొందెను. గర్భవతియగు నితనిభార్య సిరియాలదేవి గర్భమును గాపాడుకొనఁదలఁచి ఎనుకదేవరాజు పరిపాలించు హనుమకొండకుఁ జేర మాధవశర్మయను బ్రాహ్మణునింట చిరకాలము వసించి నానావస్థలతో నైనివసింప బల్లహుఁడు హనుమకొండకేఁ యెఱుకపని తోబుట్టువైని సిరియాలదేవిని బంధింప యత్నించెను. అపుడు మాధవశర్మ యనెడు బ్రాహ్మణుఁడు బల్లహునిచెంతకేగి యామె సోమదేవుని భార్యయగు సిరియాలదేవి కాదు. మాయానుబడుచు. బలవంతముగా గొనిపోవుట యక్రమమని ఘోషింప బ్రాహ్మణశాపమునకు వెఱచి బల్లహుఁడు వెడలిపోయెను. ఒక శుభముహూర్తమున సిరియాలదేవి మాధవవర్మను గనెను. ఇతఁడు ప్రచ్ఛన్నముగ హనుమకొండలో నబ్రాహ్మణగృహమునఁ బెంపఁబడి నిత్యము పద్మాక్షినిసేవింపసాగెను. పద్మాక్షి బాలునిభక్తి కచ్చెరువొంది ఖడ్గానికము లొ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంగి యాశీర్వదించెను. మాధవవర్మ పితృహంతకుడగు పల్లవుని నిర్జింపదలంచి యంతసైన్యమును సమకూర్చుకొని పితృరాజ్యము నాక్రమించుకొని పల్లవునిరాజ్యము నాక్రమించి స్వతంత్రుడై చిరకాలము రాజ్యము పరిపాలించెను. మాధవవర్మ ధర్మస్వభావుడై, తనకుమారుని నొకతప్పునకై చంప దేవతలు సువర్ణవర్షమును గురిపించిరని బెజవాడలోఁ బల్లకేశ భూపాలుండు వేయించిన యొక శాసనములోఁగలదు. మాధవవర్మ చరిత్రమును తెలుపుశాసనము లింకను బరిశోధింపబడలేదు. ఇతని జీవితము మేము వ్రాయుచున్న "ఆంధ్రరాజులు" అను గ్రంథమునఁ గలదు.

యాదగిరి:— ఆలేరు స్టేషనునకు సమీపమునందున్న యొక నృసింహక్షేత్రము. దేవుఁడు శైలముపయినొక చిన్నగుహలో నున్నాడు. ఈదైవము గోలకొండ ప్రాంతములను బరిపాలించిన వెలమవీరులకు కులదైవమని తెలియుచున్నది. యీయాదగిరి నృసింహస్వామినిగూర్చి వెక్కండ్రు మరింగంటివారను వైష్ణవకవులు కీర్తనలు పద్యములు వ్రాసియున్నారు. ఒక వైష్ణవకవి యాదగిరి నరసింహాయను మకుటముతో నొక శతకమీ దైవమునుగూర్చి వ్రాసియున్నాడు. నిజామురాష్ట్రీయులు ఈదేవునెడ నిరంతర భక్తివిశ్వాసములు జూపుచున్నారు.

రామప్పగుడులు:— శిల్పమున మిగుల గీర్తిగాంచిన యీయాలయము ములుగుతాలూకాలో నున్నది. ఓరుగల్లునకు నలుబదిమైళ్ల దూరములో నున్నది. ఓరుగల్లునకు నలుబదిమైళ్ల దూరములో నరణ్యమధ్యమున నున్న యీయాలయరాజము శిల్పనైపుణ్యమునఁ జేరెన్నికఁగాంచిన దైనను దుర్గమస్థలమందుంటచేఁ జాలమందికీయాలయ ప్రాశస్త్యము తెలియదు. రుద్రసేనానియను శీర్షికక్రింద నీయాలయమునుగూర్చి కొంచెము వ్రాయఁబడును.

రుద్రదేవుడు:—(క్రీ. శ. 1140–1196) కాకతీయప్రోలరాజు కుమారుడు. పితృమరణానంతరమీ రాజన్యుఁడు ఆంధ్రరాజ్య సింహాసనమెక్కి దొమ్మరాజు మేడరాజు మైళిగిదేవుఁడు భీమరాజు తైలపదేవుఁడు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చోడోదయుఁడు లోనగు రాజన్యుల నిర్జించి పూర్వ సముద్రము వఱకు దక్షిణమున శ్రీశైలమువఱకు పశ్చిమమునఁ గల్యాణపురము వఱకును నుత్తరమున వోఢదేశమునందలి మాల్యవంతము వఱకును విస్తరింపజేసెను. పాలకులీశ సోమనాథుడీ రాజన్యుని వద్దనుండి శైవమతము వృద్ధిలోనికి వచ్చెను. అయినను మైలారుగుడియు పెంగిలిపర్ల ఏకవీరాదేవిగుడి వడ్డెపల్లి విశ్వనాథునిగుడి హనుమకొండ స్వయంభూదేవాలయము నీతఁడె కట్టించెను. ఇందు హనుమకొండదేవాలయము శిల్పమున ప్రఖ్యాతియముగ నున్నది. రుద్రదేవుని కాలమున హనుమకొండ విద్యానిలయమై మహా వైభవోపేతముగ నుండెను. కర్ణాటక సంస్కృతాంధ్రభాషలలో రుద్రదేవుఁడు స్వయముగఁ గొన్ని గ్రంథములు రచించెనఁట గాని తెలుగులో నీతిసారము మాత్రమీకవిరాజు రచించినటులఁ గనబడు చున్నది. ఈకవిరాజు విద్యాభూషణ బిరుదము వహించి తన పేరోగను కవితారంగస్థల మలంకరించి చిరకాలము జీవించెను, ఇతనికి సంతానము లేకపోవుటచేఁ గనోపత్నుఁడగు మహాదేవరాయల కుమారుడు గణపతిదేవుఁడు పిమ్మట రాజ్యమునకు వచ్చెను. రుద్రదేవుని ప్రథమ ప్రతాపరుద్రుఁడని వ్యవహరించుచున్నారు.

రుద్రమదేవి:— (క్రీ. శ 1140—1196) ఈయమ ఆంధ్రసామ్రాజ్యము మిక్కిలి నేర్పుగాఁ జిరకాలము పరిపాలించిన గణపతిదేవుని కుమార్తె. తనకుఁ బుత్రసంతానము లేకపోవుటచే గణపతిదేవుఁ డీమెకు రాజ్యము నంగీ చక్రవర్తినిగాఁజేసెను. మిగుల ప్రతాపముతో నీయమ జనుల రాజ్యము నభివృద్ధిలోనికిఁ దెచ్చెను. క్రీ. శ. ౧౧౬౧ మొదలుకొని ౧౨౭౫ వఱకీయమ రాజ్యకాలము, దేవగిరిపాలకుఁడగు మహాదేవరాయలు రుద్రమదేవి యెడ ద్వేషించియామె తీర్థయాత్రల కేగినపు డోరుగల్లు ముట్టడింపగాఁ దిగ్రహించి రుద్రమదేవి పరాక్రమము మూర్తీభవించినటుల యుగ్గ్రమున నిల్చి మహాదేవరాయల బారదోలి దేవగిరి ఓరుగల్లు సరిహద్దులలో జయస్తంభములను బాతించెను. [illegible]రుగబడిన మాండలికుల లోబరచికొని పితృరాజ్యములో నొక యడుగైనఁ బరులకై వదలనీయక పరిపాలించి తనకు మనుమఁడును ముమ్మడాంబా కుమారుడును నగు ప్రతాపరు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్రచక్రవర్తికి ఆత్మీయమగు రాజ్యము నొసంగి పట్టాభిషేకము గావించెను. రుద్రమదేవి గణపతిదేవుని భార్యయను నొకవాదము గలదు, గాని యది నిరాధారము. కొలనుపాక, పానగల్లు, మల్కాపురము శిలాశాసనములందు, సామంతశూరుడు. అని తల్లి తామ్రశాసనములందున ననసోమదేవ రాజీయము ప్రతాపరుద్ర యశోభూషణము, లోనగు గ్రంథములందు రుద్రమదేవి గణపతిదేవుని కుమార్తెయని స్పష్టముగా జెప్పబడియున్నది. రుద్రమదేవి తన రాజ్యమును విరోధిరహితముండఁ జేసికొని ఏకశిలానగరముకోట నభివృద్ధిజేసి తన పేర పెక్కు గ్రామములు నెలకొల్పెను. "మార్కొపోలో" యను విదేశీయ యాత్రికుడు రుద్రమదేవి పరిపాలనము మిగుల నైపుణ్యముగ జెసెనని శ్లాఘించియుండెను: ఈయమ పెక్కు శివాలయములఁ బ్రతిష్ఠించుటయే గాక తన పేరఁ బెక్కు గ్రామములను గట్టించెను.

రుద్రసేనాని:—ఇతఁడు రేచెర్లగోత్రుఁడగు వెలమవీరుఁడు. ఈతడు రుద్రదేవుని కాలమునను గణపతిదేవుని కాలమునను సేనానాయకుడుగా నుండెను. రుద్రదేవుడు గతించినప్పుడాతని రాజ్యము నాగతి భూపాలాదులు హరింపఁగా దానిని బునరుద్ధరించి రుద్రసేనాని గణపతిదేవున కర్పించెను. దానిచే నీతఁడు చక్రవర్తికడ మిగుల సత్కరింపఁబడి రామప్పగుడులని వ్యవహరింపఁబడు నొకగొప్ప శివాలయమును గట్టించెను. అందలిశిల్పము హనుమకొండయాలయములోని శిల్పమునకు మైచేయిగా నున్నది. త్రిభంగినృత్యములు. నాట్యవిధము పురాణకథలు సుందరీమణులమనోహరాకారములు చక్కని తీవెముడులుగల ద్వారములుగల యా గాలయ శిల్పనైపుణ్యమున కెంతయూ ప్రశంసాపాత్రముగ నున్నది. ఏడెనిమిదివందల సంవత్సరములనాఁడు తీర్చిన యీ యాలయము లోని ప్రతిమలు నేఁటికి మెఱుఁగులు తేలుచు జీవకళ లుట్టిపడుచున్నవి. కాకతీయ శిల్పములీయాలయమునఁ బరమావధినొందెను. ఈపరివారిలో

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పై యింక రెండు చిన్న దేవళ్ళములుగలవు. అవి జీర్ణదశలోనున్నవి. సమీపారణ్యముక్రింద లెక్కకుమించి చిన్నచిన్న శివాలయములు గలవు, నాయకమణివలె మధ్యనున్నయాలయ శిల్పమె ప్రశంసాపాత్రమయినది. ఇది రుద్రసేనాని శాసనముగలదు. ఆలయము నిర్మించిన రుద్రసేనానియై యుండ రామప్పగుడియను పేరేల వ్యవహారమునకువచ్చెనో నిర్ణయింప వీలుగాకున్నది. ఆలయమునకు కించుక దూరమున పాకాలచెరువును మించిన గొప్పతటాకముగలదు. రెండుకొండలకట్టి గొప్పకట్టపోసి యీచెరు వేర్పరుపబడినది. చెరువుకట్ట కొండవలె సన్నతముగ దృఢముగనున్నది. కట్టప్రారంభమున నంత్యమున రెండుశివాలయములు గలవు. చెరువునకు గండియేర్పరచుటకు నొకకొండ మైలుపొడుగున ఖండింపబడినది. ఇదిచూచి యానందింపవలసిన చిత్రము. ఆలయము దర్శనీయ ప్రదేశములలో నొకటి.

విద్యానాథుఁడు:— ఈమహాకవి ప్రతాపరుద్ర యశోభూషణమను అత్యుత్తమగ్రంథమును సంస్కృతభాషలో రచించి కాకతీయుల ప్రతిష్ఠ చిరస్థాయిగావించిన ధన్యుఁడు. దీనినే ప్రతాపరుద్రీయమందురు. ఆంధ్రభటులయొక్కయు ఆంధ్రనగరముయొక్కయు ఆంధ్రరాజన్యులయొక్కయు కీర్తి ఆంధ్రేతరుల రసనాంచలముల నాఁటినుండి నేటివఱకు కనటింపఁజేసియున్నాఁడు. ఇందుఁ గావ్యాదులకుఁ గావలయు నలంకారపరికరములు ప్రధానదృష్టితో సేకరింపబడినను చరిత్రజిజ్ఞాసువులకుఁ జారిత్రకవిషయములు చాలినన్ని లేకపోలేదు. హాల్టజుఅను శార్మణ్యపండితుఁడీ గ్రంథసహాయమున రుద్రమదేవి గణపతిదేవునిభార్యకాదు కొమార్తెయని సాటఁగలిగెను. ఏనాటికైన కాకతీయసామ్రాజ్య చరిత్రము లభింపవలసిన యదృష్టము భావికి లభించునేని తద్గ్రంథ నిర్మాతలకీ గ్రంథరాజము చారిత్రక మాతృభిక్ష పెట్టగలదు. ఈమహాకవికి విద్యానాథనామము బిరుదనామము కావచ్చును. నిజనామ మింతవఱకు వ్యక్తమగుటలేదు. ఈకవిగ్రంథము లింక నెన్ని భాషాగర్భమున నిండియున్నవో!

లేములవాడ:— ఇది సైబాములో కరీమునగరమునకు మూడామడల దూ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రమణీయమున్న శివక్షేత్రము. ఇట చాళుక్యుల శాసనములు పెక్కులుగలవు. రాజరాజేశ్వరాలయము దర్శనీయమైనది. ఇందు జైనవిగ్రహములు శైవాలయములు విష్ణుదేవాలయము మహావీరుల సమాధిగలవు. రాజరాజను చాళుక్యనృపాలుని ప్రాచీనశాసనము మరికొన్ని పూర్వశాసనములిచటఁ గలవు. దేవాలయమునకంటి యొకతటాకము గలదు. ఆలయవిశాలాణము మనోహరముగ నున్నది. పూర్వమిది యొక జైనాలయమేమో యని యనుమానింపదగిన యవశేషములు పెక్కులుగలవు. శాసనములలో నీగ్రామము లేంబలవాడయని చెప్పబడియున్నది. సారంగధరు డిచటి వాఁడనియు నాంపల్లియను సమీపపల్లె చెంతఁగల కొండపై వానిని ఖండించిరనియు సారంగధర చరిత్ర మిచటి యంశమేయని స్థానికుల యభిప్రాయము. ఇట భీమేశ్వరాలయము మిక్కిలి గొప్పది గలదు. ఆలయముఖభాగము మహోన్నతముగ చాళుక్యశిల్పముల కనురూపముగ నున్నది. భీమకవి కీగ్రామమే జన్మస్థలమని తత్తజ్ఞుల తలంపు. భూగర్భమునందును గ్రామమునందుఁ బలుతావులను జైనవిగ్రహములు లెక్కకు మించి కానవచ్చుచున్నవి. సమీపమున జైనమతస్థులగు బాంధులు కలరు. ఇందుచే లేములవాడ యొకానొక కాలమున జైనక్షేత్రముగనుండి కాలక్రమమున శైవక్షేత్రమైయుండునని తోచును. వేమనచరిత్ర వ్యాఖ్యాతలలో నొకరి లేములవాడ నివాసి. దీనిని మేము వేములవాడయనిసహితము వ్యవహరించెదరు.

వర్ధమానపురము:— కాశ్యప గోత్రులు సూర్యవంశజులగు చోడరాజుల రాజధాని. భీమరాజు గోకర్ణుగలని చేసినధర్మములు తెలుపు శాసనము లీప్రాంతములలోఁ గలవు. క్రమముగా నీవర్ధమానపుర చోడులు కాకతీయులకు సామంతులైరి.

శివదేవుఁడు:— (క్రీ. శ. 1200-1270) ఈయనకే విశ్వేశ్వర శివదేశికు డందురు. ఈమహానుభావుఁడు సర్వశాస్త్ర పారంగతుఁడై శ్రీగోసంగి శ్రీశైలము, పుష్పగిరి లోనగు మఠముల కధికారిగనుండి మిక్కిలి ప్రఖ్యాతిగాంచెను. గణపతిదేవునకీతఁడు దేశికుఁడు. ఆంధ్రమునఁ బురుషా సారమను గ్రంథము [illegible] పాడుకగలదు. ఈయన రుద్రమ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దేవి కాలమునందు సహితము జీవించియుండెను. మల్కాపురశాసనములో విశ్వేశ్వరాలయము కట్టించి యొక సత్రము ప్రసూతి వైద్యశాల యేర్పఱచి మఱియొక విశ్వేశ్వర శివదేశికులు గలరు. ప్రథముడు గణపతిదేవుని కాలమునందు ద్వితీయుఁడు ప్రతాపరుద్రుని కాలమునందుండియుండిరని చరిత్రకారులు విశ్వసించుచున్నారు.

శ్రీనాథమహాకవి:— (క్రీ. శ. 1385-1475) పదునేనవ శతాబ్దమున నున్న మహాకవి. ఇతఁడు రాచకొండ పరిపాలించు సర్వజ్ఞభూపాలుని వద్ద తనపాండిత్య ప్రకర్షఁజూపి మిగుల మన్ననఁబొందెను. వల్లభామాత్యుని పేరనున్న క్రీడాభిరామము నీతఁడె రచించెనని కొందఱు పరిశోధకులు వ్రాయుచున్నారు. ఇందులకు వారుచూపు సాధారణములు తృప్తికరముగ లేవు. పోతరాజు భోగినీదండకము రచించి సింగభూపాలుని యాస్థానమున ప్రవేశము బాల్యమున గల్గించుకొన్నవాఁడగుటచేతను శ్రీనాథుడు సింగభూపాలునిచే సత్కారాదికము లొందినవాడగుటచే వీరిరువురు సమకాలికు లనుటకు సంశయము లేదు. విజామూర్ధేశములో ప్రాగ్భాగమునకు శ్రీనాథ సీమయని పేరుగలదు. శ్రీనాథుని దౌహిత్రసంబంధులగు శ్రీనాథునివారను నియోగులు కంభముమెట్టు ప్రాంతములలోఁ గలరు. శ్రీనాథుని వేంకటరామకవి తన యర్యారాయ చరిత్రములో శ్రీనాథకవి వార్ధకములో కుమార్తెయింట నివసించుటచేత నామయావంశీయులకు శ్రీనాథునివారను నింటిపేరువచ్చెనని యిదా దాసానాంశీయుఁడనని చెప్పుకొన్నాఁడు. దీనిచే ఒరంగల్లు ప్రాంతములకు శ్రీనాథునకు సంబంధమున్నమాట వాస్తవము. శ్రీనాథుఁడు పోతరాజు దర్శించిన సర్వజ్ఞ సింగభూపాలుఁడు అనపోతనాయకుని కుమారుఁడేగాని వేరొకడుగాడు.

సర్వజ్ఞసింగభూపాలుడు:—(క్రీ. శ. 1470-1410) ఈతఁడు సార్ధకబిరుదాంకితుఁడు. సమస్తవిద్యాపారంగతుఁడు. శ్రీనాథునంతటి కవికిఁ గంపము జనింపజేసిన విద్యారాసి. ఈరాజన్యునకు సర్వజ్ఞబిరుదము లేదనియొక వాదముగలదు. చాటుపద్యములందెగాక సర్వలక్షణసారసంగ్రహము చంద్రికాపరిణయము రంగారాయచరిత్రము చంపూరామాయణ వ్యాఖ్యలలో సింగభూవిభునకు సర్వజ్ఞబిరుద మున్నటులఁ జెప్పబడియున్నది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నేఁడు కనఁబడెడి పరిపాలకులఁదేరను సూర్యదృష్టితోఁ బిలకించుటసామాసము. పిల్లలమఱ్ఱి బేతిరెడ్డికి నేఁడవపుత్రుఁడు సర్వజ్ఞసింగ భూపాలుఁడు. సోమకుల పరశురామ బిరుదాంకితుఁడగు అనపోతనాయని కుమారుఁడు. క్రీ. శ. ౧౩౮౦ మొదలు ౧౪౨౫ వఱకు నీతఁడు రాజ్యమేలె. శ్రీనాథునకు వేదాంతదేశికులకు పోతరాజునకు సమకాలికుఁడైయుండెను. ఈ సర్వజ్ఞసింగభూపాలుఁడె భోగినీదండక కృతిభర్త యగును. రసార్ణవసుధాకరములో సింగభూపతి జనని అన్నపూర్ణాదేవియనియు భోగినీదండకములో పోతమాంబయనియుఁ జెప్పఁబడుట వ్యక్తస్తనగ మన్నను నామాంతరమున్నదని తెలఁగుమేని మిగిలిన యంశములన్నియు సరిపోవుచున్నవి. సర్వజ్ఞసింగభూపాలుఁడు రసార్ణవసుధాకరమను నలంకారశాస్త్రమును రచించెను. వ్యాఖ్యాతృశిరోమణియగు మల్లినాథసూరియందుండి పలుమఱు నుదాహరణములు తీసికొనియున్నాఁడు. మల్లినాథుని సోదరుఁడగు పెద్దిభట్టు సర్వజ్ఞసింగభూపతివలనఁ గనకాభిషేకము పొందెనని యొకవార్తగలదు. "సర్వజ్ఞసింగస్య విభోర్వాగ్ధం వైదుష్యమేకం విదుషాం సహాయం" అను వాక్యోక్తి వలనఁగూడ సింగభూపతికి సర్వజ్ఞబిరుదము కలదని స్పష్టమగుచున్నది. సర్వజ్ఞసింగభూపాలుఁడు సాహిత్యవినోదములతోఁ గాలయాపన మొనరించుచు సంగ్రామములు మాని శాంతముగ జీవించెననియు నీయవకాశముఁజూచి యవనులు రెడ్డివీరులు విస్తృతమగు నీతని రాజ్యమునఁ గొన్ని భాగము లాక్రమించుకొనిరనియుఁ దెలియుచున్నవి. సర్వజ్ఞుని విజయయాత్ర విజయములు పరాక్రమములు తెలుపు లిఖితాధారములు శాసనము లింతవఱకు లభింపలేదు.

సిరిసాల దేవి:____ ఈయమ చరిత్రము క్లుప్తముగా మాధవశర్మను జెప్పినపుడు చెప్పబడియున్నదిగాన నటుఁ గాంచనగును.

సిద్ధేశ్వరుడు:— హనుమకొండకోట మైదానములోనున్న యొక దేవాలయమున నీదేవుఁడు కలఁడు. పూర్వమిది జైనాలయము. మతకలహములలో జైనులఁ బట్టునప్పుడు పాశుపతులీదేవళము నాక్రమించుకొనిరి. ఇది జైనదేవాలయమని సాటుదగిన యాధారములు పద్మాక్షి సందర్భమునఁ జెప్పితిమి. ఈ ప్రాచీనాలయము చెంత మనోహరమగు నొక కోనేటుగలదు. మధ్య

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నొక చిన్న మండపముగలదు. ఏకాలమున నిది శివాలయముగ మార్చబడె నో తెలియవచ్చుటలేదు.

స్వయంభూదేవాలయము:— కాకతీయులకు స్వయంభూదేవు డిష్టదైవమని ప్రతాపరుద్రీయమునందుఁ గలదు. ఓరుగల్లులో నమహావిభవంతమగు స్వయంభూదేవాలయము కలదు. ఇప్పుడది పూర్వవైభవముఁ గోల్పోయి యూరు వెలుపలనున్నది. హనుమకొండలోని రుద్రదేవుఁడు కట్టించిన వెయ్యిస్తంభముల శివాలయమును స్వయంభూదేవాలయమని వ్యవహరించుచున్నారు. ఈ దేవాలయమునందు శిల్పము మనోహరముగ నున్నది. ద్వారబంధముపైనఁ జెక్కఁడఁబడిన లతలు స్తంభములపైఁగల విగ్రహముల యందును వంశీశ్వరుల మహాజనసౌందర్యము ప్రశంసాపాత్రమయినది. ఈ దేవాలయ ప్రాంగణమునందే రుద్రదేవునిచే స్థాపింపబడిన గొప్ప శాసనముగలదు. ఇందుఁ బెక్కు విజయకథలు కలవు. ఆలయము ప్రాయిగడ్డలవలె మూడు దేవళములతో సంధింపఁబడియున్నది. ప్రత్యాలయ ద్వారములందుఁ జెక్కిన తీగపనులు మకరములు సింహాదికములు జీవకళ ఉట్టిపడునటులఁ జిత్రింపబడియున్నవి. మండపస్తంభములు నల్లగ మెరుగులు దేరుచు మిగుల మనోహరముగనున్నవి. ఆలయము మండపము చాలవరకు భిన్నమయినది. విగ్రహములు పెక్కులు వికలము గావింపబడినవి ప్రాచీన శిల్పవైభవమును గాంచి హింపబడినన్ని చిహ్నములు మాత్రము నేటికి మిగిలియున్నవి. జీర్ణాలయమును భద్రము చేయుటకు ప్రపతలవహించిన నిజాముప్రభుత్వమువారు విరాళము నొసఁగి బాగుచేసియున్నారు. రుద్రదేవుని శిల్పాలలో నిది ముఖ్యమైనది.

హనుమకొండ:— ఇది ఓరుగల్లునకు మిగులఁ జేరువలోనున్న నగరము. ఇందు జీర్ణాలయములు కొండపై నొక జీర్ణదుర్గశాసనాదికములు గలవు. పద్మాక్షి జంబుకేశ్వరుఁడు. సిద్ధేశ్వరుఁడు స్వయంభూదేవుఁడు లోనగు దేవళములీ నగరమందున్న దర్శనీయప్రదేశములు. కొలచోటుల జైనవిగ్రహములు జీర్ణవిగ్రహశకలములు గానవచ్చుచున్నవి. వీనిచేఁ బూర్వనగర విస్తృతి నూహింపవచ్చును. కాకతీయులకు పూర్వము రాజధాని యచటపాలించినో దృఢముగా దెలియదుగాని యొకరు కేవరాజను నొకరా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉద్దీప్తమును పొలించెనవిగాను నతని తనయులగు హనుమకొండడు తమ పేరులతో హనుమకొండయను దుర్గముగట్టిరనియు దానిని కాకతీయరాజన్యులు వశముగావించుకొని మహదైశ్వర్య సంపన్నులై పాలించిరని నిర్ధారింపవగును. అనుమకొండయనియే ప్రాచీనశాసనములందీ నగరము విశేషించి వాకొనఁబడెను. ఆధునిక గ్రంథములయందు మాత్రమే తరచుగా హనుమకొండయను నామాంతరము గానవచ్చుచున్నది. పూర్వపు కోట మైదానమందున్న శిలాద్వారములు కొండలపయిగల బురుజులు దర్శనీయములగుచరిత్రాంకములు. కూడ దగిన చోటులలో వేయిస్తంభముల మంటపముతో శోభిల్లు జీర్ణాలయమగు స్వయంభూదేవాలయమొకటి. ఇందలి శిల్పప్రశస్తి ప్రశంసాపాత్రము. ఈయాలయమందున్న ప్రాణిద్వారముచెంత కాకతీయ ప్రథమప్రతాపరుద్రుఁడు రామేశ్వరభట్టారక కవిచే వ్రాయించినసంస్కృత శ్లోకములతో నింపినరొక్క శాసనరాజముగలదు. ఈనగరము దర్శనీయ చరిత్రస్థలములలో నొకటి.

సమాప్తము

SRI JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamawadi Math, Varanasi
Acc. No. ....7844........

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

Kollapuram (via) Nāgapatam

(SC) Tanjore

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri